# Voice of Truth Intl. Vol-21

## విషయసూచిక


| | |
|---|---|
| **దేవుడు :** | **పేజీ** |
| దేవుడు!...................... | 3 |
| దేవునికి బదులు యేదీలేదు.................. | 5 |
| దేవుని యొక్క కాపుదల.................... | 7 |
| దేవుని యందు విశ్వాసమువలన................ | 9 |
| మీరు తెలిసికొని చేయాలని దేవుడు కోరుచున్నది..... | 12 |
| **దేవుని వాక్యము-బైబిలు** | |
| బైబిలు-విజ్ఞాన శాస్త్రము.................. | 15 |
| బైబిలును గౌరవించుట.................... | 16 |
| మనస్సాక్షి దేవుని వాక్యముచే నడిపించబడాలి........ | 18 |
| నాసా మరియు పరిణామము........... | 19 |
| అందులో తేడా యేమున్నది?........... | 20 |
| ఈ శీషకు ఎవరు?..................... | 24 |
| తుఫానులను దేవుడు పంపెనా?......... | 27 |
| లేఖనముల అధికారము............ | 29 |
| **క్రీస్తు-క్రైస్తవ్యము** | |
| మేము యేసును చూడగోరుచున్నాము...... | 31 |
| మరి యే నామము లేదు.................. | 33 |
| యేసును వెంబడించుట.................. | 34 |
| భయముతో కూడిన భక్తి............................ | 36 |

రక్షణ :

రక్షణ దేవుని ఉచితవరము................ 37

పాపి యొక్క ప్రార్థన................. 39

దేవుడు ప్రార్థనలకు జవాబిచ్చును........... 41

నిన్ను నడిపించునదేమి; ప్రేమా? లేక భయమా?........ 42

సంఘము-ఆరాధన

పరలోక రాజ్యము................ 45

ఆయన రాజ్యమును మొదట వెదకాలి.......... 49

క్రీస్తు సంఘ ఆర్గనైజేషన్ ఎట్లున్నది?............ 53

సంఘము-రక్షణ......................... 55

డినామినేషన్‌గా యుండకుండుటకు విజ్ఞప్తి......... 57

ద్రాక్షావల్లి-తీగెలు......... 58

ఆరాధన గూర్చి మరికొన్ని తలంపులు.......... 61

ప్రతి ఆదివారమున నీవు ప్రభు రాత్రి భోజనము...?..... 63

ప్రార్థన.............. 65

దేవుడతని మొత్తెను!........... 70

ప్రత్యేకాంశములు:

మర్త్యమైనది అమర్త్యతను ధరించుకొనును............ 72

పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము......... 74

పది ఆజ్ఞలను గూర్చిన కొన్ని అపోహలు.... 79

లేఖనముల సాక్ష్యము నమ్మాలి....... 83

మీరు చేయు దీని భావమేమి?............ 88

బాప్తిస్మమే ఎందుకు?................. 92

పాపముకు విరుగుడు.......... 95

# దేవుడు!

## (God!)

*-Steven Eckstein*



అద్భుతముల కద్భుతము, దేవుడు! యేసుక్రీస్తు ద్వారా క్రొత్త నిబంధనలో ఆయన చేసిన వాగ్దానములను నెరవేర్చుట కొరకు ఆయన తన అసామాన్యమైన శక్తిని వినియోగించును. మానవ జాతి నంతటిని ఆయన సమాధులలో నుండి తిరిగి లేపును, సజీవులై యున్న వారిని రెప్ప పాటులో మార్పు చేయును! (యోహాను 5:27-29; I కొరి 15:50).

రాబోవుచున్న ఆయదద్భుతమును గూర్చి ఆలోచించుటే మనకు ఊహాతీతమైనది. ప్రపంచ మందంతటా యున్న వారందరు ఆయన శబ్ధము విని తిరిగి లేతురు! ఏ ఒక్కడు విడిచిపెట్ట బడడు! ప్రపంచములో ఫ్రాన్సు దేశములో ఫ్లాండర్స్ ఫీల్డ్‌లో అతి పెద్ద సమాధుల దొడ్డియున్నది. గాని యేసు మరల వచ్చినప్పుడు అదియిక వుండదు. కాల్చి వేయబడిన వారు, మృగముల వలన

పక్షులవలన నాశనమైన వారి శరీరము లన్నియు లేపబడును. సముద్రములో పడవేయబడిన శరీరములన్నియు లేపబడును (ప్రకట 20:13).

దేవుడా పనిని చేయకపోతే ఆయన దేవుడుకాదు. ఎన్ని బైబిళ్లు ముద్రించినా, ఎన్ని ప్రార్థనలు చేసినా, ఎన్ని పాటలు పాడినా ఎన్నిమారులు సంఘములు కూడు కొనినా, దేవుడు తన వాగ్దానము ను నెరవేర్చని యెడల అదంతయు వ్యర్థమే. దేవుడు తన వాగ్దానమును నెరవేర్చని యెడల మానవుడు మంచి చేసినా, చెడుగు చేసినా అంతా వ్యర్థమే.

గాని దేవుడు తాను చెప్పింది తప్పక చేస్తారు. మానవుడు తన కంప్యూటర్ లోను, పుస్తకముల లోను వ్రాసి యుంచిన రికార్డులన్నియు దేవుని నీతి వంతమైన తీర్పువలన శూన్యముగా అగుపడును. కోట్లకోట్లాది మందిలో ప్రతివాడు తాను చేసిన క్రియల వలన తీర్పు పొందును (ప్రకట 20:12). యోహాను ఈ గంభీర దృశ్యమును ఎంత సింపుల్‌గా చెప్పాడో గమనించుము: "ఎవని పేరైనను జీవ గ్రంథమందు వ్రాయ బడినట్లు కనబడని యెడల వాడు అగ్నిగుండములో పడవేయబడును" (ప్రక 20:15).

ఇంకా అద్భుతములకు అద్భుతం యేమంటే దేవుడు తన వారినందరినీ రక్షించును (2తిమో 2:19). గొర్రెపిల్ల జీవ గ్రంథమందు వ్రాయబడిన వారు దేవుని మహోచితమైన కృపవలన ఆత్మీయ శరీరములు అనుగ్రహించబడి దేవునితో నిత్య సహవాసము నను భవింతురు. విమోచించిన వారు ఆయ నను స్తుతింతురు, ఘనపరచుదురు, మహిమ పరతురు, నిత్యము ఆరాధిం తురు. ఆయన ఒక్కడు మాత్రమే స్తుతి పాత్రుడు. దేవుడు సర్వములో సర్వమగును (I కొరి 15:28).


"దీనికి ఆశ్చర్య పడకుడి; ఒక కాలము వచ్చుచున్నది; ఆ కాలమున సమాధులలో నున్నవారందరు ఆయన శబ్దము విని మేలు చేసినవారు జీవ పునరుత్థాన మునకును కీడు చేసినవారు తీర్పు పున రుత్థానమునకును బయటికి వచ్చెదరు" (యోహాను 5:28).

– స్టీవెన్ ఎక్‌స్టెయిన్



# దేవునికి బదులు యేదీలేదు
## (No substitute for God)

*-Bobby Dockery*



ఈ లోకం అంతా దేవుని స్థానంలో ఇంకేదైనా యుంచగలమేమో యని వెదుకుచుయున్నారు. "పాశ్చాత్య దేశ మానవుడు తన వ్యక్తిగత జీవితాన్ని నడిపించ శక్తిగల దేవుని యందు ఏదో ఒక సమయంలో తన విశ్వాసాన్ని కోల్పోయాడు. ఆదేవుడు తన జీవితాన్ని నడిపించగలడని, తన క్రియలకు ఆయనే తీర్పరి యని అతడు విస్మరించాడు. దేవుడు మానవుని సృజించాలనే భావం పాతగిలిపోయింది. మనం పరిణామం జెందాము. నరకాన్ని గూర్చిన వార్త నమ్మదగినంతబలముగా లేదు. జీవం అంతా ఏదో ఏక్సిడెంటులా యున్నది. పాపం అనేది సాంఘిక సమస్య. అంత పట్టించుకోదగ్గదికాదు" అని ఒకాయన రీడర్స్ డైజెస్ట్ అనే మేగజైనులో చాలా కాలం క్రితం వ్రాసాడు.

దేవునికి బదులు వినాశకరమైన సంగతులను నేటి ప్రజలు వెదుకు చున్నారు. విగ్రహారాధన, జ్యోతిషం, శకునం, వేదాంతం మత్తుమందులు, మత్తుపానీయములు, ధనం, సుఖం, సౌభాగ్యం, విలాసం, వగయిరాలను దేవుని స్థానంలో వారు ఉంచుచున్నారు. అయితే దేవునినుండి ప్రజలు ఎప్పుడు తొలగిపోదురో అప్పుడు జీవనం దుర్భరమవుతాది. కుటుంబాలు విచ్ఛిన్న మవుతాయి. సాంఘిక వ్యవస్థ కూలి పోతాది, ప్రజలు తమ జీవితాలను పాడు

చేసికొంటారు. దేవుని స్థానంలో దేవునికి బదులు దేనినీ ఉంచలేము!

**1. దేవుడు లేకపోతే మంచికీ, నీతికీ ఆధారమే లేదు:**

దేవుడు లేకపోతే ఏమైనా చేసుకోవచ్చు! హిట్లరు 60 లక్షల మంది యూదులను హత్యచేసినా, స్త్రీలు, పిల్లలతో నిండియున్న విమానాన్ని తీవ్ర వాదులు పేల్చివేసినా తప్పేమీలేదు. దేవుడు గనుక లేకపోతే తప్పు అంటూ యేమీలేనేలేదు. దేవుడు మానవుని సృజించాడని మనం ఇప్పుడు నమ్మక పోతే, మానవ జీవితాన్ని గూర్చిన ప్రత్యేకత యేమీ లేదని మనం చెప్ప వచ్చును. మానవుని ప్రాణం ప్రత్యేకం కాకపోతే నరహత్య, అభి చారము, మొదలైనవి యేమీ నేరము కానేరవు!

**2. దేవుడు లేకపోతే జీవితానికి అర్థం యేమీలేదు, బ్రతికి యుండుటకు భావం యేమీలేదు.** మానవుడు ఒక జీవనశాస్త్ర ప్రయోగము మాత్రమే అవుతాడు. అతడు ప్రయోజన శూన్యుడై ప్రకృతి వలన చేయబడిన వాడవుతాడు.

**3. దేవుడు లేకపోతే ఈ విశ్వాన్ని గూర్చిన వివరణ మన యొద్ద యేమీ లేదు.**

ఈ సృష్టిలో యున్న అనేక సంగతు లకు వివరణ మనకు యేమీ దొరకదు. ఒక కందిరీగ కన్ను ఎట్లు కలిగినది? మానవుని మెదడు, అవయవ ములు వాటి నిర్మాణము, పనిచేయు విధానము, జీవకణము దాని నిర్మాణ విధానము మొదలైనవి ఎట్లు వివరించ గలము? ఈ విశ్వంలో యున్న అనేక వింతలు వాటి గంభీరత ఎట్లు వివరించ గలము? ఇవన్నీ వాటికవే ఒక ఏక్సి డెంటువలన కలిగినవా? లేదా సృష్టికర్త అంటూ ఒకడున్నాడా?

4. దేవుడు లేకపోతే మనం నిరీక్షణ లేని వారమై మనుష్యులందరికంటే దౌర్భాగ్యులమై యుందుము. ఆధునిక మానవుడు నరక భీతినుండి విడుదల పొందుటకు గాను చేసే ప్రయత్నములో పరలోక నిరీక్షణను కోల్పోయాడని డేవిడ్ క్లెయిన్ గారు చెప్పారు. మానవుడు పుడతాడు, చనిపోతాడు...అంతా అంతే యని ఆధునిక మానవుని తలంపు.

అయితే దేవుడు నిరీక్షణ నిచ్చు దేవుడు. ఆయన లేకపోతే ఈ లోకంలో నిరీక్షణ యేమీలేదు (రోమా 15:13; ఎఫెసీ 5:12). దేవుని యందలి విశ్వాసమే ఈ లోకాన్ని గూర్చి మన జీవితాన్ని గూర్చి నిరాశజెందకుండా యుంచును.

దేవుని స్థానాన్ని మరింకొకటి యేదీ భర్తీ చేయలేదు. ఆయన పనిని మరింకొక డెవడు చేయలేదు. మన జీవితానికి భావం యేమైనా వుండాలంటే, దేవుడు దాని కేంద్ర బిందువై యుండాలి (మత్త 6:33). దేవునికి బదులు యేదీలేదు!

– బాబీ డోకిరి

# దేవునియొక్క కాపుదల

## (The Providence of God)

*-Don Flournoy*



దేవుని యొక్క కాపుదల అనేమాట బైబిలు నందు అగుపడదు. గాని బైబిలు నిండా దేవుని కాపుదల కనబడుచునే యుంటాది. కాపుదల అనే మాట గ్రీకు భాషలో భవిష్యత్ తలంపు అనే భావము కలిగియున్నది.

దేవుని యొక్క కాపుదల అనగా దేవుడు తన సృష్టిని పరిరక్షించుటకు, సంరక్షించుటకు, పాలించుటకున్న తత్వమని నిర్వచింపవచ్చును. ఇంకో మాటలో దేవుడు తన చిత్తమును జరిగించుటకు తెరవెనుక జరిగించు క్రియ అని చెప్పుకోవచ్చును.

రెండు రకములైన కాపుదల కలదు, సాధారణం, ప్రత్యేకం. మొదటిగా సాధారణ రీతిలో దేవుడు తన సృష్టిని చలింపజేస్తూ దానిని పోషించును. "ఆయన చెడ్డవారి మీదను మంచివారి మీదను తన సూర్యుని ఉదయింపజేసి నీతిమంతుల మీదను అనీతిమంతుల మీదను వర్షము కురిపించుచున్నాడు" (మత్తయి 5:45). ఆయన "తన మహత్తు

గల మాటచేత సమస్తమును నిర్వహించు చున్నారని" హెబ్రీ పత్రిక లేఖకుడు తెలియ జేయుచున్నాడు (హెబ్రీ 1:3).


**దేవుడు తన ప్రజల యెడల ప్రత్యేక మైన కాపుదల చూపును.**

"భక్తులను శోధనలోనుండి తప్పించు టకు ఆయన సమర్థుడు" అని పేతురు వక్కాణించాడు (2 పేతురు 2:9) "మమ్మును శోధనలోకి తేక దుష్టుని నుండి మమ్మును తప్పించుమని" ప్రార్థించుడియని యేసు తన శిష్యులకు నేర్పెను (మత్తయి 6:13). "దేవుని ప్రేమించువారికి అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడిన వారికి మేలు కలుగుటకై సమస్తమును సమ కూడి జరుగుట" దేవుని కాపుదలయే (రోమా 8:28).

తన కాపుదలను బట్టి దేవుడు మన అవసరములను తీర్చును. "కాగా దేవుడు తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తు యేసునందు మహిమలో మీ ప్రతి అవసరమును తీర్చును" (ఫిలిప్పీ 4:19). 2 కొరింథీ 9:10ని కూడ చూడుము. దేవుడు తన కాపుదల చొప్పున తన ప్రజలను సంరక్షించును. "యెహోవా దృష్టి నీతిమంతులమీద నున్నది. ఆయన చెవులు వారి మొరలకు ఒగ్గి యున్నవి ...నీతిమంతులు మొర్రపెట్టగా యెహోవా ఆలకించును. వారి శ్రమలన్నిటిలోనుండి వారిని విడిపించును" (కీర్తన 34:15-17). దేవుడు తన కృప చొప్పున జనాంగములను పాలించును. ఆయన "జనములను విస్తరింపజేయును, నిర్మూలము చేయును. సరిహద్దులను విశాల పరచును జనములను కొని పోవును" (యోబు 12:23). కీర్తన 22:28, దానియేలు 5:21; అపొకా. 17:26 ను కూడా చూడుము.

ఒక్కోసారి సంగతులు సరిగా జరుగు చున్నట్లుగు పడదు. సత్యము న్యాయము అణగద్రొక్కబడి నట్లగపడు చున్నప్పుడు కూడా దేవుడు తన కాపు దలను అమలు పరచుచున్నారు. మేఘములలో నుండి కూడా దేవుడు తన ప్రజలను కాయు చున్నారు. దేవుని మనం చూడక పోయినా, ఆయన ఎల్లప్పుడు పనిచేయు చునే యున్నారు. అన్నీ సక్రమముగా జరుగక పోయినను, దేవుడు అన్నిటిని తన కంట్రోలులో ఉంచుకొనియున్నారు. ఆయనను ప్రేమించువారికి మేలు కలుగుటకై సమస్తము సమకూడి జరుగును.

-డేన్ ఫ్లవర్‌నోయ్



# దేవునియందు విశ్వాసము వలన విజ్ఞానము ప్రబలును
## (Belief in God encourages Scientific Progress)

*- Otis Gatewood*

పరమందొక దేవుడున్నారు. మనకెట్లు తెలియును? ఆయన సజీవుడైనవాడని నిస్సందేహ రుజువులను సమర్పించాము. అన్ని గొప్ప రుజువులున్నను కొందరు ఇంకను అవిశ్వాసులుగానే యున్నారు. ఎందువలన? దేవుని యందలి విశ్వాసము వలన, క్రైస్తవ్యము ననుసరించుట వలన విజ్ఞానశాస్త్ర సంబంధమైన అభివృద్ధి కుంటుపడునని వారియభిప్రాయము. దేవునిగూర్చి, క్రైస్తవ్యాన్ని గూర్చి యిట్టి తిరస్కారము దోష సహితము.

### అబద్ధ మతములు శాస్త్రీయ అన్వేషనను వ్యతిరేకిస్తాయి

అబద్ధమతములు కొన్నిసార్లు శాస్త్రీయ అభివృద్ధిని, అన్వేషణను ఆటంక పరచాయి. అది నిజమే. చాలకాలము వరకు ఈ అబద్ధమతములు భూమి బల్లపరుపుగా యుండెనని బోధించాయి. దానిని వ్యతిరేకించిన వారిని హింసించాయి. అట్టి బోధలు దేవుని నిజమైన బయల్పాటుపై ఆధారపడినవి కావు. అవి వారి మూఢనమ్మకములే. దేవుని యదార్థ బయల్పాటగు బైబిలు "దేవుడు భూమండలముపై ఆశీనుడై యున్నాడని" (He sitteth upon the circle of the Earth) బోధించుచున్నది (యెషయా 40:22). భూమియొక్క వర్తులాకారమును గూర్చి చెప్పుచు ఆయన భూమండలముపై (Circle) ఆశీనుడై యున్నాడని మానవుడు ఆసత్యాన్ని గ్రహించుకొనక ముందునుండే బైబిలు చెబుతుయున్నది. భూమిని ఏనుగులు, ఎద్దులు మోయుచున్నవని అజ్ఞానము వలన అబద్ధ మతములు బోధిస్తుయుండేవి. గాని యోబు 26:7లో "ఆయన శూన్యముపై భూమిని వ్రేలాడజేసెను" అని బైబిలు బోధించుచున్నది. దేవుడు చెప్పినది మానవుడు వినియుంటే, లేక బైబిలును సరిగ చదివి యుంటే రోదసీలో భూమి యొక్క పరిస్థితిని గ్రహించుకొనే యుండును.

దేవుడు మానవునికిచ్చిన బయల్పాటకు బైబిలు గ్రంథము ద్వారా మానవుడు దేవుడు చెప్పునది గ్రహించు కొనక ముందు అనేక విజ్ఞాన శాస్త్ర వాస్తవములను తెలియజెప్పెను. ఉదాహ రణకు బైబిలులోని మొదటి వచనము, "ఆదియందు దేవుడు భూమ్యాకాశము లను సృజించెను. భూమి నిరాకారము గాను శూన్యముగాను ఉండెను. చీకటి అగాధ

జలములపైన కమ్ముకొని యుండెను. దేవుని ఆత్మజలములపైని అల్లాడు చుండెనని" చెప్పుచున్నది (ఆదికా 1:1).

విజ్ఞాన శాస్త్రమంతయు కాలము, శక్తి, రోదసీ, పదార్థము, క్రియ అను వాస్తవములపై ఆధారపడి యున్నది. ఈ వాస్తవములను తెలిసికొనుటకు మానవు నికి వేలకొలది సంవత్సరములు పట్టినవి. గాని మానవుడు బైబిలులోని మొదటి వచనమునే గమనించి యుంటే ఈ వాస్తవములను ముందుగనే అతడు ఎరిగియుండును. ఆవచనము ఇట్లు చెప్పుచున్నది. "ఆదియందు (కాలము) దేవుడు (శక్తి) భూమ్యాకాశములను (పదార్థము, రోదసీ) సృజించెను (క్రియ)". గనుక విజ్ఞాన శాస్త్రము ఆధార పడియున్న పంచ వాస్తవములు, అనగా కాలము, శక్తి, పదార్థము, రోదసీ, క్రియ యనునవి బైబిలులో మొదటి వచనము లోనే చెప్పబడి యుండెను. దీనిని బట్టి దేవునియందు విశ్వాసము కలిగి యుండుట విజ్ఞానమునకు వ్యతిరేక మని ఎవరు చెప్పగలరు?

**సూర్యునికి ముందునుండే వెలుగు ఉన్నదని బైబిలు మొదటి నుండి చెప్పుచున్నది:** మానవుడు గ్రహించు కొనని విజ్ఞాన వాస్తవమును బైబిలు చెప్పుచున్న మరొక దానిని గమనించు దాము. బైబిలులోని మూడవ వచనము "దేవుడు-వెలుగు కమ్మని పలుకగా వెలుగు కలిగెను" అని చెప్పుచున్నది (ఆదికా 1:3). శాస్త్రవేత్తలమని చెప్పుకొను కొందరు ఈ వచనమును చాలకాలము హేళన చేసిరి. సూర్యుని నుండియే వెలుగు కలుగుచున్నదని వారనుకొనిరి. అందువలన ఈ వచనము విజ్ఞాన శాస్త్రమునకు విరుద్ధమని ప్రకటించిరి. ఏలయనగా మొదటి దినమందే దేవుడు వెలుగును చేసెనని అది చెప్పుచున్నది గాని నాల్గవ దినము వరకు సూర్యుడు చేయబడలేదని బైబిలు చెప్పుచున్నది. "సూర్యుడు చేయబడక నాలుగు దినములు ముందునుండే వెలుగు ఎట్లున్నది?" యని వారు హేళన చేసిరి. ఇప్పుడైతే సూర్యుడు లేకుండగానే వెలుగున్నదని శాస్త్రజ్ఞులు నిరూపించారు! విద్యుచ్ఛక్తి ఇది యదార్థమని నిరూపించు చున్నది. విజ్ఞాన శాస్త్ర ప్రకారము మానవుడు నిరూపించక ముందునుండే సూర్యుని అవుసరము లేకుండా వెలు గుండెనని బైబిలులో దేవుడు ముందుగనే తెలియజేసెను. దేవుడు తన బయల్పాటు ద్వారా మానవుని శాస్త్రీయ వాస్తవము లకు నడిపించును. అతని విజ్ఞాన వికాస మును ఆయన ఎన్నడు నిరోధించడు.

**విజ్ఞాన వాస్తవముల విషయంలో బైబిలు యదార్థము**

బైబిలు విజ్ఞాన శాస్త్ర గ్రంథము కాదు. అది దేవుని బయల్పాటు. గాని ఎప్పుడు విజ్ఞాన శాస్త్ర వాస్తవములను పలికినా

అది ఎల్లవేళలా ఖచ్చితము. అందువలన దేవుడు చెప్పునది విజ్ఞాన శాస్త్ర వాస్తవము లకు విరుద్ధమని ఎవడు చెప్ప జాలడు.

దేవుని యందలి నమ్మిక విజ్ఞాన వికాసమును అడ్డుకొనునని నీవనుకొను చున్నట్లయితే యిది గమనించుము: విజ్ఞాన వికాసము ఎక్కడ సంభవించి నది? అమెరికాలోను, యూరపులోను అని మనం ఎరుగుదుము. ఈ రెండు ఖండములలోను నిజదేవుని యందలి విశ్వాసము బలముగా యుండెను. దేవుని యందలి విశ్వాసములేనిచోట విజ్ఞాన వికాసము ఎన్నడు జరుగలేదు. నిజదేవుని యందు విశ్వాసములేని ఆఫ్రికా ఖండము యొక్క పరిస్థితిని ఒకమారు గమ నించుము.

**దేవుడు లేదను వారి వలన సమాజము కుంటుబడును.**

భూమి మీద కొన్ని దేశములు నాస్తికత్వమును బోధిస్తారు. అనుసరిస్తారు నాస్తికుల బోధ ఆయా దేశాలలో ఆధునిక మైనదే. విజ్ఞాన వికాసమును గూర్చిన ఆసక్తిని నిరోధించు రీతిగా ఆయా సమాజములలో నాస్తికత్వము ప్రబల లేదు. నాస్తికత్వము ప్రబలియున్న ఆయా దేశములలో సయితము పెద్ద పెద్ద క్రైస్తవ దేవాలయములు నేటికీ యున్నవి. దేవుని గూర్చిన విశ్వాసము ఇంకా అక్కడ కూడా యున్నది. రాజకీయంగా నాస్తి కులే అయినను ఆయా దేశాలలో ఎక్కువ మంది దేవునియందు నమ్మిక గలవారే. ప్రేమ, విశ్వాసము, మంచి తనము, సత్యము, దయ, కరుణ ఇవన్నియు దేవుని యందలి విశ్వాసము వలన కలుగు ఫలములు, నాస్తిక దేశములలో సయితము అనేకులు ఈ లక్షణములను కలిగియున్నారు. నాస్తికత్వము వలన గాకుండా ఈ దేశములు శాస్త్రీయ ముందుగా చాలాముందుకు పోవు చున్నవి. పూర్ణముగా నాస్తికులున్న చోట సమాజము కుంటుపడును. ఏలయనగా అక్కడ ప్రేమ, నిష్కాపట్యము మొదలగు నవి నిష్క్రమించి వంచనకు దారి తీయును. నమ్మికకు బదులు అప నమ్మకము ప్రబలును. వినయమునకు బదులు గర్వము రాజ్యమేలును. ఓర్పు, క్షమ గుణములు అంతరించి స్వార్థము ప్రబలును. అందువలన మనుష్యులు విజ్ఞత కోల్పోయి విజ్ఞాన వికాసమును పొందలేని వారగుదురు. ఇట్టి దేశములలో నాస్తికత్వము సంపూర్ణాధి కారమును సాధిస్తే ఒకటి రెండు శతాబ్దకాలములో విజ్ఞాన శాస్త్ర పరిశోధన అంతా అంతమగును.

– ఓటిస్ గేట్వుడ్

## నీవు తెలిసికొని చేయాలని దేవుడు కోరుచున్నది
## (What God wants you to know and to do)

*-Clayton Pepper*



"ప్రభువైన యేసు తన ప్రభావమును కనుపరచు దూతలతో కూడ పరలోకము నుండి అగ్ని జ్వాలలలో ప్రత్యక్షమై దేవుని నెరుగని వారికిని మన ప్రభువైన యేసు సువార్తకు లోబడని వారికిని ప్రతిదండన చేయునప్పుడు మిమ్మును శ్రమపరచు వారికి శ్రమయు శ్రమపొందుతున్న మీకు మాతోకూడ విశ్రాంతి అనుగ్రహించుటయు దేవునికి న్యాయమే" (II థెస్స 1:7-9).

సువార్తకు లోబడని వారు నిత్య దండన పొందుదురు. గనుక సువార్త అనగా యేమిటో దానికి లోబడుట ఎట్లో ఒకడు తెలిసికొనవలెను.

### సువార్త అనగా

అపొ.పౌలు సువార్త అనగా యేమిటో తెలియ జేయుచున్నాడు. "మరియు సహోదరులారా, నేను మీకు ప్రకటించిన సువార్తను మీకు తెలియపరచుచున్నాను. మీరు దానిని అంగీకరించితిరి, దాని యందే నిలిచియున్నారు. మీ విశ్వాసము వ్యర్థమైతేనేగాని నేను ఏ ఉపదేశ రూపముగా సువార్త మీకు ప్రకటించితినో ఆ ఉపదేశమును మీరుగట్టిగా పట్టుకొని యున్న యెడల ఆ సువార్తవలనే మీరు రక్షణ పొందువారై యుందురు. నాకియ్య బడిన ఉపదేశ మును మొదట మీకు

అప్పగించితిని. అదేమనగా లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతి పొందెను, సమాధి చేయబడెను. లేఖనముల ప్రకారము మూడవదినమున లేవ బడెను'' (I కొరింథీ 15:1-4).

మన పాపముల నిమిత్తము మనము పొందవలసిన శ్రమను యేసు భరించెను. (యెషయా 5:3). అపో.పౌలు ఇట్లు వ్రాసాడు: "ఏలయనగా పాపమువలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన యేసుక్రీస్తునందు నిత్యజీవము" (రోమా 6:23). "ఏలయనగా మనమింక బలహీనులమై యుండగా క్రీస్తు యుక్తకాలమున భక్తిహీనుల కొరకు చనిపోయెను. నీతిమంతుని కొరకు సహితము ఒకడు చనిపోవుట అరుదు; మంచివాని కొరకు ఎవడైన ఒకవేళ చనిపోవ తెగింపవచ్చును. అయితే దేవుడు మన యెడల తన ప్రేమను వెల్లడి పరచుచున్నాడు; ఎట్లనగా మన మింకను పాపులమైన యుండగానే క్రీస్తు మన కొరకు చనిపోయెను" (రోమా 5:6-8).

### సువార్తకు లోబడుట అత్యవుసరమా?

సువార్తకు వెంటనే లోబడుటకు రెండు కారణములున్నవి. 1) జీవితం అనిశ్చయం. జీవితం శాశ్వతం కాదని ప్రతిదినము మనకు జ్ఞాపకము చేయబడు చున్నది. అనారోగ్యము వలన గాని, ప్రమాదముల వలన గాని అనేకులు మరణించుచున్నారు. "మనుష్యులొక్కసారే మృతిపొందవలెనని నియమింప బడెను; ఆ తరువాత తీర్పు జరుగును" (హెబ్రీ 9:27). 2) క్రీస్తు మరల ఎప్పుడు వచ్చునో తెలియదు: అనుకొనని గడియలో యేసు మరలవచ్చునని బైబిలు బోధించుచున్నది. రాత్రివేళ దొంగవచ్చి నట్లు ఆయన వచ్చును ((I థెస్స 5:2). ఆయన ఎప్పుడు వచ్చునో ఎవరికి తెలియదు.

### సువార్తను చెరుపువారిని గూర్చి జాగ్రత్త

సువార్తను చెరుపు వారిని గూర్చి అపో.పౌలు ముందుగానే హెచ్చ రించాడు. పరలోకము నుండి వచ్చిన యొక దూతయైనను శాపమునకు గురికాకుండా దానిని మార్చలేదని అతడు హెచ్చ రించాడు (గలతీ 1:6-8).

### సువార్తకు ఎవరు లోబడాలి

తిరిగి జన్మించాలని కోరుకొనే వారందరు సువార్తకు లోబడాలి. (యోహాను 3:3-5). పాపములోబడి నశించిన వారందరు సువార్తకు లో బడాలి. యేసుక్రీస్తు తన రక్షకుడని మనసులో అంగీకరిస్తే సరిపోదు. విధేయతకు అది లోపించినది.

చిలకరింపుపొందిన వారందరు బాప్తిస్మము పొందాలి. నిజమైన



బాప్తిస్మము నీటిలో ముంచబడుట (రోమా 6:3-7; కొలస్స 2:12; యోహాను 3:23). సువార్త బోధింపబడగా విని విశ్వసించి, మారు మనస్సు పొందదగిన వయస్సు గలవారందరు బాప్తిస్మము పొందాలి. పసిపిల్లలుగా యున్నపుడే, లేక వయస్సు వచ్చినప్పుడో చిలకరింపు పొందిన వారందరు ముంచడము పొందాలి.

**క్రీస్తును హృదయములో అంగీకరించి, పాపి ప్రార్థనచేయాలని చెప్పబడిన వారందరు బాప్తిస్మము పొందాలి.**

లూకా 18:3-14లో పరిసయ్యుడు సుంకరి చేసిన ప్రార్థనలను ఆధారముగా చేసికొని కొందరు ఆరకమైన ప్రార్థనలు చేతురు. అయితే స్వనీతిని ఖండించుటకు యేసు ఆ సంఘటనను గూర్చి చెప్పెను. గాని ఒకడు రక్షింపబడుట ఎట్లో అది చెప్పుటలేదు. బాప్తిస్మము పొందకుండా రక్షింపబడుదుమని చెప్పువారందరు సువార్తకు లోబడకుండా రక్షింప బడగలమని చెప్పువారగుదురు.

**ప్రార్థన వలన రక్షింపబడుదుమని తలంచేవారందరు బాప్తిస్మము పొందాలి.**

క్రైస్తవుడు పాపము చేసినప్పుడు ప్రార్థించాలని చెప్పబడినది (యాకో 5:16; అపొ.కా. 8:22). అయితే సువార్తకు ఎన్నడులోబడని వాడు క్షమించ బడునట్లు ప్రార్థించాలని వారికి చెప్ప బడలేదు. (అపొ.కా. 2:38; మార్కు 16:16; అపొ.కా. 22:16).

సువార్తకు లోబడుట అత్యవసరము. దానికి లోబడక పోతే నిత్య నరకములో దండింపబడుదుము.

– క్లేటన్ పెప్పర్

# బైబిలు-విజ్ఞాన శాస్త్రము
## (The Bible and Science)

| బైబిలు | ఒకప్పుడు విజ్ఞాన శాస్త్రము | ఇప్పుడువిజ్ఞానశాస్త్రము |
|---|---|---|
| భూమి గుండ్రముగా యున్నది (యెషయా 40:22) | భూమి బల్లపరుపుగా నున్నది | భూమిగుండ్రముగా నున్నది |
| లెక్కింపలేనన్ని ఆకాశ నక్షత్రములు. యోబు 33:22 | 1100 నక్షత్రములు మాత్రమే యున్నవి | లెక్కింపలేనన్ని ఆకాశ నక్షత్రములు |
| గాలికి బరువున్నది యోబు 28:25 | గాలికి బరువు లేదు | గాలికి బరువున్నది |
| ప్రతి నక్షత్రము వేర్వేరుగా యుండును.I కొరింథీ15:4 | నక్షత్రములన్నీ సమానమే | ప్రతి నక్షత్రము వేర్వేరు |
| వెలుగు పయనించును యోబు 38:19-20 | వెలుగు స్థిరము పయనించదు | వెలుగు పయనించును |
| భూమి నిరాధారముగా వ్రేలాడ దీయబడియున్నది | భూమిని గొప్పజంతువు మోయుచున్నది | భూమి నిరాధారముగా వ్రేలాడదీయబడినది |
| గాలి గుండ్రములుగా వీచును. ప్రసంగి 1:6 | గాలి తిన్నగా వీచును | గాలి గుండ్రములుగా తిరుగును. |

# బైబిలును గౌరవించుట
## (Respecting the Bible)

***- Steve Snider***




"గర్విష్ఠులు నామీద అబద్ధము కల్పించుదురు. అయితే పూర్ణ హృదయముతో నేను నీ ఉపదేశములను అనుసరింతును...గర్విష్ఠులు నామీద అబద్ధము లాడినందుకు వారు సిగ్గు పడుదురుగాక, నేను నీ ఉపదేశములను ధ్యానించుచున్నాను. భూమిమీద నుండ కుండ వారునన్ను నాశనము చేయుటకు కొంచెమే తప్పెను. అయితే నేను నీ ఉపదేశములను విడువక యున్నాను. నీ ఉపదేశమువలన నీవు నన్ను బ్రతికించితివి. నేనెన్నడు వాటిని విడువను" (కీర్తన 119:69, 78, 87, 93).

ఈ జీవిత సమస్యలు క్లిష్టతరమైనప్పుడు నీవు ఎటు తిరుగుదువు? బహుశా నీ మంచి మిత్రుని దగ్గరకో తలిదండ్రులదరికో, లేక బంధువుల యొద్దకో వెళ్లుదువు. లేదా సంఘ సోదర సోదరీల యొద్దకు వెళ్లుదువు. వీరి దగ్గరకు వెళ్లుటమంచిదే గాని వారు నిన్ను దేవుని వాక్యము వైపు మళ్లింతురా? అంతా సక్రమముగా జరుగుచున్నప్పుడు మనం బైబిలును గౌరవిస్తాం. గాని సమస్య లుద్భవిస్తే దానని ప్రక్కన పడవేస్తాం. అయితే బైబిలు బోధించు దానిని మనం ఆలోచిస్తే దేవునియందు నమ్మిక గలవారు ఎల్లవేళలా సమస్యలు ఎదుర్కొనినట్లు మనం గ్రహించుకొనగలము. మోషే, అబ్రాహాము, లోతు, ప్రవక్తలు మరీ ముఖ్యముగా యేసు

క్రీస్తును గూర్చి ఆలోచించు. వీరందరు కూడ తమ జీవితాల్లో కఠోరమైన పరిస్థితుల నెదుర్కొన్నారు. అయినను వారందరు విజేయులయ్యారు.

కీర్తన కారుడైన దావీదుని గూర్చి అబద్ధాలు చెప్పారు. అతనిని నాశనం చేయాలని చూచారు. సమస్యలు సృష్టించారు గాని అతడు దేవుని ఉపదేశముల నెన్నడు విడువలేదు. అంతగొప్ప విశ్వాసమునతడు కలిగి యుండుటకు కారణం యేమిటి? "నీ ఉపదేశము వలన నీవు నన్ను బ్రతికిం చితివి" యని అతడు చెప్పుచున్నాడు (కీర్త 119:93). దేవుని వాక్యములో అతనికి బలమును, ప్రోత్సాహమును, నడిపింపును దొరుకునని కీర్తనకారుడు ఎరిగి యుండెను.

మనలను గూర్చి ఎవరైనా అబద్ధములు చెబితే యేమి చేస్తాము? సిగ్గు మాలిన రీతిగా మన యెడల ప్రవర్తిస్తే? మన సమస్యలే మనలను ముంచివేసే లాగుంటే యేమి చేస్తాము? చేతులెత్తేస్తామా? కోపగించుకొందుమా? ఆరాధన మానివేస్తామా? లేక దేవుని వాక్యానికి హత్తుకొని యుందుమా?

అపవాది యేసుక్రీస్తును శోధించినప్పుడు ఆయన దేవుని వాక్యమును వినియోగించి వానిని ఎదిరించారు (మత్తయి4). మన ప్రభువే దేవుని వాగ్ధానములలో శక్తిని పొందియుంటే, అదే మనకు మంచి ఉదాహరణ కాదా? మనం ఆయనను తప్పక అనుకరించాలి.

క్లిష్ట పరిస్థితులనెదుర్కొనుచున్నప్పుడు బైబిలు నందలి మన విశ్వాస గౌరవముల నిజ పరీక్ష మొదలగును. కీర్తన కారుని వలె, మనం ఎన్ని సమస్య లెదుర్కొనినను దేవుని వాక్యము నుండి వైదొలగలమని నిశ్చయించుకొందము. దేవుని వాక్యము లోనే నిత్య జీవమున్నదని యెరిగి దాని నుండి తొలగిపోరాదు.

– స్టీవ్ స్నైడర్



# మనస్సాక్షి దేవుని వాక్యముచే నడిపించబడాలి
## (God's word should guide the Conscience)

*- Basil Overton*

ఒకని మనస్సులోని సంగతులను ఆమోదించుటయో, ఖండించుటయో, చేయు అతని అంతరాత్మ మనస్సాక్షి యగును. ఉపదేశము ద్వారా మనస్సాక్షి అభివృద్ధి యగును. ఒకడు నేర్చుకొనిన దానిని బట్టి అతని భావములు, అంత రాత్మ వృద్ధి యగును. ఒకడు అబద్ధ మును వినియుండియు అదే నిజమని నమ్మిన యెడల, అతని మనస్సాక్షి దానిని సత్యమని అంగీకరించును.

తన కుమారుడైన యోసేపు అడవి మృగము వలన చంపబడెనని యాకోబు యొక్క కుమారులు అతనికి తెలియ జెప్పిరి. వారు చెప్పేది యాకోబు నమ్ము నట్లు యోసేపు యొక్క అంగీని జంతు రక్తములో ముంచి అతనికి వారు చూపించిరి. యాకోబువారి అబద్ధమును నమ్మెను. ఇరువది సంవత్సరముల మట్టుకు యాకోబు యోసేపు మృతి జెందెనని నమ్మెను. గాని యోసేపు జీవించియే యుండెను! అతడు ఐగుప్తులో నివసిస్తు గొప్పగా అభివృద్ధి జెందెను (ఆది 39-50 అధ్యా). యోసేపు నిజంగా మరణిస్తే ఎట్లుండునో అట్లే యాకోబు భావించాడు. అతడు అవాస్తవాలను విశ్వసించినందున అతని భావములు అతని మోసగించెను. తన కుమారులు చెప్పిన అవాస్తవములు నమ్మినందున అతని అంతరాత్మ అతని పెడత్రోవను పెట్టించెను.

అదే రీతిగా కొందరు తమ పాపముల నుండి రక్షింప బడకయే రక్షింప బడితి మని తలంచుదురు. బాప్తిస్మము పొందక యే గత పాపములనుండి రక్షింపబడు దురు అని వారికి బోధింప బడెను. దానిని వారు నమ్మినందున, మేము సురక్షితమే యని వారు తలస్తారు. ఆరీతిగా తమ మనస్సాక్షి వారిని మోసగించును. దేవుని వాక్యానికి అన్వయించిన బోధను వారు వినలేనం దున వారు మోసగించబడు దురు. యేసుక్రీస్తు దేవుని కుమారుడని నమ్ము వారు తమ పాపముల విషయమై మారు మనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందవలెనని బైబిలు బోధించుచున్నది (అపొ.కా. 2:38). నీ మనస్సాక్షి దేవుని వాక్యము చొప్పున నడిపించబడును గాక!

- బేసిల్ ఓవర్టన్

# నాసా మరియు పరిణామము

## (NASA and Evolution)

*-Bill Dillon*

NASA Agency వారు అంగారక గ్రహము మీదికి ఈ మధ్య పంపిన ఉపగ్రహము ఆ గ్రహము యొక్క అనేక ఛాయ చిత్రములను భూమికి తిరిగి పంపించినది. అమెరికా దేశము పంపిన ఆ చిన్న ఉపగ్రహమును 'బీగిల్-II (Beagle II) అని అంతరిక్ష పరిశోధన సంస్థవారు నామ కరణము చేసిరి. ఈ బీగిల్ పేరును చార్లెస్ డార్విన్ జీవరాసుల ఉత్పత్తిని పఠించుటకు గాలపోగోస్ ద్వీపముకు పయనించిన ఓడకు మొదట పెట్టబడినది. అతడు భూమిపై దేవుని వలనగాక ప్రకృతి ఏర్పాటు (Natural Selection) వలన జీవమా రంభమాయె నను సిద్ధాంతమును మొదలుపెట్టెను.

చెప్పుకోతగ్గ అంశము ఏమంటే 1859లో డార్విన్ బీగిల్ ఓడలో ఆద్వీపముకు ఏ ఉద్దేశ్యము తో వెళ్లెనో అదే ఉద్దేశ్యముతో NASA వారు అంగారక గ్రహము యొద్దకు బీగిల్-II అనే అంతరిక్ష నౌకను పంపించిరి. ఇంకొక మాటలో ఈ అంతరిక్ష పరిశోధన సంస్థ NASA వారు పరిణామ సిద్ధాంతము రైటేయని నిరూపించుటకు ప్రయత్నించు చున్నారు!

లేకపోతే వారు అంగారక గ్రహముకు పంపిన నౌకను బీగిల్-II అని ఎందుకు నామకరణం చేసారు? అయితే యదార్థ మని నిరూపించుటకు అసాధ్యమైన దానిని నాసా సంస్థ ప్రయత్నించుట విచారకరము. వారు అమెరికా ప్రజల ధనమును నిష్ ప్రయోజనమైనదాని కొరకు వినియో గించుచున్నారు.

నాసా సంస్థలో యున్న పరిణామ సిద్ధాంత సపోర్టర్లకు ఇదంతా ఎరుకే. వారు బైబిలు చెప్పు సృష్టిక్రమమును అంగీకరిస్తే, అది చెప్పు నైతిక సూత్రము లను కూడ వారంగీకరించాలి. అయితే పరిశుద్ధ లేఖనములలో చెప్పబడిన సత్యమును అంగీకరించ కుండుటకు NASA వారు ఎంత దూరమైనా వెళ్తారు, ఏమైనా చెబుతారు, ఏమైనా చేస్తారు: "యెహోవా వాక్కుచేత ఆకాశములు కలిగెను. ఆయన నోటి ఊపిరిచేత వాటి సర్వ సమూహములు కలిగెను...ఆయన మాటసెలవియ్యగా దాని ప్రకార మాయెను. ఆయన ఆజ్ఞాపింప గానే కార్యము స్థిర పరచబడెను" (కీర్తన 33:6-9).

- బిల్ డిల్లాన్

# అందులో తేడా యేమున్నది?

## (Does it Make a Difference?)

*- Ralph Hunter*

ఆదికాండము మొదటి అధ్యాయములో చెప్పబడిన రోజుల కాలము ఎంతైనా యేమన్నా తేడా యుంటాదా? ఈ ప్రశ్నను గమనించే సరికి మనకు మూడు రకములైన ప్రత్యేక తలంపులు వస్తాయి.

మొదటిగా దేవుడు లేదనే పరిణామ సిద్ధాంత్రీకులు జ్ఞాపకముకు వస్తారు. అయితే ప్రస్తుతము వారిని గూర్చి సమయము వెచ్చించము.

రెండవదిగా దైవిక పరిణామము నందు విశ్వాసముంచు వారు. దేవుడున్నాడని ఆదికాండములో చెప్పబడిన దినములు చాల పొడవుగా యుండేవని వారు నమ్ముదురు. ఒక్కొక్క రోజు సుదీర్ఘమైన కాలము గనుక దేవుడు సంకల్పించిన సృష్టినంతటిని ఆ రోజులో సమాప్తి చేయగలిగెనని వారు నమ్ముదురు.

మూడవదిగా సృష్టి క్రమమునందు విశ్వాసముంచు వారు. ఆదికాండములోని రోజులు ఒక్కొక్కటి 24 గంటలుండేవని వారు నమ్ముదురు.

దేవుడున్నాడని మనం నమ్మినంత కాలము పై మూడింటిలో యేది నమ్మినను అందులో తేడా ఏమైనా యున్నదా? దిగువ నుదహరించిన తలంపును ఆలోచించుము. దైవిక పరిణామ విశ్వాసులు, సృష్టిక్రమ విశ్వాసులు కూడ దేవుని యందు నమ్మిక యుంచెదరు. గనుక మనం మొదటిగా ఆసృష్టికర్త యొక్క మాటలనే గమనించుట మంచిది. దైవావేశముతో అపొ. పేతురు, "ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్ఛను బట్టి కలుగ లేదుగాని మనుష్యులు పరిశుద్ధాత్మవలన ప్రేరేపింపబడినవారై దేవుని మూలముగ పలికిరి" (2 పేతురు 1:21) యని చెప్పెను. దీనికి ముందుగానే దేవుని శక్తి జీవమునకును భక్తికిని కావలసిన వాటినన్నింటిని మనకు దయచేసి యున్నాడని పేతురు పలికెను (2 పేతురు 1:2-3). మానవ ఆలోచనను బట్టి పూర్ణము చేయబడవలసిన ఖాళీ లేఖనములలో ఏదైనా యున్నదా? మన జీవానికి భక్తికి కావలసినవాటి నన్నిటిని ఆయనదుచేసి యున్నందున మానవాలోచనతో పూర్ణము చేయబడవలసినవి యేమీ లేదు.

2 తిమోతి 3:16-17 అపొ.పౌలు, "దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడి యుండునట్లు దైవావేశము వలన కలిగిన ప్రతి

లేఖనము ఉపదేశించుటకును ఖండించుటకును తప్పు దిద్దుటకును నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజన కరమై యున్నదని చెప్పెను. లేఖనము లను సరిగ విభజించుట ద్వారా మనము దేవుని యెదుట యోగ్యునిగా అగుపడుదుమని 2 తిమో 2:15లో అతడు చెప్పెను. దేవుని వాక్యమునకు మనము కలుపుట గాని తీసివేయుటగాని చేయ రాదు. లేదా ఒక లేఖనాన్ని మరొక దానికి విరుద్ధముగా ప్రయోగించరాదు.

ఈ సంగతులు మనసునందుంచుకొని దిగువ వాటిని గమనించుము. ప్రవక్తయైన మోషే అదే దైవావేశమువలన సృష్టి క్రమమును గూర్చి వ్రాసెను. (ఆదికా 1:14-15). మరల అదే దైవావేశముచే ప్రవక్తయైన యిర్మియా, రాత్రింబవళ్ళున్నంత కాలము ఆయన క్రొత్త నిబంధన చేయుదునని వాగ్దానము చేసెనని చెప్పుచున్నాడు-యిర్మియా 31:31-36.

రాజైన దావీదుకు చేయబడిన వాగ్దానములోని వాస్తవములను ప్రవక్తయైన యిర్మియా యిట్లు చెప్పెను. "యెహోవా ఆజ్ఞ ఇచ్చునదేమనగా- దివారాత్రములు వాటి సమయములలో ఉండకపోవునట్లు నేను పగటికి చేసిన నిబంధనను రాత్రికి చేసిన నిబంధనను మీరు భంగము చేయగలిగిన యెడల, నా సేవకుడైన దావీదు సింహాసనముమీద కూర్చుండి రాజ్యపరిపాలన చేయు కుమారుడు అతనికి ఉండకూడదని అతనితో నేను చేసిన నిబంధన వ్యర్థమగును. యెహోవా ఈ మాట సెలవిచ్చుచున్నాడు. పగటిని గూర్చియు రాత్రిని గూర్చియు నేను చేసిన నిబంధన నిలకడగా ఉండనియెడల భూమ్యాకాశములను గూర్చిన విధులను నియమించు వాడను నేను కాని యెడల...నేను యాకోబు సంతానపు వాడగు నా సేవకుడైన దావీదు సంతానమును విసర్జింతును" (యిర్మియా 30:20-21, 25).

యిర్మియా 31లో చేయబడిన వాగ్దానము క్రీస్తులో నెరవేరెనని హెబ్రీ 8వ అధ్యాయము చెప్పుచున్నది. 2 సమూయేలు 7:5-17లో దావీదు సింహాసనమును గూర్చి చేయబడిన వాగ్దానము క్రీస్తులో నెరవేరెనని లూకా 1:32,33 చెప్పుచున్నది. రాత్రింబగళ్లు 24 గంటల వ్యవధిగలవేయని చెప్పుటలో యిర్మియా మనకేమైనా సంశయములు కల్పించెనా? హెబ్రీ పత్రిక లేఖకుడు, లూకా సువార్త లేఖకుడు కూడ మోషేవలె ఒక రోజు వ్యవధిని గూర్చి అతనితో ఏకీభవించుచున్నారా?

ఆదికాండము మొదటి అధ్యాయములో చెప్పబడిన దినవ్యవధి గూర్చి యేసు యొక్క మాటలను కొన్నిటిని గమనింతము: "ఆయన-సృజించిన

వాడు ఆదినుండి వారిని పురుషునిగాను స్త్రీనిగాను సృజించెనని...మీరు చదువ లేదా?" (మత్తయి 19:4). ఈ మాటల ద్వారా యేసుప్రభువు ఆదికాండము 1:27లో చెప్పబడిన సంగతిని జ్ఞాపకము చేసెనుగదా. వెయ్యి సంవత్సరములు మట్టుకు స్త్రీ లేకుండా పురుషుడుండెనా? పురుషుడు స్త్రీని విడనాడవచ్చునే దీర్ఘ కాలము ఎప్పుడైనా యుండెనా? మత్తయి 19:4లోను, 19:8 లోను చెప్పబడిన ''ఆదినుండి'' యనే మాట ఒకే సమయాన్ని సూచించు చున్నదా? లేదా ఈ సమయం విషయంలో యేసు గజిబిజియాయెనా?

మరల మత్తయి 12:40లో "యోనా మూడు రాత్రింబగళ్లు తిమింగిలము కడుపులో ఏలాగుండెనో ఆలాగు మనుష్య కుమారుడు మూడు రాత్రింబగళ్లు భూగర్భములో యుండునని" ప్రభువు చెప్పెను. పాత నిబంధనలో చెప్పబడిన రోజులయొక్క వ్యవధి ఖచ్చితమని ప్రభువు వినియోగించినయెడల, ఆయన సమాధిలో గడిపేకాలము కూడ అంతే ఖచ్చితమని ఆయన ఎరుగరా?

మరియు అపొస్తలులు ద్వారాను ప్రవక్తల ద్వారాను ఇయ్యబడిన యెహోవా వర్తమానము ఖచ్చితము కాకపోతే, ఈలోకాంతమును గూర్చిన సంగతులు విషయమై మనం ఏమనుకోవాలి? అపొస్తలులు యేసువారికేమి బోధించెనో వాటినే బోధింపవలెనని ఆజ్ఞాపింప బడిరని మనం జ్ఞాపకముంచుకోవాలి (మత్తయి 28:20). పేతురు, పౌలులు ఇట్లు వ్రాసారు. "ప్రభువు దినము దొంగవచ్చినట్లు వచ్చును. ఆ దినమున ఆకాశములు మహాధ్వనితో గతించి పోవును, పంచభూతములు మిక్కుటమైన వేండ్రముతో లయమై పోవును, భూమియు దానిమీద నున్న కృత్యము లును కాలిపోవును" (2 పేతురు 3:10). "ఇదిగో మీకు ఒక మర్మము తెలుపు చున్నాను; మనమందరము నిద్రించము గాని, నిముషములో, ఒక రెప్పపాటున కడబూర మ్రోగగానే మన మందరము మార్పు పొందుదుము" (I కొరింథీ 15:51-52). ఈమాటలు నమ్మ దగినవా?

పరలోక ప్రభువు ఈ లోకాంతమును గూర్చి ఖచ్చితమైన వివరణను అపొస్తలుల కిచ్చారా? యనే ప్రశ్న మన మదుగవలసివున్నది. ఈ లోకాన్నంతటిని ఒక రెప్పపాటున నాశనం చేయుటకు శక్తిగలదేవుడు, స్వల్పకాలములోనే ఈ లోకాన్నంతటిని సృజించుటకు శక్తి లేనివాడా?

ప్రియులారా ప్రశ్న అంతా సృష్టి జరిగింపబడిన దినముల వ్యవధిని గూర్చికాదుగాని దేవునిచే మనకియ్య బడిన బయల్పాటును గూర్చియే. ఆదికాండము 1:26-27లో దేవుని

స్వరూపమందు చేయబడిన మానవుని గూర్చి చదువుదుము. "దేవుడు- మన స్వరూపమందు మన పోలిక చొప్పున నరులను చేయుదము; దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను; స్త్రీని గాను పురుషునిగాను వారిని సృజించెను. (ఆదికా 1:26-27). ఆది కాండము 3:6లో మానవుని అతిక్రమమును గూర్చి మనకు చెప్పబడి యున్నది. ("ఆమె దాని ఫలములలో కొన్ని తీసికొని తిని తనతో పాటు తన భర్తకును ఇచ్చెను. అతడు కూడ తినెను). మరల 3:15లో రక్షణ నిరీక్షణ అను గ్రహించబడెను. "మరియు నీకును స్త్రీకిని, నీ సంతానమునకు ఆమె సంతానమునకు వైరము కలుగజేసెదను. అది నిన్ను తలమీద కొట్టును; నీవు దానిని మడిమె మీద కొట్టుదువు అనెను". ఈ రీతిగ పాపపు పర్యవసాన్ని అధిగ మించ వచ్చును. ఈలాగున వ్రాయబడిన సంగతులు ఖచ్చితమైనవి కాకపోతే మన రక్షణను గూర్చిన ఖచ్చితమైన నిర్ధారణను మనమెట్లు కలిగి యుండగలము?

గొప్ప విమోచనను గూర్చి, పాపముల నుండి రక్షణను గూర్చి నేను నిర్ధారణ కలిగి యుండకపోతే, దానివలన కలిగే పర్యవసానాన్ని రాబోవు తీర్పును గూర్చి నేనెట్లు నిర్ధారణ కలిగి యుండగలను? "మన మందరము దేవుని న్యాయపీఠము ఎదుట నిలుతుము" అని పౌలు చెప్పాడు (రోమా 14:10). "ఎందుకనగా తాను జరిగించిన క్రియలచొప్పున అవి మంచివైనను సరే, చెడ్డవైనను సరే దేహముతో జరిగించిన వాటి ఫలమును ప్రతివాడును పొందునట్లు మన మందరము క్రీస్తు న్యాయపీఠము ఎదుట ప్రత్యక్షము కావలయును" (2 కొరింథీ 5:10).

దేవుడు 24 గంటల వ్యవధి గల రోజులలో తాను సృష్టి జరిగించినట్లు మనం అంగీకరించకపోతే, తాను చెప్పినట్లు ఈ లోకాన్ని ఒక్క ఘడియలో గాక లక్షలాది సంవత్సరములలో నాశనము చేయునా? దీనిని గూర్చి ఆలోచించాలి (I కొరింథీ 15:51-52; 2 పేతురు 3:10-12). సృష్టిక్రమాన్ని, ఈలోకాంతమును, రక్షణ సంకల్పమును మనం ఎట్లు గ్రహించుకొనుచున్నామో యనునది నిజంగా తేడాగానేయుంటాది. చివరి ప్రశ్న అంతా ప్రభువు యిచ్చిన బయల్పాటును అంగీకరిం చుచున్నానా? లేదా? యనునదియే.

– రాల్ఫ్ హంటర్

# ఈ షీషకు ఎవరు?

## (Who was this Shishak, anyway?)

*- Harvey Porter*



క్రీ॥పూ 931లో సొలొమోను మరణించిన తరువాత అతని కుమారుడగు రెహబాము ఇశ్రాయేలుకు రాజాయెను. అయితే కొంత కాలానికి ఉత్తరమున నున్న 10 గోత్రములవారు రెహబాముపై తిరుగుబాటుచేసి తమ దేశమును ఇశ్రాయేలు దేశముగా పిలుచు కొనుచుండిరి. రెహబాముతో యున్న రెండు గోత్రములు అనగా బెన్యామీను, యూదాగోత్రము వారు తమ దేశమును యూదా దేశముగా నామకరణము చేసికొనిరి.

సొలొమోను రాజుగా యున్నప్పుడు తిరుగుబాటు చేయుచున్న యువకుడొకనిని ఐగుప్తు దేశమునకు అతడు బహిష్కరించెను. అతని పేరు యరొబాము. ఇప్పుడు సొలొమోను మరణించెను. యురొబాము బహిష్కరింప బడిన దేశమునుండి తిరిగి రాగా ఉత్తర భాగమున నున్న ఇశ్రాయేలు దేశమునకు రాజుగా ఏర్పరచబడెను. ఇశ్రాయేలు దేశమునకు యూదా దేశమునకు మధ్య స్నేహభావములు యేమీ లేకుండెను. అట్లే రెహబాముకు, యరొబాముకు మధ్య స్నేహభావములు యేమీ లేకుండెను.

సరిగదా యరొబాముకు, ఐగుప్తు రాజైన ఫరోయగు షీషకుకు మధ్య స్నేహ సంబంధము లుండెను. షీషకు యెరూషలేముపై దండెత్తి దేవాలయము లోని బంగారమును, వస్తువులను కొల్ల గొట్టుకొని పోవునట్లు యారోబాబు అతనిని ప్రోత్సహించి యుండెనా? అవునని కాని కాదని గాని చెప్పలేము గాని, అట్లు జరిగియుండెననుకొనుట న్యాయ సమ్మతమే.

అయినను బైబిలు ఇట్లు చెప్పు చున్నది. "రెహబాము స్థిరపడితాను బలపరచబడిన తరువాత అతడును ఇశ్రాయేలీయు లందరును యెహోవా ధర్మ శాస్త్రమును విసర్జించిరి. వారు యెహోవా యెడల ద్రోహము చేసినందున రాజైన రెహబాము యొక్క ఐదవ సంవత్సర మందు ఐగుప్తు రాజగు షీషకు వెయ్యిన్ని రెండువందల రథములతోను అరువది వేల గుఱ్ఱపు రౌతులతోను యెరూషలేము మీదికి వచ్చెను. అతనితో కూడ ఐగుప్తు నుండి వచ్చిన లూబీయు లు, సుక్కీయులు, కూషీయులు అనువారు లెక్కకు మించి యుండిరి. అతడు యూదాకు సమీపమైన ప్రాకారములను పట్టుకొని యెరూషలేము వరకు రాగా ప్రవక్తయైన షెమయా రెహబాము నొద్దకును షీషకునకును భయపడి యెరుషలేమునకు వచ్చి కూడియున్న యూదావారి అధిపతుల యొద్దకును వచ్చెను" (2 దిన వృత్తాంత ములు 12:1-5).

ఈ సందర్భమును రాజుల గ్రంథము ఇట్లు చెప్పుచున్నది. "రాజైన రెహబాము యొక్క అయిదవ సంవత్సరమందు ఐగుప్తు రాజైన షీషకు యెరూషలేము మీదకి వచ్చి యెహోవా మందిరపు ఖజానా లోని పదార్థములను రాజ నగరు యొక్క ఖజానాలోని పదార్థ ములను ఎత్తికొని పోయెను. అతడు సమస్తమును ఎత్తికొని పోయెను. సొలొమోను చేయించిన బంగారపు డాళ్లను అతడు ఎత్తుకొని పోయెను" (I రాజులు 14:25-26).

ఈ దండ యాత్ర షీషకుకు గొప్ప విజయము. అది బహుశ క్రీ॥పూ॥ 925లో సంభవించెను. ఈ విజయము అతనికి గొప్ప గర్వ కారణమాయెను. అందువలన ఐగుప్తు దేశపు దక్షిణ రాజధాని యందున్న దేవాలయపు గోడలపై దానిని రికార్డు చేయించెను. అది ఇప్పుడు కర్నాక యని పిలువబడు పట్టణము. ఆ శిలాఫలకములపై అతడు సాధించిన అనేక విజయములను గూర్చి కూడ షీషకు చెక్కించెను.

ఈమధ్య కాలంలో పురావస్తు శాస్త్రము పాతకొత్త నిబంధనలలోని వ్యక్తులు, స్థలమునుగూర్చి అనేక వాస్తవములను బయలుపరచెను. బైబిలు సంఘటనలను రుజువు చేస్తు లభించిన రికార్డు లన్నియును ముఖ్యముగా ఇశ్రాయేలు దేశము యొక్క శత్రువులచే వ్రాయబడె నని గుర్తుంచుకొన వలయు

ను. తమకు లభించిన విజయ ములను గొప్పగా చిత్రీకరించుట ఇశ్రాయేలు శత్రువులకు అనవాయితీ. ఐగుప్తీయులు, అష్షూరీ యులు, బబులోనీయులు మొదలగు వారి రికార్డులలో బైబిలులో చెప్పబడిన వ్యక్తులు, ప్రదేశములే యున్నవని కూడ గమనించుకోవాలి. అందువలన లేఖనములు చారిత్రాత్మక ముగా యదార్ధములని గొప్పగా రుజువగు చున్నది.

షీషకు ఎవరో వందలాది సంవత్సర ముల మట్టుకు ప్రజలకు తెలి యదు. అతనిని గూర్చి, అతని దండ యాత్రలను గూర్చి బైబిలు ఒక్కటి మాత్రమే చెప్పుచు వచ్చినది. ఆధునిక పురావస్తు శాస్త్రము వలన పురాతన చెక్కడములలోని వ్రాతలను తర్జుమా చేయుటలో బైబిలు అన్ని విషయముల లోను యదార్ధమని రుజువగుచున్నది.

షీషకు ఎవరో వందలాది సంవత్సర ముల మట్టుకు ప్రజలకు తెలియదు. అతనిని గూర్చి, అతని దండయాత్రలను గూర్చి బైబిలు ఒక్కటి మాత్రమే చెప్పుచు వచ్చినది. ఆధునిక పురావస్తు శాస్త్రము వలన పురాతన చెక్కడములలోని వ్రాతలను తర్జుమా చేయుటలో బైబిలు అన్ని విషయముల లోను యదార్ధమని రుజువగుచున్నది.


అయితే బైబిలు ఆత్మీయ గ్రంధమని జ్ఞాపకముంచుకొనుము. అదొక ఆశ్చర్య కరమైన దేవుని వాక్యమని చరిత్ర పూర్వకముగా రుజువగుచున్నది.

–హార్వే పోర్టర్



# తుఫానులను దేవుడు పంపెనా?
## (Did God send the Storms?)

*- Leon Barnes*



ఏదైనా మంచి జరిగితే అది మన వలననే కలిగినదని మనం గొప్ప చెప్పు కుంటాము. అది వింతగానే యున్నది. వాతావరణం కొన్ని రోజులు మంచిగా యుంటే దానికి మేమే బాధ్యులమని వాతావరణశాఖవారు చెప్పుకుంటారు. అయితే తుఫానులు, గాలి దుమ్ములు మా వలననే కలిగినవి వారెన్నడూ చెప్పుకొనరు. ఏదైనా తుఫానుల వలన గాలివానల వలన కరిగిన వినాశము దేవుని వలననే కలిగినదని సాధారణంగా మనం చెప్పుకుంటాము. "ఈ తుఫానులు దేవుడు మన కెందుకు పంపించారు? ఆయనకు మనపై ఎందుకైనా కోపము వచ్చినదా?" యని బాధితులు తరుచు ప్రశ్నించుకుంటారు.

నిశ్చయముగా దేవుడు తుఫానులను పంపించే శక్తి గలవారు. నోవహు కాలము నాటి పాప ప్రపంచాన్ని నాశనం చేయుటకుగాను దేవుడు జల ప్రళయ మును పంపించారు. మోషే యొక్క నాయకత్వము పై తిరుగుబాటు చేసిన కోరహును మ్రింగి వేయునట్లు ఆయన భూకంపమును కలుగ జేసారు. సొదొమ గొమొర్రాల యొక్క ఘోర దుష్టత్వమును ఇక భరించలేక దేవుడు ఆ పట్టణము లను అగ్ని గంధకములతో నాశనం చేశారు.

ప్రజలపై తుఫానులను పంపడానికి ఒక్కోసారి దేవుడు సాతానుకు అనుమ తిని అప్పుడప్పుడు యిస్తారని కూడ మనం ఎరుగుదుము. యోబు గ్రంథము

లో యోబు యొక్క పదిమంది కుమారులను నాశనం చేయుటకు, వారిపైకి తుఫాను పంపుటకు దేవుడు సాతానుకు అనుమతి నిచ్చారని మనం ఎరుగుదుము.

అయితే నిజానికి, దేవునియొక్క హస్తము నేరుగా లేకుండా ప్రకృతి సిద్ధముగా అనేక సంగతులు ఈ లోకంలో జరుగుచున్నవి. చెడ్డవారికి మంచివారికి తుఫానులు సంభవిస్తాయి. వాటివలన వ్యాపారస్థలములు, ఇండ్లు, సంఘ ఆలయాలు కూడ కూలిపోతాయి. అది దేవుని తీర్పువలన గాక, లోకంపాపముతో నిండి యున్నందున ప్రకృతి యొక్క పనియై యుండును.

ప్రకృతి వలన గొప్ప విపత్తు సంభవించినను, దేవుడు కీడునుండి మేలును కలుగ జేయగలవాడని మనం మరిచిపోరాదు. దేవుని ప్రేమించువారికి, ఆయన సంకల్పము చొప్పున పిలువ బడిన వారికి మేలు కలుగుటకై సమస్తము సమకూడి జరుగునని కూడ ఆయన మనకు వాగ్దానము చేసారు (రోమా 8:28). తుఫాను మంచిది కాదు గాని దానినుండి ఆయన మనకు మంచిని కలుగ జేయగలరు. తుఫాను బాధితుల వలన యితరుల హృదయాలు కదిలించబడ్డాయి. తుఫాను వలన కలిగిన నాశనమును బట్టి ఈ లోకంలో మన జీవనం ఎంత సున్నితమైనదో కూడ మనం గ్రహించుకోగలము. మన జీవనం నిజంగా అంతలో కనబడి అంతలోనే మాయమై పోవునట్టి ఆవిరి వంటిదే.

మనం పరలోకమునకు చేరుకొని ఈలోక విషాదములనుండి దూరము కాగలము. అది ఆత్మయొక్క నివాస స్థానము. అక్కడ మరణం వుండదు, దుఃఖము వుండదు, వినాశము విపత్తులు అక్కడ వుండవు. అక్కడకు చేరుకొనుటకు అనుదినం జీవించెదము గాక!


-లియోన్ బార్నెస్



# లేఖనముల అధికారము

## (The Authority of Scriptures)

*- David Deffenbaugh*



బైబిలుయొక్క అధికారము అనే అంశము అన్నికాలములలోను చాల ప్రాముఖ్యమైనది. ఈయంశమును గూర్చి ఒకడు ఎట్లు నిశ్చయించుకొనునో దానిపై అతని ఆత్మీయ ఉనికి ఆధారపడి యున్నది. బైబిలు దేవుని అధికారమైతే ఒకని జీవితం ఎట్లు నడిపించబడునో నిశ్చయించబడును. లేఖనములకు భావార్థము చెప్పుట, వివరించుట తదుపరి జరుగును నిజమే, అయినను అది దీనికి సంబంధించిన అంశమే. అయితే బైబిలు అధికారము లేకపోతే, అది చెప్పునది ప్రాముఖ్యము కాదు. అది కేవలం అసక్తిని మరియు పురాతన ఆసక్తిని రేపునది మాత్రమే యగును.

లేఖనములు దేవునివాక్యమై యున్నవనే భావముతో వాటి అధికారమును పఠించవలసియున్నది. ఆ వాక్యము మూడు ప్రాముఖ్య విధములుగా బయలుపరచబడి యున్నది. మొదటిగా అది దేవుడే నేరుగా మాటలాడుటవలన బయలు పరచబడెను. సృష్టి క్రమములో యిది మొదట బయలు పరచబడెను. దేవుడు కలుగను గాక యని పలుకగా అది అట్లాయెను. సృష్టి జరిగిన ఆరు దినములలోను ఆయన చెప్పిన మాట చొప్పున ఆయెను. దేవుని నోట నుండి వచ్చిన వాక్యము యొక్క అధికారము

తిరస్కరింపబడనిది. ఇంతకు ముందు లేని దానిని ఆయన ఉనికి కలిగియుండు దానిగా తన నోటిమాట చొప్పున చేసెను.

రెండవదిగా దేవుని వాక్యము శరీరా కారముగా ప్రత్యక్షమాయెను. "ఆ వాక్యము శరీరధారియై కృపాసత్య సంపూర్ణుడుగా మనమధ్య నివసించెను" అని యోహాను చెప్పెను (యోహాను 1:14). వాక్యమైన యేసుక్రీస్తు సంపూర్ణాధికారమునకు మాదిరియై యుండెను. దానిని ఆయన అనేక విధములుగా నిరూపించెను. ఆయన మాట పలుకగానే ప్రకృతి లోబడెను (మార్కు 4:41). ఆయన మాట వినగానే మృతులు విని సజీవులైరి (యోహాను 11:43) ఆయన మాట పలుకగానే అపవిత్రాత్మలు ఆయనకు లోబడెను (మార్కు 1:27). ఆయన భూలోక యాత్ర ముగియుమనరికి "ఇహమందును పరమందును నాకు సర్వాధికా మీయ బడియున్నది" యని చెప్పెను (మత్తయి 28:18).

మూడవదిగా, దేవుని వాక్యము లిఖిత పూర్వకముగా మనకు ప్రత్యక్షమాయెను. ఇక్కడ లేఖనములు దైవావేశములనే ప్రాముఖ్యాంశమును గుర్తించవలసి యున్నది. బైబిలు ఎక్కడ నుండి లేక ఎవరినుండి కలగినదోయను అంశము నకు దైవావేశము జవాబుగా యున్నది. అది దేవునివలన కలిగెనా? లేక మానవుని వలన కలిగెనా? దానిని నిరూపించుటకు ఈ వ్యాసము చాల సంకుచితమైనదే అయినను, లేఖనములు దైవావేశములని నమ్ముటకు చాలినంత ఆధారములున్నవని గ్రహించుకోవలెను. నిజానికి, బైబిలు లిఖిత పూర్వక దేవుని వాక్యమని స్థాపించగలిగితే, అది దేవుడు నోటితో పలికిన మాటయని, శరీరా కారము దాల్చిన వాక్యమని, అధికార పూరిత దైవ వాక్కు అని నిర్ధారణ యగుచున్నది.

నిజానికి మనం అడుగవలసిన ప్రశ్న యేమంటే, మానవుడు దేవుని పరిపూర్ణ అధికారమునకు ఎప్పుడు విధేయుడవు తాడు? అతడు కావాలంటే ఈ రోజే దేవుని వాక్యమునకు విధేయుడు కావచ్చును. తద్వారా వాగ్దానము చేయ బడిన గొప్ప రక్షణను పొంద వచ్చును. లేదా, అతడు తీర్పు దినము వరకు కనిపెట్టుటకు నిశ్చయించు కొనవచ్చును. (యోహాను 12:48). మనం ఆయనకు విధేయుల గుటకు ఎప్పుడు నిశ్చయిం చుకొనినను, ప్రతివాని మోకాలు ఆయన నామమున వంగు ననియు, ప్రతి వాని నాలుక ఆయన నామమును ఒప్పు కొనుననియు లేఖనములు చెప్పుచున్నవి (రోమా 14:11).

– డేవిడ్ డిఫెన్‌బాగ్

# మేము యేసును చూడగోరుచున్నాము
## (We wish to see Jesus)

*- Loy Mitchell*



"వారు గలిలయలోని బేత్సయిదా వాడైన ఫిలిప్పునొద్దకు వచ్చి అయ్యా మేము యేసును చూడ గోరుచున్నామని అతనితో చెప్పిరి" (యోహాను 12:21). వీరెవరు? వారు గ్రీసు దేశస్థులని 20వ వచనము చెప్పుచున్నది. పండుగలో ఆరాధించుటకు వచ్చిన వారిలో గ్రీసు దేశస్థులుండిరి. కొర్నేలీవలె వారును భక్తిపరులా? యూదా మతము నంగీక రించిన గ్రీకులా? లేఖనము మనకు చెప్పుటలేదు. బహుశ వారు ఆసక్తి పరులేమో. ప్రభువు చేయుచున్న గొప్ప పనులను గూర్చి బహుశవారు విని యుండిరి, ఆయనను చూడగొనిరి.

వారు సరియైన వ్యక్తిని చూడ గోరు చున్నారా? అవును, అవును!! వారు సరియైన చోటికే వచ్చారు. మన ఉద్యోగాలు ప్రాముఖ్యమే. గాని అవి యేసుకంటె ప్రాముఖ్యము కాదు. అన్నవస్త్రములు, వసతి అవుసరమే. గాని యేసును చూచుట అత్యంత ప్రాము ఖ్యము. నీవు భారత రాష్ట్రపతిని దగ్గరగా ఎప్పుడైనా చూచావా? ఆయనను చూచిన వారు చాల అదృష్టవంతులమను కొంటారు. గాని ఈ లోకనాయకు లందరి కంటే యేసును చూచుట ఒక గొప్ప అదృష్టము. నీవాయనను రక్షకు నిగా ఎన్నడైనా చూచావా? ఆయనను


మెస్సీయగా, క్రీస్తుగా చూచావా? ఆయనను సంఘ శిరస్సుగా ఎన్నడైనా చూచావా! నీ జీవిత ప్రభువుగా ఆయనను చూచావా?

నీవునేను ఆయనను ఎక్కడ చూడగలము? లేఖనములలో ఆయనను మనము చూడగలము. పెంతెకోస్తునాడు పేతురు చేసిన ప్రసంగమును జాగ్రత్తగా చూడుము. సమస్య మేయంటే అతి తక్కువమంది లేఖనములు మనకు బోధించునట్లు అంగీకరింతురు. రాబోవు మెస్సీయాను గూర్చి పాత నిబంధన విపులముగా బోధించుచున్నది-(యెషయా 53). సిలువ వేయబడిన క్రీస్తును బోధించుటద్వారా అపొ.పౌలు అనేకులు యేసును చూచునట్లు చేయ గలిగాడు.

క్రైస్తవుల జీవితాలలో మనము యేసును చూడవచ్చును. అపొ.పౌలు ఇట్లు వ్రాసాడు: "నేను క్రీస్తుతో కూడ సిలువ వేయబడియున్నాను. ఇకను జీవించు వాడను నేను కాదు, క్రీస్తే నాయందు జీవించుచున్నాడు. నేనిప్పుడు శరీర మందు జీవించుచున్న జీవితము నన్ను ప్రేమించి నాకొరకు తన్నుతాను అప్పగించు కొనిన దేవుని కుమారుని యందలి విశ్వాసము వలన జీవించు చున్నాను" (గలతీ 2:20).

నీవు గ్రీసు దేశస్థులవలె యేసును చూడ గోరుచున్నావా? అయితే నీ బైబిలును తెరచి యేసును గూర్చి దానిని నీకు చూపించనిమ్ము. ఎవరైనా బోధకులు నీ యింటికి ప్రతివారము వచ్చి యేసును గూర్చి నీకు తెలియజేయనిమ్ము. ప్రతి బైబిలు క్లాసుకు, ఆరాధనకు హాజరు కమ్ము. క్రీస్తు సంఘారాధనలో హాజర గుటకు ఎన్నడు వెనుకాడవద్దు. భక్తి పరులైన స్త్రీ పురుషుల జీవితములలో యేసును చూడుము. కొంత కాలానికి ఇతరులు కూడా నీ జీవితంలో యేసును చూడగల్గుదురు!

-లోయ్ మిట్చెల్



# మరి యే నామము లేదు
## (No other Name)

*- Royce Frederick*

పేతురు తనను బంధించిన వారితో ఇట్లు చెప్పాడు: "మరి ఎవని వలనను రక్షణ కలుగదు; ఈ నామమునే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము" (అపో.కా. 4:12).

యేసుక్రీస్తు ఒక్కరే దేవుని అద్వితీయ కుమారుడు (యోహాను 3:16). మిగతా ప్రజలందరు దేవునిచే సృజింపబడిన ఆదాము హవ్వల నుండి ఉద్భవించిన వారే, అయితే యేసు సృజింపబడిన వ్యక్తికాదు (యోహాను 1:1-3). యేసు తప్ప ఏ మతగురువు నేరుగా దేవుని నుండి ఉద్భవించిన వాడు కాదు.

భూమి మీద నివసించిన వారందరి లో క్రీస్తు ఒక్కడే పాపము లేనివాడు. మిగతా మనందరము పావము చేసినవారమే (రోమా 3:23). యేసు మనవలెనే శోధింపబడినను, పాపము లేనివాడుగా నుండెను (హెబ్రీ 4:15). మానవన చరిత్రలో యేసుతప్ప పాపము లేని వాడెవడును లేడు.

క్రీస్తు ఒక్కడే మన పాపములకు ప్రాయశ్చిత్త బలి. ఆయన మన పాపము లకు ప్రాయశ్చితముగా మరణించెను (రోమా 6:23; 5:6-8; 1యోహా 3:16; 2:12). ఆయన సిలువ మరణము నొందునంతగా విధేయత చూపినందున అన్ని నామ ములకంటే పైనామమును దేవుడాయన కను గ్రహించెను (ఫిలిప్పీ 2:9). మరియే మత నాయకుడు తన ప్రాణమును మానవుల పాప ప్రాయశ్చిత్త ముగా అర్పించలేదు.


యేసుక్రీస్తు ఒక్కడే మరణాన్ని జయించిన జయశాలి! చనిపోయిన యితరులను ఆయన రక్షించెను. తరువాత భూమిమీద ఆయన పని ముగిసిన తరువాత యితరుల వలన ఆయన చంపబడుటకు అనుమతించెను. సమాధి చేయబడెను. గాని దేవుని శక్తి వలన మూడవ దినమున సజీవుడుగా తిరిగి లేచెను (మత్త 17:23; యోహా 10:18; 11:25). మరియే మత స్థాపకుడు యేసువలె మరణాన్ని జయించలేదు!

యేసుక్రీస్తు ఒక్కడు మాత్రమే ఆయన సంఘానికి శిరస్సు! దాన్ని నిర్మించిన వాడు ఆయనే (మత్త 16:18). సంఘము ఆయనఆత్మీయ శరీరము(కొలస్స1:18). ఆయన సంఘముగా నిజంగా యుండా లంటే ఆయన మాటలకు లోబడాలి (2యోహాను:9). మరియే మతనాయ కుడు ఆయన సంఘానికి శిరస్సుగా యుండనేరడు!

-రోయస్ ఫ్రెడరిక్

# యేసును వెంబడించుట
## (Following Jesus)

*- Wayne Barrier*




అనేకులు తాము యేసు యొక్క అనుచరులమనుకొంటారు. దైనందిన జీవితంలో యేసును అనుకరించుట కంటె యోగ్యమైనది వేరొకటి లేదు. నిత్యజీవ మార్గము యేసు ద్వారానే యున్నది (యోహాను 3:15, 16; 14:6). క్రైస్తవుని క్రీస్తు నడిపించు మార్గము అతి శ్రేష్టమైనదే అయినను అది ఎన్నడు సులభమైనది కాదు. యేసుయొక్క మాటలను గమనించుము: "ఎవడైనను నన్ను వెంబడింప గోరిన యెడల తన్ను తాను ఉపేక్షించుకొని తన సిలువ నెత్తుకొని నన్ను వెంబడింప వలెను. తన ప్రాణమును రక్షించుకొన గోరువాడు దానిపోగొట్టుకొనును; నా నిమిత్తము తన ప్రాణమును పొగొట్టు కొనువాడు దాని దక్కించు కొనును" (మత్తయి 16:24-25). యేసు తన్ను వెంబడించువారి నుండి అత్యంత పటిష్ట మైన పట్టుదలను కోరు చున్నారు. మరల లూకా 9:57-62 లో ఆయన చెప్పిన మాటలను గమనించుము.

"వారు మార్గమున వెళ్లుచుండగా

ఒకడు-నీవెక్కడికి వెళ్ళినను నీవెంట వచ్చెదనని ఆయనతో చెప్పెను. అందుకు యేసు నక్కలకు బొరియలును, ఆకాశ పక్షులకు నివాసములను కలవు గాని మనుష్య కుమారునికి తల వాల్చుట కైనను స్థలము లేదని అతనితో చెప్పెను. ఆయన మరి యొకనితో నావెంట రమ్మని చెప్పెను. అతడు నేను వెళ్లి మొదట నా తండ్రిని పాతిపెట్టుటకు సెలవిమ్మని మనవి చేసెను. అందు కాయన మృతులు మృతులను పాతిపెట్టుకొన నిమ్ము; నీవు వెళ్లి దేవుని రాజ్యమును ప్రకటించు మని వానితో చెప్పెను. మరియొకడు ప్రభువా నీవెంట వచ్చెదను గాని నా యింట నున్న వారి యొద్ద సెలవు తీసికొనివచ్చుటకు మొదట నాకు సెలవిమ్మని అడుగగా యేసు-నాగటి మీద చెయ్యిపెట్టి వెనుక తట్టు చూచువాడెవడును దేవుని రాజ్యమునకు పాత్రుడు కాదని వానితో చెప్పెను".

అపొ.పౌలు ఎఫెసీ 4:1-3 లో చేసిన ఉపదేశమును కూడ గమనించుము: "కాబట్టి మీరు సమాధానమను బంధము చేత ఆత్మ కలిగించు ఐక్యమును కాపాడు కొనుటయందు శ్రద్ధ కలిగిన వారై ప్రేమతో ఒకనినొకడు సహించుచు మీరు పిలువ బడిన పిలుపునకు తగినట్టుగా దీర్ఘ శాంతముతో కూడిన సంపూర్ణ వినయము తోను సాత్వికముతోను నడుచుకొన వలెనని ప్రభువును బట్టి ఖైదీనైన నేను మిమ్మును బతిమాలు కొనుచున్నాను". యేసు మనలను ఈ జీవితమునుండి నిత్య జీవితమునకు నడిపించును. ఆ మార్గము సంకుచి తమును, ఇరుకునై యున్నది (మత్తయి 7:13-14). అయినను ఆ మార్గములో ఆయన మనకు సహాయమును వాగ్దానము చేసి యున్నారు (మత్తయి 28:20). మరణ పర్యంతము, అంతము వరకు సహించితే పరలోకమున మన బహుమానమగును.

-వేయిన్ బేరియర్



# భయముతో కూడిన భక్తి

## (Reverence)

***- John Gipson***

గొతే అను శిల్పకారుడు, "భయముతో కూడిన భక్తియే క్రైస్తవ్యము యొక్క ప్రాణమని" చెప్పాడు. మొదటిగా నేను మోషేను గూర్చి ఆలోచించాను. అతడు మండుచున్న పొదను చూచుచున్నాడు గాని అది కాలిపోవుట లేదు. అప్పుడు దేవుడు "దగ్గరకు రావద్దు, నీ పాదముల నుండి చెప్పులు విడువుము; నీవు నిలచియున్న స్థలము పరిశుద్ధ ప్రదేశము అనెను. మరియు ఆయన నేను నీ తండ్రి దేవుడను, అబ్రాహాము దేవుడను, ఇస్సాకు దేవుడను యాకోబు దేవుడనని చెప్పగా మోషే తన ముఖమును కప్పుకొనెను" (నిర్గమ 3:5,6).

తదుపరి సంక్షోభములో యున్న ఇశ్రాయేలీయులు నాకు గురుతు వచ్చారు. తమ రాజైన ఉజ్జీయా మరణించాడు. వారిలో యువకుడొకడు అత్యున్నత సింహాసనమందు ఆసీనుడైయున్న ప్రభువును చూచాడు. "అయ్యో నేను అపవిత్రమైన పెదవులుగలవాడను; అపవిత్రమైన పెదవులుగల జనుల మధ్యను నివసించువాడను, నేను నశించితిని. రాజును సైన్యములకధిపతి యగు యెహోవాను నేను కన్నులార చూచితిననుకొంటిని" అని అరిచాడు (యెషయా 6:5). "నేను ఎవరిని పంపెదనని" ప్రభువుయొక్క స్వరము అతడు వినగా, అతడు "చిత్తగించుము నేనున్నాను, నన్ను పంపుమని" వేడుకొనెను (యెషయా 6:8).

యేసు చేసిన మహత్కార్యములను "సీమోను పేతురుచూచి, యేసు మోకాళ్ల యెదుట సాగిలపడి ప్రభువా, నన్ను విడిచి పొమ్ము, నేను పాపాత్ముడనని చెప్పెను" (లూకా 5:8).

భక్తి భావములను గూర్చి చెప్పబడిన ఈ సందర్భములు స్వల్పములే యని నేనెరుగుదును గాని అవి కనీసము మూడు సంగతుల యొక్క ప్రాముఖ్యతను మనకు తెలియజేయుచున్నవి. అవే వనగా:

1) దేవుని సన్నిధిలో మనము పవిత్రమైన భయము కలిగి యుండాలి.

2) మన పాపపు తత్వమును నిశితముగా మనము ఎరిగి యుండాలి.

3) హృదయ పూర్వకముగా దేవుని సేవకు సమర్పించు కొనాలి.

భక్తి భావములతో పనిచేయుచున్న వానిని చూడాలనుకొంటే అపొ.పౌలును గమనించుము. "నామట్టుకైతే బ్రతుకుట క్రీస్తే" యని అతడు చెప్పుచున్నాడు (ఫిలిప్పీ 1:21).

-జాన్ గిప్సన్

# రక్షణ, దేవుని ఉచిత వరము

## (Salvation, God's Free Gift)

*- Gordon Hogan*

రక్షణను గూర్చిన సత్యమును తెలిసికొనుట ప్రాముఖ్యము. ఈ విషయంలో అసత్యమునంగీకరించిన యెడల అపవాదితోను వాని దూతలతోను మనం నిత్య నరకమనుభవింపవలసి వచ్చును. గనుక యిది జీవన్మరణముల సమస్య.

యేసుక్రీస్తు యొక్క పునరుత్థానము తరువాత మొదటి పెంతెకొస్తు పండుగ నాడు యూదులు యెరూషలేములో గుమికూడి యుండిరి. అయితే వారు చిరకాలమునుండి ఎదురుచూచుచున్న మెస్సీయానేవారు చంపించిరనే సత్యాన్ని వారు ఎదుర్కొనవలసి వచ్చినది. ఈ వాస్తవము వలన వారు కలవరపడిరి. "సహోదరులారా, మేమేమి చేతుమనే" సరియైన ప్రశ్నను వారడిగిరి (అపొ.కా. 2:37).

సరియైన జవాబుకొరకు సరియైన ప్రశ్నలనడగాలి. ఈ యూదులు యేసుక్రీస్తు దేవుని కుమారుడనే సత్యాన్ని అంగీకరించిన తరువాత సరియైన ప్రశ్ననడిగారు. పరిశుద్ధాత్మ ప్రేరణవలన పేతురు, "మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురు" అని వారికి చెప్పాడు (అపొ.కా. 2:38). మరల "మీరు మూర్ఖులగు ఈ తరము వారికి వేరై రక్షణపొందుడని వారిని" అతడు హెచ్చరించెను (40వ). ఆదినమందు ఇంచుమించు మూడు వేల మంది బాప్తిస్మము పొందిరి.

ఒకడు నశించిన స్థితిలో యున్నాడనే సంగతి గ్రహిస్తేనే గాని ఎవడును రక్షింపబడగోరడు. మనం యేమిచేసినా, చేయకపోయినా, దేవుడు మనలను రక్షిస్తాడని అపవాది అనేకులను మోసగించుచున్నాడు. యిది దురదృష్టకరము. ఒక్క క్షణం ఆగి దీనిని ఆలోచించు, యిది అవునా? కాదా?

పాపము వలన మానవుడు దేవుని నుండి వేరు చేయబడి యున్నారు. దానిని పౌలు ఇట్లు విశదీకరించుచున్నాడు: "అట్టివారు సమస్తమైన దుర్నీతి చేతను, లోభము చేతను, ఈర్ష్యచేతను నిండుకొని మత్సరము, నరహత్య కలహము కపట వైరమను వాటితోనిండిన వారై కొండెగాండ్రును అపవాదకులును దేవద్వేషులును, హింసకులును, అహంకారులును బింకములాడువారును చెడ్డ వాటిని కల్పించువారును, తల్లిదండ్రులక

విధేయులును అవివేకులును మాట తప్పువారును అనురాగ రహితులును నిర్దయులునైరి. ఇట్టి కార్యములను అభ్యసించువారు మరణమునకు తగిన వారు అను దేవుని న్యాయ విధిని వారు బాగుగ ఎరిగి యుండియు వాటిని చేయుచున్నారు." (రోమా 1:29-32). ఈ లిస్టులో మనందరం ఎక్కడో ఒక్క చోట ఉండి ఉంటాము. అయితే అట్టి క్రియలు చేయు వారందరు మరణమునకు పాత్రులు.

దేవుని మహోచిత కృపవలన మన పరలోకపు తండ్రి తన కుమారుని ద్వారా మనందరికీ రక్షణ ననుగ్రహించు చున్నారు. మనలను రక్షించు నిమిత్తము యేసు పరలోకమందలి తన గృహమును వీడి మనకొరకు వచ్చారు.

యేసు పాపులను రక్షించుటకు ఈ లోకమునకు వచ్చెననునది గొప్పసత్యము (I యోహాను 1:15).

" ఆయన మనుష్యులందరు రక్షణ పొంది సత్యమును గూర్చిన అనుభవ జ్ఞానము గలవారై యుండవలెనని యిచ్ఛ యించు చున్నారు." (I పేతురు 1:5).


"మరి ఎవని వలనను రక్షణ కలుగదు; ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏనామమున రక్షణపొందలేము" (అపో.కా. 4:12).

ఈ రోజే రక్షణదినము. "అనుకూల సమయమందు నీ మొర నాలకించితిని; రక్షణ దినమందు నిన్ను ఆదుకొంటిని అని ఆయన చెప్పుచున్నాడుగదా. ఇదిగో ఇప్పుడే మిక్కిలి అనుకూలమైన సమయము. ఇదిగో ఇదే రక్షణ దినము" (2 కొరింథీ 6:2).

**రక్షణ ఉచితము :** "మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు; ఇది మీవలన కలిగినది కాదు, దేవుని వరమే" (ఎఫెసీ 2:8) అయితే ఈ ప్రశస్త వరమును గూర్చి దేవుడు ఎవరిని బలవంతము చేయడు. విధేయత చూపుట ద్వారా ఈ రక్షణ వరమును మనం స్వీకరించాలి.

"నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును, నమ్మనివానికి శిక్ష విధింపబడును" అని యేసు చెప్పెను (మార్కు 16:16)

**-గోర్డన్ హోగన్**



# పాపి యొక్క ప్రార్థన
## (A Sinner's Prayer)

*- Owen D. Olbricht*

క్రైస్తవులు కాని వారి కోరికలను తీర్చుదునని దేవుడు వాగ్దానము చేయలేదు. కొన్ని ప్రార్థనలకు దేవుడు సానుకూలముగా జవాబీయడని లేఖనములు తెలియజేయుచున్నవి.

"నా హృదయములో నేను పాపమును లక్ష్యము చేసిన యెడల ప్రభువు నామనవి వినకపోవును'' (కీర్తన 66:18). "వాని మీద భక్తిహీనుని అధికారిగా నుంచుము, అపవాది వాని కుడిప్రక్కను నిలుచునుగాక, వాడు విమర్శ లోకానికి తేబడునపుడు దోషియని తీర్పు నొందును గాక, వాని ప్రార్థన పాపమగును గాక" (కీర్తన 109:6-7). "ధర్మశాస్త్రము వినబడకుండ చెవిని తొలగించుకొను వాని ప్రార్థన హేయము" (సామెత 28:9). "ప్రభువు కన్నులు నీతిమంతులమీదను, ఆయన చెవులు వారి ప్రార్థనల వైపునను ఉన్నవిగాని ప్రభువు ముఖము కీడు చేయువారికి విరోధముగా ఉన్నది" (I పేతురు 3:12; కీర్త 34:15-16).

### మనమడుగునది పొందవలెనంటే...

1. మొదటిగా ఆయన నామమును బట్టి పిలువబడు దేవుని ప్రజలుగా యుండాలి (2 దినవృ 7:14). 2. ఆయన నామమును బట్టి అడగాలి (యోహాను 14:13). 3. విశ్వాసముతో అడగాలి (యాకోబు 1:6-7). 4. సరియైన సంగతుల నడగాలి (యాకో 4:3), 5. దేవుని ఆజ్ఞలను పాటించాలి. ఆయన కిష్టమైన సంగతులు చేయాలి ( I యోహా 3:22). 6. ఆయన చిత్త ప్రకారము అడగాలి ( I యోహా 5:14). క్రైస్తవులు కాని వారు దేనినైనా అడుగవచ్చని ఎక్కడ చెప్పబడలేదు.

### పెంతెకొస్తు నాటి ప్రజలు

పెంతెకొస్తు దినమున పేతురు ప్రసంగమును వినినవారు తమ పాప క్షమాపణ నిమిత్తము ప్రార్థించాలని చెప్పబడలేదు. యావేలు 2:32లో చేయబడిన ప్రవచనమును పేతురు ఆనాడు ఎత్తిచెప్పుచు ప్రభువు నామమును బట్టి ప్రార్థించువాడు రక్షింపబడునని చెప్పాడు. ఈ మాటలు 'ఎపికలియో' అనగా ఒక నామమును బట్టి అడుగుటయని అర్థము; విజ్ఞాపన చేయుట యని అర్థము (అపొ.కా. 1:23; 7:59; 25:11, 12; 28:19). గనుక ప్రభువు నామమును బట్టి సింపుల్‌గా విజ్ఞాపన చేయువారు రక్షింపబడిపోరుగాని తండ్రి చిత్తము జరిగించువారే రక్షింప బడుదురు

(మత్తయి 7:21;) "అయ్యలారా మేమేమి చేయాలి?" యని యూదులు పేతురును మిగిలిన అపోస్తలు లను అడిగినప్పుడు, వారందరు ప్రార్థన చేస్తే చాలని పేతురు చెప్పలేదు (అపొ.కా. 2:37), సరిగదా, "మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి" యని చెప్పాడు (అపొ.కా.2:38). సౌలు మారుమనస్సు పొంది ప్రార్థించుచుండగా అతడు లేచి బాప్తిస్మము పొంది తన పాపములను కడిగివేసుకొనుమని చెప్ప బడెను (అపొ.కా.9:11; 22:16). క్షమాపణ కొరరకతడు చేసిన విజ్ఞాపనను బట్టి బాప్తిస్మము ద్వారా అది అతనికి అను గ్రహించబడెను. కొర్నేలి యొక్క ప్రార్థనలు వినబడిన తరువాత అతడు బాప్తిస్మము పొందవలెనని ఆజ్ఞాపించ బడెను(అపొ.కా. 10:43). క్రైస్తవుడు కాని వాడెవడు తన పాపములు క్షమించ బడుటకు ప్రార్థన చేయవలెనని చెప్పబడలేదు.

## పాపియొక్క ప్రార్థన

డినామినేషన్ల వారందరు తమ ప్రసంగము ముగింపులో ప్రజలు మారు మనస్సుపొంది నిష్కపటముగా ప్రార్థన చేస్తే వారు క్షమించబడ్తారని చెబుతారు. ఈ ప్రార్థన తతంగము ఒక గుంపునుండి వేరొక గుంపుకు తేడాగా యుంటాది. దేవుడు కోరునది అదే అయితే ఆ ప్రార్థన ఒకే రీతిగా యుండును, దానిని గూర్చి లేఖనములలో చెప్పబడి యుండును.

" దేవా నా పాపములను గూర్చి నేను చింతించుచున్నాను, ఇప్పుడే నేను నా పాపముల నుండి తిరుగుచున్నాను. నన్ను క్షమించుము. యేసుక్రీస్తును పంపి నందుకు వందనములు. నీవు నా జీవితములోని రమ్ము. నన్ను క్షమించి నందుకు వందనములు" అనే ప్రార్థన చేస్తే దేవుడు నిన్ను క్షమిస్తాడు, నిన్ను తన కుటుంబము లోనికి చేర్చుకొంటాడని డినామినేషన్లు బోధకులు చెబుతారు.

ఈ ప్రార్థనగాని, దానితో కూడిన వాగ్దానము గాని బైబిలులో ఎక్కడా లేదు. ఈ వాగ్దానము మనుష్యుడు చేసాడు దేవుడు కాదు, గనుక అట్టి ప్రార్థనలు వ్యర్థము. దానికి దేవుడు బాధ్యుడు కాదు.

## ముగింపు

దేవుని చిత్త ప్రకారమున్న ప్రార్థనలనే ఆయన ఆలకించును గనుక దేవునితో మనము సరియైన సంబంధము కలిగి యుండాలి. పాపియైన వాడు రక్షింపబడే మార్గమును ఆయన తన గ్రంధమందు బయలుపరిచారు. దేవుని వాక్యమును విని (రోమా 10:17; అపొ.కా. 11:14), విశ్వసించి, బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును (మార్కు 16:16; అపొ.కా. 2:38; రోమా 10:10)

–ఓవెన్ ఆల్‌బ్రిక్ట్

# దేవుడు ప్రార్థనలకు జవాబిచ్చును
## (God Answers Prayers)

*- Hollis Miller*

దేవుడు తన బిడ్డల యొక్క ప్రార్థనల నాలకించునని బైబిలు విపులముగా బోధించుచున్నది. అయితే ప్రార్థించు వాడు కోరుకొన్న రీతిగా అన్ని ప్రార్థనలకు జవాబు లభించక పోవుననునది కూడ విశదమే. అపో. పౌలు తన శరీరములో యున్న ముల్లు లాంటిదాన్ని నిర్మూలించ మని మూమ్మూరు ప్రార్థన చేసాడు, గాని దేవుడు "నా కృప నీకు చాలునని" జవాబిచ్చారు (2 కొరింథీ 12:7-9)

ప్రార్థించువాడు కాని కారణముల కొరకు ప్రార్థిస్తే వాని ప్రార్థన అంగీకరించ బడదని యాకోబు చెప్పాడు. (యాకోబు 4:3; 1:5-8). "మీరడిగినను మీ భోగముల నిమిత్తము వినియోగించుటకై దురుద్దేశముతో అడుగుదురు గనుక మీ కేమియు దొరుకదు" అని అతడు చెప్పాడు. "ఆయనను బట్టి మనకు కలిగిన ధైర్యమేదనగా ఆయన చిత్తాను సారముగా మనమేది అడిగినను ఆయన మన మనవి ఆలకించునననునదియే" యని యోహాను చెప్పాడు (I యోహాను 5:14).

ప్రార్థనను గూర్చి చెప్పు ఏదో ఒక లేఖనభాగమును తీసికొని క్రొత్త నిబంధన బోధ అంతా ఆ ఒక్కదానిలోనే యున్న దనుకొనుట పొరబాటు. దేవుడు తన బిడ్డల విషయమై చింతించు చున్నాడను నది క్రొత్త నిబంధన చేయుబోధ (I పేతురు 5:7). అయితే మనలను గూర్చి చింతించడం, మన ప్రార్థనలకు స్పందిం చడము రెండు ఒకటే కాదు, సమానము కాదు. "అడుగుడి మీకియ్యబడునని" యేసు చెప్పినప్పుడు యోహాను కూడ అక్కడ వున్నాడు (మత్తయి 7:7) అయినను ప్రార్థనలకు జవాబు షరతుల పై ఆధారపడి యున్నదని మనం గ్రహించాలి.

ప్రార్థనలు దేవుని యెడల నున్న విశ్వాసము పై ఎల్లవేళల ఆధారపడి యున్నవి. మనకేది శ్రేష్టమో తెలిసికొను టకు మన జ్ఞానము దృక్పథము సంకుచితములై యున్నవి. మన జీవితంలో చాలా సూక్ష్మమైన విషయా లను గూర్చి కూడ మనకు ఎల్లవేళలా తెలియదు. ప్రార్థనలలో నుండి దేవుని చిత్తాన్ని తీసివేసేస్తే దేవుని యొక్క అమిత జ్ఞానాన్ని, భవిష్యత్ జ్ఞానాన్ని తీసివేసినట్లే యగును. క్రైస్తవుడెన్నడు దేవుని చిత్తానికి విరుద్ధముగా అడుగరాదు, ప్రవర్తింప రాదు.

-హోలిస్ మిల్లర్

# నిన్ను నడిపించునది ప్రేమా? లేక భయమా?

## (Controlled by Fear or Love?)

*- David Chadwell*

మానవ సంబంధాలలో మిక్కిలి శక్తివంతమైనవి భయము, ప్రేమ అనునవి. భార్యభర్తలు ఒండొరుల ప్రేమను కాంక్షించుదురుగాని వారిని గూర్చిన భయముకాదు. తమ పిల్లలు భయము చేతగాక ప్రేమవలన తమకు విధేయులై యుండాలని తల్లిదండ్రులు కోరుదురు. వయస్సు వచ్చినవారు తమ మిత్రులు వారికి భయపడాలనిగాక ప్రేమించాలని కోరుదురు.

ప్రేమలో సహించే గుణమున్నది. అది జీవితాన్ని పోషించి సంరక్షించును. అది సహించును. అభివృద్ధి నొందును. భయము ఇట్టిదేమీ చేయదు. మానవ సంబంధాలలో ప్రేమ నిర్మాణాత్మకమైనదై లాభదాయకమగును. భయము కంటె ప్రేమ కోరదగును.

అయితే దైవ మానవ సంబంధాల సంగతి యేమిటి? దేవుడు మానవుని ఎట్లు కంట్రోలు చేయును? ప్రేమ వలననా? లేక భయము వలననా?

దేవుడు ఇశ్రాయేలును ఒక జనాంగ ముగా చేసి వారిని పాలించు నిమిత్తము తరుచు భయమును వినియోగించారు. ఇశ్రాయేలీయులు ఆయనను ప్రేమించాలని ఆయన కోరుకొనెను. (ద్వితీ 6:4-5), మరియు ఆయనను గూర్చివారు భయపడునట్లు తగిన కారణమును కూడా వారికి చూపించెను.

మోషే వారిని నడిపించుటకారంభిం చినప్పుడు వారితో ఆయన వ్యక్తిగత సంబంధమారంభమయ్యెను. ఆ ప్రజలతో ఆయనకు సన్నిహిత సంబంధ మేర్పడుట కు పది తెగుళ్ళను వినియోగించెను (నిర్గమ 7-11 అధ్యా). ఆ తెగుళ్ళ ద్వారా ఆయన ఉనికి యొక్క యదార్థతను ఆయన వారి మధ్య స్థాపించెను. ఆయన సర్వశక్తి గల ఏకైక దేవుడని వారికి ఆయన నిరూపించెను. ఆయన వర్తమానము తిరుగులేనిది: "నేను సజీవుడనైన దేవుడను. సర్వశక్తిమంతు డను, నేను భీకరుడను, నా మీద తిరుగుబాటు చేయవద్దు".

ఇశ్రాయేలీయులు దేవునికి లోబడా లని ద్వితీయోపదేశ కాండములో మోషే తెలియజేసాడు. వారి విధేయతకు ఆస్కారముగా అతడు భయాన్ని విని యోగించాడు. ఒక మనుష్యుని సోదరుడు గాని, కుమారుడు గాని, కుమార్తె గాని, భార్య గాని లేక మిత్రుడు గాని వ్యభిచ

రించుటకు ప్రోత్సహించిన యెడల అట్టి సంగతి తెలియజేయబడవలెను మరియు అట్టివానిని చావగొట్టవలెను (ద్వితీ 13:6-11). దీనివలన ఇశ్రాయేలీయులు వ్యభిచరించుటకు భయపడిరి.

న్యాయము తీర్చిన యాజకునికి గాని, న్యాయాధిపతిని గాని అగౌరవపరచిన వాడు చంపబడవలెను (ద్వితీ 17: 8-13). యిది వినిన ఇశ్రాయేలీయు లందరు తీర్పరిని అగౌరవపరచుటకు భయపడుదురు.

అబద్ధ సాక్ష్యము చెప్పినవాడు తన అబద్ధ సాక్ష్యమును గూర్చి శిక్షనను భవించవలెను. (ద్వితీ 19:15-21).

ఈ సంగతి నెరిగిన ఇశ్రాయేలీయు లందరూ అబద్ధ సాక్ష్యమును గూర్చి భయపడుదురు.

మాట వినవొల్లని, తిరుగుబాటు చేయు కుమారుడు కలిగిన తల్లిదండ్రులు అతని మరణశిక్షకు పాత్రునిగా చేయవలెను (ద్వితీ 21:18-21). ఇందును బట్టి ఇశ్రాయేలీయులంతా భయపడేవారు.

ప్రాథమికంగా కంట్రోల్ చేయడానికి ధర్మశాస్త్రము వినియోగింపబడినది. సాధారణంగా దానికి భయపడుట వలన విధేయత సంభవించినది.

అదే సర్వశక్తిగల దేవుడు యేసుక్రీస్తు సిలువలో, పునరుత్థానములో తన్ను తాను బయలు పరచుకొన్నారు. ఈ స్వీయ బయల్పాటులో భయం కాదుగాని ప్రేమ మనకు కనబడును. ఐగుప్తులో సంభ వించిన తెగుళ్ళ కంటే క్రీస్తు యొక్క సిలువ, పునరుత్థానములు భయంకర మైనవి. తెగుళ్లు నాశనము గావించే శక్తిని బయలుపరచెను. సిలువ పునరుత్థాన ములు ప్రాణమును ధారపోసే శక్తిని బయలుపరచెను. తెగుళ్ల ద్వారా దేవుడు ఇశ్రాయేలీయులను బానిసత్వము నుండి విడిపించెను. సిలువ ద్వారా దేవుడు మనలను పాపము నుండి విడిపించెను.

తెగుళ్ళలో దేవుని ప్రేమ పనిచేయు చుండెను. అయితే ప్రజల యొక్క దుష్టత్వము, మూర్ఖత్వము వలన దేవుడు భయమును వినియోగించెను. అయితే ఆయన ఇక భయము ఎన్నడు విని యోగించుటకు ఇష్టపడలేదు. క్రైస్తవ జీవితంలో కంట్రోలు చేసే శక్తి ప్రేమయే గాని భయము కాదు.

ధర్మశాస్త్రములో కంట్రోలు చేయుటకు భయము ఎట్లో సువార్తలలో దేవుని ప్రేమ అట్లు బయలుపరచబడినది. ఆయన ప్రేమను బట్టి దేవుడు క్రీస్తును మన రక్షకునిగా పంపించారు. శిక్షించుటకు కాదు (యోహాను 8:16-21). మన మింకను పాపులమై యుండగానే క్రీస్తును మన కొరకు బలియిచ్చి దేవుడు తన ప్రేమను ప్రకటించారు (రోమా 5:5-8). ఆయన ఒక్కడే అందరికొరకు

మరణించారు. గనుక క్రీస్తు ప్రేమ మనలను నడిపిస్తాది (2 కొరింథీ 5:14-15). దేవుని గొప్ప ప్రేమవలన రక్షించే ఆయన కృప మనకు బయలు పరచబడినది. (2 థెస్స 2:16-17), ఆశ్చర్యమేమంటే ఆయన మొదట మనలను ప్రేమించారు గనుక దేవుని మనం ప్రేమించుచున్నాము మనము ఆయన ద్వారా జీవించునట్లు దేవుడు తన అద్వితీయ కుమారుని లోకములోనికి పంపెను; దీనివలన దేవుడు మన యందుంచిన ప్రేమ ప్రత్యక్ష పరచబడెను (I యోహాను 4:9-11).

ధర్మశాస్త్రము యొక్కయు సువార్తల యొక్కయు తారతమ్యము ఆశ్చర్యకరము. తప్పుచేయకుండుటకు భయపెట్టుట ధర్మ శాస్త్రము యొక్క పని, దేవుని ఆశ్చర్యకరమైన ప్రేమకు ప్రజల నేత్రములను తెరచి ఆయనకు లోబడి సేవ చేయునట్లు చేయుట సువార్త యొక్క పని.

తామెట్లు ఆదరించబడాలని క్రైస్తవులు కోరుకొందురో అట్లే ఇతరులను వారు ఆదరిస్తారు. వారు సహృదయులు, గౌరవ నీయులు. యితరుల యెడల దయ కనికరము గలవారు. వారి యెడల ద్రోహము చేసిన వారిని క్షమింతురు. బీదలకు సహాయము చేతురు. తోటి క్రైస్తవులకు వినయముతో పరిచర్య చేయుదురు. అనుదినము వారెందుకు ఇట్లు జీవిస్తారు? భయము వలనా? కానేకాదు! వారు యేసుప్రభువును, ఆయనను పంపిన దేవుని ప్రేమించుట వలన అట్లు జీవిస్తారు. ప్రేమ వలన నడిపించబడు వారు మాత్రమే అట్లు జీవించగలరు.

క్రీస్తు సిలువ, పునరుత్థానములలో దేవుడు నీకేమి చేసారో ఊహించుకో గలవా? క్షమాపణ యొక్క ప్రాముఖ్యతను నీవు అంచనా వేయగలవా? దేవుని బిడ్డగా యుండే ఘనతను తలంచుకో గలవా? నీవు దేవుని, ఆయన కుమారుడైన క్రీస్తును నీకంటే ఎక్కువ ప్రేమించగలవా? క్రీస్తు యెడల నీకున్న ప్రేమను బట్టి నీ తలంపులు, నీ ప్రవర్తన నడిపించబడగలదా?


భయము నిన్ను దేవుని తట్టు త్రిప్ప గలదు, గాని అది నిన్ను ఆయనతో బంధించలేదు. ప్రేమ మాత్రమే నీ హృదయాన్ని మనస్సును, జీవితాన్ని ఆయనతో బంధించగలదు. నీవు ప్రేమచేత నడిపించబడగలవా?

-డేవిడ్ చాద్వెల్

# పరలోక రాజ్యము

## (The Kingdom of Heaven)

*- Dereck L. Daniel*



ఇశ్రాయేలీయులు గొప్ప నిరీక్షణ భావముతో ఎదురుచూచుచుండిరి, యోహాను అనే ప్రవక్త పరలోక రాజ్యము సమీపముగా యున్నదని బోధించు చున్నాడు. "ప్రభువు మార్గము సిద్ధ పరచుడి, ఆయన త్రోవలు సరాళము చేయుడని అరణ్యములో కేకవేయు నొకని శబ్దము అని ప్రవక్తయైన యెషయా ద్వారా చెప్పబడిన వాడితడే" (మత్తయి 3:3). రాజైన హేరోదు యోహానును చెరసాలలో వేయించిన తరువాత, యేసు క్రీస్తు, "కాలము సంపూర్ణమై యున్నది, దేవుని రాజ్యము సమీపించి యున్నది, మారుమనస్సు పొంది సువార్త నమ్ముడని చెప్పుచు దేవుని సువార్త ప్రకటించుచు వచ్చెను" (మార్కు 1:14-15).

### ప్రవచనములో దేవుని రాజ్యము

శతాబ్దముల తరబడి ప్రవచింప బడుచు వచ్చిన దేవుని రాజ్యము నిజ ముగా సమీపించి యున్నదా? వారి రాజు వచ్చుచున్నాడా? దావీదు యొక్క సంతానమును రాజ్యమును నిత్యము స్థిర పరచుదును, నీ సింహాసనము నిత్యము

స్థిరపరచబడునని దేవుడు దావీదుతో నిబంధన చేసి యుండెను (2 సమూ 7:16; కీర్త 89:35–37). ప్రవచనము చేయబడిన కాలము నెరవేరవలసి యున్నది, రాజ్యము సమీపించియున్నది.

ఈ వాగ్దానము అజనాంగమునకు గొప్ప నిరీక్షణ నొసగెను. బబులోను రాజైన నెబు కద్నెజరు యెరూషలేముపై దండెత్తి ఆ పట్టణమును కాల్చివేసి, దేవాలయ మును నాశనము చేసి ఇశ్రాయేలు జనాంగమును బానిసలుగా పట్టుకొనిప్పుడు వారందరరు నిరాశ పరులైరి. అదివారికొక చీకటి ఘడియ. దేవతార్చన చేయు ఈ రాజుకు దేవుడు తన నిత్య రాజ్యమును గూర్చిన సంకల్ప మును బయలు పరచెను. అతడు కనిన కలను, దాని భావార్ధమును దానియేలు గ్రంథము రెండవ అధ్యాయములో మనము చదువగలము.

బాప్తిస్మమిచ్చు యోహాను, యేసుక్రీస్తు ప్రకటించుచు వచ్చుసరికి మూడు గొప్ప సామ్రాజ్యములు అనగా, బబులోను సామ్రాజ్యము మాదీయ పారశీక సామ్రాజ్యము, గ్రీకు సామ్రాజ్యములు వచ్చి వెడలిపోయెను. ప్రవచింపబడిన నాల్గవ సామ్రాజ్యము అనగా రోమా సామ్రాజ్యము ఏలుబడిలో యుండెను. ఈ నాల్గవ సామ్రాజ్యకాలములో పరలోక మందున్న దేవుడు ఒక రాజ్యము స్థాపించును. దానికెన్నడును నాశనము కలుగదు. అది దానిపొందిన వారికేగాక మరెవరికి చెందదు (దానియేలు 2:36–45)

## రాజు యొక్క ఆగమనము

కన్యయైన మరియకు గబ్రియేలు దూత ఇట్లు చెప్పాడు: "ఇదిగో నీవు గర్భము ధరించి కుమారుని కని ఆయనకు యేసు అను పేరు పెట్టుదువు; ఆయన గొప్పవాడై సర్వోన్నతుని కుమారుడ నబడును; ప్రభువైన దేవుడు ఆయన తండ్రియైన దావీదు సింహాసనమును ఆయన కిచ్చును. ఆయన యాకోబు వంశస్థులను యుగ యుగములు ఏలును ఆయన రాజ్యము అంతము లేనిదై యుండును" (లూకా 1:31–33)

యేసు ప్రభువు డెబ్బది మంది శిష్యులను పంపుచు "దేవుని రాజ్యము మీ దగ్గరకు వచ్చియున్నదని వారితో చెప్పుడి" యని చెప్పెను (లూకా 10:9) ఆయన 12 మందిని అపోస్తలులుగా ఏర్పరచుకొని వారికిని అదేవర్తమానము నిచ్చి ప్రకటించుడని చెప్పి వారిని పంపెను (మత్తయి 10:7). ఆ రాజ్యము వచ్చేసరికి వారిలో కొందరు ఇంకా బ్రదికియే యుందురని యేసు తన శిష్యులకు చెప్పెను (మార్కు 9:1) యేసు యొక్క శత్రువులు ఆయనను చంపించవ లెనని కోరుచు ఆయన రాజైయున్నట్లు తన్ను గూర్చి చెప్పుకొనెనని పిలాతు యొద్ద ఆరోపణ చేసిరి (లూకా

23:1-3). తాను రాజునే గాని తన రాజ్యము ఈ లోక సంబంధమైనది కాదని యేసు ఒప్పు కొనెను (యోహాను 18: 33-37). ఒకప్పుడు ప్రజలు యేసును రాజుగా చేయుటకు ప్రయత్నించిరి (యోహాను 6:15) గాని యూదామత నాయకులు ఆయనను అంగీకరించలేదు (యోహాను 19:12-15; యోహాను 1:11)

యేసు యొక్క రాజ్యము ఆత్మీయ మైనది. అనేకులు అపోహపడినట్లు, నేటి కిని పడుచున్నట్లు అది భూసంబంధ మైనది కాదు. యెరూషలేము దాని ముఖ్య పట్టణమై యుండి పాలింపబడు భూ రాజ్యముగా అది ఎన్నడు సంకల్పించబడి యుండలేదు (రోమా 14:17). భూ సంబంధ రాజ్యమువలె మనుష్యులపై అధికారము చెలాయించు వ్యక్తులు, పదవులు ఆయన రాజ్యములో వుండు నట్లది సంకల్పించబడలేదు (లూకా 22:24-30).


## రాజ్యము స్థాపించబడెను

పునరుత్థానుడైన తరువాత యేసు నలువది దినముల మట్టుకు తన శిష్యులకగుపడుచు దేవుని రాజ్య విషయములను గూర్చి బోధించుచు యుండెను (అపో.కా. 1:2-3). వారు యెరూషలేము నుండి వెళ్లక తండ్రి వలన వాగ్దానము చేయబడిన శక్తి కొరకు కనిపెట్టవలెను. పరిశుద్ధాత్మ వారి మీదికి వచ్చినప్పుడు వారు శక్తి నొందెదరని చెప్పబడెను (మార్కు 9:1; అపో.కా. 1:8).

వారి మీదికి పెంతెకొస్తునాడు పరిశుద్ధాత్మ కుమ్మరింపబడెను (అపో.కా 2:1-4). అప్పుడు పేతురు మొట్టమొదటి సువార్త ప్రసంగము చేసి దేవుని రాజ్య ద్వారములు తెరచెను. సత్యసువార్త తాళపు చెవిని అతడానాడు వినియోగించె ను (మత్తయి 16:19). తాను ప్రసంగము చేయుచు దేవుడు దావీదుకు చేసిన వాగ్దానమును ప్రజలకు గురుతుచేసెను. దావీదు గర్భఫలములో నుండి ఒకని లేవదీసి అతని సింహాసనము మీద కూర్చుండ బెట్టుదునని వాగ్దానము చేయబడెను (అపో.కా. 2:22-36). దావీదు గర్భఫలమైన యేసును దేవుడు లేపెను. ఆయనను దేవుడు ప్రభువు గాను క్రీస్తు గాను చేసెను. ఈ మాటలు విన్న ఇంచుమించు మూడు వేలమంది ఆ రోజు బాప్తిస్మము పొందిరి. వారు ఆనాడు ప్రభువు రాజ్యములో చేర్చబడిరి (అపో.కా. 2:41).

ఒకడు దేవుని రాజ్యములో ప్రవేశిం చాలంటే ఆత్మమూలముగాను నీటి మూలముగాను తిరిగి జన్మించాలని యేసు నికోదేముకు చెప్పెను (యోహాను 3:1-5). పెంతెకొస్తునాడు ఆ మూడువేల మంది చేసినది అదే.

క్రీస్తు సంఘమునకు గొప్పహింస కలుగగా, ఫిలిప్పు సమరయకు వెళ్ళి "దేవుని రాజ్యమును గూర్చియు యేసు



క్రీస్తు నామమును గూర్చియు" వారికి బోధించెను (అపొ.కా. 8:5-12). పౌలు కూడ అదే రీతిగా బోధించెను (అపొ.కా. 14:22; 19:8; 20:25; 28:23-31). కొలస్సయలోని క్రైస్తవులు అంధకార సంబంధమైన రాజ్యము నుండి విడుదల చేయబడి దేవుని ప్రియకుమారుని రాజ్య నివాసులుగా చేయబడిరని పౌలు చెప్పెను (కొలస్స 1:13).

### గొప్ప విలువైన ముత్యము

పరలోకములో క్రైస్తవుని పౌర సత్వము, అతని స్వాస్థ్యము ఫిలిప్పీ 3:20-21లో వర్ణించబడినది. "అందు వలన మనము నిశ్చలమైన రాజ్యమును పొంది దైవ కృప కలిగి యుందము. ఆ కృప కలిగి వినయ భయ భక్తులతో దేవునికి ప్రీతికరమైన సేవచేయుదుము" (హెబ్రీ 12:28; I థెస్స 2:12; 2 థెస్స 1:5). I కొరింథీ 6:9-10 మరియు గలతీ 5:21 ప్రకారము ఆ స్వాస్థ్యము నొందుటకు కొందరు అర్హులుగా ఎంచబడినను, మరి కొందరు ఎంచబడరు.


"పరలోక రాజ్యము మంచి ముత్యము లను కొన వెదకుచున్న వర్తకుని పోలియున్నది. అతడు అమూల్యమైన యొక ముత్యమును కనుగొని పోయి తనకు కలిగిన దంతయు అమ్మి దానిని కొనును" (మత్తయి 13:45-46).

పరలోక రాజ్యము నీకెంత ప్రాముఖ్య మైనది? దానిని వెదకుచున్నావా? దానిని నీవు కనుగొనినప్పుడు దాని కొరకు నీకున్నదంతయు ఇచ్చుటకు ఇష్ట పడుదువా? నీవు ఆ రాజ్యములో యుంటే, "మీ పిలుపును ఏర్పాటును నిశ్చయము చేసి కొనుటకు మరి జాగ్రత్త పడుడి. మీరిట్టి క్రియులు చేయువారైతే ఎప్పుడును త్రొటిల్లరు. అలాగున మన ప్రభువును రక్షకుడునైన యేసుక్రీస్తు నిత్యరాజ్యములో ప్రవేశము మీకు సమృద్ధిగా కలుగును" (2 పేతురు 1:10-11).

**-డెరెక్ డేనియల్**

# ఆయన రాజ్యమును మొదట వెదకాలి
## (The Kingdom Must be First)

*- Neal Pollard*



యేసు ప్రభువు గొప్ప ప్రసంగము చేయుచు, "మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి; అప్పుడ వన్నియు మీకు అనుగ్రహింపబడును" అని చెప్పారు. (మత్తయి 6:33). ఆ రోజులలోను, ఈ రోజులలోను కూడా యిది ఎక్కువ నిర్లక్ష్యము చేయుచున్న ఆజ్ఞయైయున్నది. అయితే మన జీవితములో దేవుని రాజ్యము అత్యంత ప్రాధాన్యమైనదై యుండాలి.

రాజ్యము యొక్క ప్రాముఖ్యతను గూర్చి బోధించుచూ మత్తయి సువార్త 13వ అధ్యాయములో యేసు అనేక ఉపమానములు వినియోగించారు. ఈ బోధ మధ్యలో దాని భావమును గూర్చి

తన శిష్యులకు చెప్పారు (మత్తయి 13:36-43). గురుగులను గూర్చి చెప్పిన ఉపమానములో దానిలోని భాగములను వివరించారు. గోధుమలు గురుగులు విభిన్నములు. క్రొత్త నిబంధన యంతటితో కలిసి ఈ ఉపమానము నిత్య ప్రాముఖ్యతను కలిగియున్న ఒకే ఒక్క సంస్థ యున్నది యని బోధించుచున్నది. గనుక దేవునికి ప్రీతికరముగా యుండ గోరువాని హృదయములో దానికి మాత్రమే స్థాన ము ఉండాలి. మొట్ట మొదట ఆయన రాజ్యము మన హృదయాల్లో ఉండాలి.

క్రీ॥పూర్వము 600 సం॥లో 18 సంవత్సరముల వయస్సుగల దానియేలు యూదా జనాంగములో బబులోనులో బానిసత్వములో యుండెను. అతడు రాజ వంశీయుడు. దేవునిచేత అనుగ్రహింప బడిన జ్ఞానమును సకల శాస్త్ర ప్రవీణతను కలిగి యుండుటయే గాక దానియేలు సకల విధములైన దర్శనములకు స్వప్నములకు భావము చెప్పే జ్ఞానము కలిగియుండెను (దానియేలు 1:17). దాని యేలు గ్రంథము రెండవ అధ్యాయ ములో నాలుగు భూసామ్రాజ్యములు వచ్చి పోవుటను గూర్చి అతడు ప్రవచించెను. అవి బబులోను సామ్రాజ్య ము, మాదీయ పారసీక సామ్రాజ్యము, గ్రీకు సామ్రాజ్యము, రోమా సామ్రాజ్యము అనునవి. ఆ నాల్గవ రాజుల కాలములో పరలోకమందున్న దేవుడు ఒక రాజ్యము స్థాపించును. దాని కెన్నటికి నాశనము కలుగదు అని అతడు ప్రవచించెను (దానియేలు 2:44). అది నాశనము లేనిది, అపజయము నొందనిది, నిత్యము వుండు నట్టిది!

అయితే దానియేలు చెప్పిన రాజ్యము యేది? దానిని గూర్చి మత్తయి 16:13-19లో చెప్పబడినది. అక్కడ రాజ్యము - సంఘము అను పదములు సరి సమానముగా యేసు ఉపయోగించె ను. ఒకడు రాజ్యములో ప్రవేశించుటకు అదే చేయవలెను. సంఘములో యున్న వారు ఎట్లు రక్షింపబడుదురో, రాజ్యములో యున్నవారు అట్లే రక్షింపబడుదురు. అందువలన రాజ్యము క్రీస్తు రక్తముచే కొనబడిన సంస్థయై యున్నది (అపొ.కా. 20:28). అది క్రీస్తు యొక్క ప్రశస్త శరీరము (ఎఫెసీ 1:22-23), దేవుని యొక్క కుటుంబము ( I తిమో 5:1-2) సరియైన ఫలములు ఫలించు ద్రాక్షతీగయై యున్నది (యోహాను 15:-1-4).

సంఘము రాజ్యమై యున్నందున, దాని కొక ప్రత్యేకమైన రాజు ఉన్నాడు (క్రీస్తు), ప్రత్యేకమైన భూభాగమున్నది (సంఘము-విశ్వవ్యాప్తము), ప్రత్యేక పౌరులున్నారు (క్రైస్తవులు) ప్రత్యేక రాజ్యాంగము (క్రొత్త నిబంధన) యున్నది. రాజ్యము సామాన్యమైనది కాదు, భూసంబంధమైనది కాదు. క్రైస్తవుడైన వాడు సంఘముతో తనకేమీ పనిలేదని చెబితే, రాజ్యము యొక్క ప్రాముఖ్యతను ఎరిగినవాడు కాదు.

**అది క్రీస్తుది గనుక ప్రాముఖ్యమైనది**

రాజ్యము క్రీస్తుకు చెందుతాది (అపో.కా. 20:28). అది దైవికమైన పరలోక రాజ్యము (యోహాను 18:36). అది ఈ లోకములో యున్నదిగాని దాని అధికారమంతయు పరలోకములో యున్నది. అందువలననే క్రైస్తవుని జీవితంలో అది మొట్టమొదటయుండాలి.

నీవెరుగని వాడెవడైన నీవు అనుసరించుటకు కొన్ని నియమముల నిచ్చి యుండిన యెడల, వాటిని బహుశ నీవు మనస్కరించి యుండక పోవచ్చును. నీ పొరుగు వాడు వాటిని యిస్తే వాటి భావం నీకు కొంతయుండవచ్చును. వాటినే నీ భార్య యిస్తే జాగ్రత్తగా ఆలోచిస్తావు. అయితే ప్రభుత్వ ఉద్యోగి గాని, పోలీసు అధికారిని గాని వాటిని యిస్తే, అనుసరించక పోవుట వలన కలుగు పర్యవసానములను బట్టి వాటికి లోబడుదువు. క్రీస్తు యొక్క సంఘములో యున్న వారు అనుసరింప దగిన సూత్రములను ఏ మానవుడు ఇయ్యలేదు. రాజ్యము క్రీస్తుకే చెందును. ఆయన తన పవిత్ర రక్తము వలన మానవుని రక్షించారు. గనుక అతని జీవితంలో ఆయన సంఘమైన రాజ్యము మొదట యుండాలి.


**అది స్థాపించబడిన కారణములను బట్టి ప్రాముఖ్యమైనది:**

నశించకుండా రక్షింపబడి సురక్షితమైన స్థావరములో యుండగోరు వారందరికి దేవుడు సంఘమును సంకల్పించారు (యోహాను 3:5). ఈ లోక పొలములో ఉన్న ఏకైక మంచి విత్తనములు రాజ్య నివాసులు. రాజ్యములో లేనివాడు నిస్సారమైన, నిష్ఫలమైన విత్తనము. వ్యక్తిగత రక్షణను కోరువాని క్షేమార్థము దేవుడు తన రాజ్యమును స్థాపించెను.

రక్షింపబడిన వారు యేసు యొక్క సువార్తను ప్రకటించాలి. అది రక్షణ సువార్త. పాపము నుండి రక్షింపబడిన వాడు స్వార్థపరుడై ఆ రక్షణను తన యొద్దనే ఉంచుకొనరాదు. యేసుకు పనివారు అవసరము (లూకా 10:2). ఆయన శిష్యులు సర్వలోకమునకు సువార్త బోధించాలని ఆయన ఆజ్ఞాపించారు. (మార్కు 16:15).

గాయపరచబడిన వారికి వైద్యశాలగా దేవుడు సంఘమును సంకల్పించారు (యాకోబు 1:27; గలతీ 6:10). సంఘము సాంఘిక పరిచర్యచేయు ఒక సంస్థకాదు. గాని ఆపదలలోయున్నవారికి అది సహాయము చేయును. ఆపదలలో యున్న వారిని చూచియు సహాయము చేయకపోతే అది క్రియలు లేని విశ్వాసమగును (యాకోబు 2:14-18). దేవుని చిత్తమును నెరవేర్చుచు దాని ప్రయోజనమును పూర్ణము చేసిన యెడల దేవుడు ఘనపరచబడును.

సంఘము యొక్క గమ్యమును బట్టి అది ముఖ్యమైనది.



క్రీస్తుమరల వచ్చినప్పుడు ఆయన రాజ్యమును తండ్రియైన దేవుని కప్పగించును. అప్పుడు అంతము వచ్చును అని పౌలు తెలియజేసాడు (I కొరింథీ 15:24). మనము బ్రదికియుండగా రాజు కొరకు పని చేయాలి. ప్రతి క్రైస్తవుడు క్రీస్తువలె "పగలున్నంతవరకు నన్ను పంపిన వాని క్రియలు మనము చేయుచుండవలెను; రాత్రి వచ్చుచున్నది, అప్పుడెవడును పనిచేయలేడు" అని చెప్పగలగాలి (యోహాను 9:4). భూమిపై నున్న ప్రతి వ్యక్తికి ఒక జీవితము, కొన్ని తలాంతులు ఇయ్యబడ్డాయి. ఒకని జీవితం అంతమయ్యేసరికి అతడు పని చేసే టైమ్ ముగియును. గాని పునరుత్థాన దినమొకటి వచ్చును. (యోహాను 5:28-29). అప్పుడు అందరు రాజు యొక్క సింహాసనము యెదుట నిలువ బడుదురు (మత్త 25:31-34).

చివరిగా రాజ్యము తండ్రికి అప్పగించబడినను, రాజ్యములో యున్న వారందరు రక్షింపబడుదురు అని I కొరింథీ 15లో బయలుపరచబడినది. గోధుమల నుండి గురుగులు వేరు చేయబడును. మత్తయి 7:16లో యేసు దీనిని గూర్చి హెచ్చరిక చేసియున్నారు. రాజ్యములో యున్న గురుగులను దూతలు పోగుచేసి నిత్య నరకాగ్నిలో వాటిని కాల్చివేతురు. నీతిమంతులైతే సూర్యుని వలె తేజరిల్లుదురు. రాజ్యము నిశ్చలమైనది, అని నాశనము లేనిది (హెబ్రీ 12:28; దానియేలు 2:44).

రాజ్యము ఏమైయున్నదో, అది ఎవరిదో, ఎందువలన అదియున్నదో, ఎక్కడికి వెళ్ళుచున్నదో గమనించిన తరువాత దానిని మన జీవితంలో మొదట యుంచాలి. రాజ్యము యొక్క రాజే మనలను దానిలోనికి ఆహ్వానించు చున్నందున దానిలో ప్రవేశింపకపోతే అది ఎంతో దౌర్భాగ్యము!

– నీల్ పోల్లార్డ్

# క్రీస్తు సంఘ ఆర్గనైజేషన్ ఎట్లున్నది?
## (What is the Organisation of the Church?)

*- Bob Prichard*



యేసు తన సంఘమును నిర్మింతునని వాగ్దానము చేసారు (మత్తయి 16:18). మరియు తండ్రియైన దేవుడాయనను తన శరీరమైన సంఘముకు శిరస్సుగా నియమించారు. (ఎఫెసీ 1:22-23). సంఘము నకు క్రీస్తు ఏకైక శిరస్సు గనుక, సంఘములపై ఏ మానవునికి అధికారము లేదు. ఏ మానవుడు దానిపై అధికారిగ యుండుటకు అవకాశము లేదు. లేఖ నములలో క్రీస్తు సంఘము అంతా స్థానికంగానే ఆర్గనైజ్ చేయబడినది. స్థానిక సంఘము పై అధికారము చేయుటకు మరియే సంస్థకు మానవునికి బైబిలు అవకాశమిచ్చుట లేదు.

సంఘమును నడిపించుటకు క్రీస్తు మొదట్లో అపొస్తలులు నేర్పరచారు. అపొస్తలులను నడిపించుటకు ఆయన పరిశుద్ధాత్మను పంపించారు (యోహాను 16:13). వారి ద్వారా చేయబడిన అద్భుతములు వారు దేవుని సంబంధు లని ప్రజలకు ధృవపరిచాయి. అపొస్తలు ల తరువాత అపొస్తలులుగా ఎవరు నియ మించ బడలేదు గనుక నేడు అపొస్తలులు ఎవరు లేరు. వారి స్థానమున ఎవరును

నిలబడి చెప్పుటకు అధికారము ఎవరికీ లేదు.

అపొస్తలులు మరణించిన తరువాత ప్రతిస్థానిక సంఘము స్వీయపాలన కలిగి ఒకదానితో నొకటి స్వాతంత్ర్యము కలిగి యున్నది. ప్రతి స్థానిక సంఘము బైబిలు ను మాత్రవే అనుసరిస్తు పెద్దలు, పరిచారకుల పర్యవేక్షణలో నడిపించ బడవలెను. ప్రతి స్థానిక సంఘములోను ఇద్దరు లేక అంతకంటె ఎక్కువ మంది పెద్దలుండవలెను. క్రొత్త నిబంధనలో ఒక స్థానిక సంఘము ఒకే పెద్దచే నడిపించ బడిన మాదిరి యేదీ లేదు (అపొ.కా. 20:17).


పెద్దల పర్యవేక్షణలో సేవచేయు పరిచారకులుందురు. "ఫిలిప్పీ లో క్రీస్తు యేసు నందలి సకల పరిశుద్ధులకును అధ్యక్షులకును పరిచారకుల కును" అని చెబుతు పౌలు వారి కొక పత్రిక వ్రాసాడు (ఫిలిప్పీ 1:1). ప్రతి స్థానిక సంఘము లోను పరిచారకులు కూడ బహుళ సంఖ్యలోనే యుందురు. పరిచారకులను గూర్చి మొదట అపొ.కా. 6:1-6లో మనకు కనబడును.

పెద్దలకు, పరిచారకుల కుండవలసిన నిర్ధిష్టమైన అర్హతలను పౌలు తన పత్రిక లలో తెలియజేసాడు. వాటిని తప్పక పాటించవలెను (I తిమోతి 3:1-9; తీతుI)

ప్రతి స్థానిక సంఘములోను సువార్తి కులుందురు. ముఖ్యముగా వారు సువార్తను చాటింతురు, దేవుని వాక్యము ను బోధింతురు (2 తిమో 4:2). తిమోతి ఒక పెద్ద పాస్టర్ కాదు. అతడొక సువార్తికుడు. అతడు వాక్యమును బోధిస్తూ స్థానిక సంఘములు పెద్దలు పరిచారకుల నేర్పాటు చేసుకొనుటకు సహాయపడ్డాడు.


మొదటి శతాబ్దములోని సంఘముల కు భిన్నముగా నేటి సంఘములు పాలింపబడుటకు కారణం యేమీ లేదు. పెద్దలు సంఘ పనిని పర్యవేక్షిస్తూ, పరిచారకులు పరిచర్య చేస్తూ, సువార్తికు లు వాక్యము ను బోధిస్తూ స్థానిక సంఘాభివృద్ధి కొరకు తోడ్పడాలి. ఇది దేవుని సంఘపాలన పద్ధతి. దీనికి వేరైనది మానవుని పాలన పద్ధతి.

– బాబ్ ప్రిచర్డ్



# సంఘము - రక్షణ
## (The Church and Salvation)

*- Ron Bryant*



మానవుని రక్షణే బైబిలు యొక్క ముఖ్యాంశమై యున్నది. అది ఎందు వలన? "నీవు మనుష్యుని జ్ఞాపకము చేసి కొనుటకు వాడే పాటివాడు?" అనే ప్రశ్న అలనాడెప్పుడో అడుగబడెను (కీర్తన8:4).

ఈ ప్రశ్న నిరంతరము నిలిచియున్న ఒక సవాలు. పరలోక మందున్న దేవుడు మానవుని గూర్చి చింతించుచున్నాడను నది వాస్తవము. అందువలన అతనికి దేవుడు ఒక రక్షకుని, సువార్తను, సంఘ మును అనుగ్రహించి యున్నారు. మానవుల రక్షకుడే యేసుక్రీస్తు.

సువార్త రక్షించుటకు దేవుని శక్తియై యున్నది. దేవుని ప్రణాళికలో అది అత్యంత ప్రాముఖ్యమైనది. సంఘము కూడా ఆయనదే. అది విమోచింపబడిన వారితో సమకూడియున్నది. యేసు తన సంఘమును స్వరక్తమిచ్చి కొన్నారు (అపొ.కా. 20:28).

దేవుని యొక్క నిత్యప్రేమలో, ప్రణాళి

కలో మానవుని రక్షణ స్థిరముగా నిలిచి యున్నది. తదుపరి యేసుక్రీస్తు యొక్క సంఘము కూడా స్థిరముగా ఆయన ప్రేమ, ప్రణాళికలలో స్థిరముగా నిలిచి యున్నది. దేవుని రక్షణ ప్రణాళికలో సంఘము యొక్క ప్రాముఖ్య పాత్రను గూర్చి ఎఫెసీ పత్రికలో తెలియజేయబడి యున్నది.

సంఘము ద్వారా దేవుని యొక్క నానా విధ జ్ఞానము తెలియజేయ బడవలెను.

విమోచింపబడిన సంఘమునకు క్రీస్తు శిరస్సయి యున్నారు.

ఈ రీతిగా దేవుడు, ఆయన సంకల్పము మహిమ పరచబడును (ఎఫెసీ 3:10, 11, 3:21).

క్రీస్తు యొక్క ప్రేమ, క్రీస్తు యొక్క మరణము కూడా సంఘము నిమిత్తమై ఉద్దేశించబడెను (ఎఫెసీ 5:25). విమోచింపబడిన వారందరు ఆ శరీరము లో నీతి మంతులుగా తీర్చ బడుదురు (ఎఫెసీ 2:15). సంఘమే క్రీస్తు యొక్క ఏకైక శరీరము (ఎఫెసీ 4:4-6).

సంఘమును అర్ధము చేసికొనకుండా ఒకడు క్రీస్తు యొక్క గతకాలపనిని, ప్రస్తుత కాలపనిని అర్ధము చేసికొనలేడు. ఏలయనగా సంఘమను శరీరమునకు ఆయనే శిరస్సు. ఆయనే దాని రక్షకుడు (ఎఫెసీ 1:22,23: 5:23)

అయితే చాలామందికి సంఘమును గూర్చిన బైబిలు జ్ఞానము లేదు, అది విచారకరం. సంఘమనగా ప్రజలు, ఒక గుడికాదు. సంఘము ద్వారానే ప్రజలు ఒండొరులతోను దేవునితోను విశ్వాసులు సహవాసము కలిగియుందురు. దానిలో దేవుని ప్రజలు నిరీక్షణ, ప్రేమ, శాంతి ననుభవింతురు. దానిలోనే సువార్త వ్యాప్తికిని, పరిచర్యకును దేవుని సంకల్ప మున్నది. తన ప్రజల ద్వారా తప్ప వేరే విధంగా సువార్త ప్రకటించే ప్లాను దేవునికి లేదు. రక్షింపబడిన వారందరినీ ఆయన దానితో చేర్చును (I కొరి 10:16-17; అపొ.కా. 2:47; 2 కొరి 5:17-21). సంఘము రక్షణ మిళితము చేయబడి యున్నవి. దేవునికి మహిమ తెచ్చుటకే సంఘమున్నది (ఎఫెసీ 3:20,21).

-రాన్ బ్రాయన్ట్

# డినామినేషనల్‌గా యుండుకుండుటకు విజ్ఞప్తి
## (A Plea for Non-Deniminationalism)

*- Carrol Sites*

బైబిలో యున్న సంఘము డినామినేష నల్‌ది కాదు. అది అన్ని డినామినేషనల్‌ది కాదు, అది అంతర్డినామినేషనల్ కాదు. లేదా ఒక పెద్ద దానిలో ముక్క కాదు, దేనియొక్క శాఖ కాదు. బైబిలులోయున్న సంఘమే సంఘము.

క్రీస్తు సంఘమను పదము సరిగా వాడితే అది దేనియొక్క పేరు కాదు. బైబిలులో బయలు పరచబడిన సంఘము సూక్ష్మంగా దేవుని కుటుంబమైయున్నది. ఆయన బిడ్డలందరూ ఆయన కుటుంబములోనే వుంటారు ( I తిమో 3:15). ఒకడు నిజముగా క్రైస్తవుడైతే, అతడు దేవుని కుటుంబ సభ్యుడు.

తిరిగి జన్మించని క్రైస్తవుడెవడు లేడు. తిరిగి జన్మించలేని క్రైస్తవుడంటు ఎవడు లేడు. గనుక తిరిగి జన్మించిన క్రైస్తవుడు అని ప్రత్యేకంగా చెప్పనవసరము లేదు. ఎందువలననగా ఒకడు క్రైస్తవుడు కావాలంటే అతడు నీటిమూలముగను ఆత్మమూలముగను తిరిగి జన్మించాలి (యోహాను 1:13), క్రొత్తగా జన్మించాలి (యోహా 3:3; 3:5).

క్రైస్తవుడను పదము ఒక గుంపు సంబంధ నామము కాదు. క్రీస్తు సంఘ సభ్యుడు క్రైస్తవుడు. అతడు క్రీస్తు శిష్యుడు. క్రైస్తవుడను నామము గూర్చి మనము సిగ్గు పడకూడదు.

దేవుని సంఘము ( I కొరింథీ 1:2), పరలోక రాజ్యము (మత్త 16:19), జ్యేష్టుల సంఘము (హెబ్రీ 12:28) క్రీస్తు సంఘము (రోమా 16:16), దేవుని సంఘము (అపొ.కా. 20:28) దేవుని ఆలయము (I కొరి 3:16) ఈ పదము లన్నియు క్రీస్తు శరీరమైన సంఘమును గూర్చి వాడబడినవి.

బైబిలును మాత్రమే అనుసరించిన యెడల యేసు యోహాను 17:20-21లో ఐక్యతను గూర్చి చేసిన ప్రార్థన నెర వేరును. దానిని గూర్చియే పౌలు ఎఫెసీ 4:1-6లో వ్రాసాడు. సంఘమును గూర్చిన ప్లాను క్రొత్త నిబంధనయై యున్నది. బైబిలును సరిగ అనుసరిస్తే అది మతశాఖలది కాని క్రైస్తవ్యమునకు నడుపును. మతశాఖలది కాని సంఘము నకు నడుపును. ప్రపంచమందున్న ప్రజ లందరికి ఇదియే మా విజ్ఞాపన.

-కెరొల్ సైట్స్

# ద్రాక్షావల్లి మరియు తీగెలు
## (The Vine and Branches)

*- O.P. Baird*



యేసు ఇట్లు చెప్పెను: " నేను నిజమైన ద్రాక్షావల్లిని నా తండ్రి వ్యవసాయకుడు. నాలో ఫలింపని ప్రతి తీగెను ఆయన తీసిపారవేయును. ఫలించు ప్రతితీగె మరి ఎక్కువగా ఫలింపవలెనని దానిలోని పనికి రాని తీగెలను తీసివేయును. నేను మీతో చెప్పిన మాటను బట్టి మీరిప్పుడు పవిత్రులై యున్నారు. నా యందు నిలిచి యుండుడి, మీ యందు నేనును నిలిచి యుందును. తీగె ద్రాక్షావల్లిలో నిలిచి యుంటేనే గాని తనంతట తానే యేలాగు ఫలింపదో, అలాగే నాయందు నిలిచి యుంటేనేగా మీరు ఫలింపరు. ద్రాక్షా వల్లిని నేను, తీగెలు మీరు, ఎవడు నా యందు నిలిచియుండునో, నేను ఎవని యందు నిలిచియుందునో వాడు బహుగా ఫలించును, నాకు వేరుగా ఉండి మీరేమియు చేయలేరు. ఎవడైనను నా యందు నిలిచియుండని యెడల వాడు తీగవలె బయట పారవేయబడి యెండి పోవును; మనుష్యులు అట్టి వాటిని పోగు చేసి అగ్నిలో పారవేతురు, అవి కాలిపోవు ను. నాయందు మీరును, మీ యందు

నా మాటలను నిలిచి యుండిన యెడల మీకేది యిష్టమో అడుగుడి. అది మీ కను గ్రహింపబడును. మీరు బహుగా ఫలించుట వలన నా తండ్రి మహిమ పరచబడును; ఇందువలన మీరు నా శిష్యులగుదురు" (యోహాను 14:1-8).

పై లేఖనభాగములో యేసు ప్రభువు వాడిన ఉదాహరణ పాత నిబంధనలో మనకు కనబడు అనేక ఉదాహరణలుగా యున్నది. దేవుని ప్రజలు ఐగుప్తులో నుండి తీసికొని వచ్చి కానానుదేశములో నాటబడిన ద్రాక్షవల్లిగా పోల్చబడిరి (కీర్త 80:8-11). "ఇశ్రాయేలు వంశము సైన్యముల కధిపతియగు యెహోవా ద్రాక్షతోట. యూదా మనుష్యులు ఆయన కిష్టమైన వనము" అని యెషయా 5:7లో చెప్ప బడినది, ఇదే రకమైన వర్ణన యిర్మియాలోను, యెహెజ్కేలులోను కూడ మనకు కనబడును. ఆ ద్రాక్షవనములో ఫలముల కొరకు దేవుడు వెదికెను. గాని ప్రజలు నిష్ఫలులైరి, అవిధేయులైరి.

"శ్రేష్ఠమైన ద్రాక్షావల్లి వంటి దానిగా నేను నిన్ను నాటితిని; కేవలము నిక్కమైన విత్తనము వలని చెట్టువంటి దానిగా నేను నిన్ను నాటితిని; నాకు జాతిహీనపు ద్రాక్షావల్లి వలె నీవెట్లు భ్రష్టసంతాన మైతివి?" యని ఇశ్రాయేలు నుద్దేశించి దేవుడు పలికెను (యిర్మియా 2:21). ఫలములు ఫలించుటే ద్రాక్షావల్లి యొక్క పని. అది ఫలించని యెడల నరికి వేయబడి అగ్నిలో పారవేయబడును. యెహెజ్కేలు 15:1-8లో కనబడు తలంపు యిదే.

పాత నిబంధన దేవుని ప్రజలే ద్రాక్షావల్లి. క్రీస్తు వాక్యమైన దేవుడై యుండెను (యోహాను 1:1). ఆయన దేవుడు గనుక ద్రాక్షావల్లి యజమాని ఆయనే. ఆయన శరీరము దాల్చిన తరువాత (యోహాను 1:14), "నేను నిజమైన ద్రాక్షావల్లిని, నా తండ్రి వ్యవసాయకుడు" అని చెప్పెను. నేను ద్రాక్షావల్లిని తీగెలు మీరు అనికూడ ఆయన చెప్పెను. క్రైస్తవులు క్రీస్తునందున్న వారు గనుక ద్రాక్షావల్లి నందున్న వారు (గలతీ 3:26; రోమా 6:3-4).

తీగెలకు జీవము ద్రాక్షావల్లి నుండి కలుగును. ఫలములు ఫలించాలంటే తీగె ద్రాక్షావల్లిలో యుండాలి. దేవుని మహిమార్థమై మనము ఫలములు ఫలించాలంటే మనము క్రీస్తునందు ండాలి. ఆయనలో నిలిచి యుండాలి. అందుకే "ఎవడు నాయందు నిలిచి యుండునో నేనెవని యందు నిలిచి యుండునో వాడు బహుగా ఫలించును; నాకు వేరుగా యుండి మీరేమియు చేయలేరు. ఎవడైనను నా యందు నిలిచియుండని యెడల వాడు తీగవలె బయట పారవేయబడి యెండిపోవును; మనుష్యులు అట్టి వాటిని పోగుచేసి అగ్నిలో పారవేతురు, అవి కాలిపోవును" అని యేసు చెప్పెను (యోహాను 15:5-6).

ద్రాక్షావల్లిలో తీగెలు ఫలించాలి. అది సహజసిద్ధము. క్రీస్తునందున్నవారు క్రొత్త జన్మనొందిన వారు. వారిది మార్చబడిన తత్వము. గత జీవితము నుండి వారు మార్పునొందిన వారు. "కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్త వాయెను" (2 కొరింథీ 5:17). క్రైస్తవులు దేవ స్వభావములో పాలివారు కావలెను (2 పేతురు 1:4).

ఆయన అజ్ఞాపించిన వాటన్నిటికి విధేయత చూపుఫలములను దేవుడు మననుండి కోరుచున్నారు. యిది అనేక లేఖనాలలో చూపబడినది. "అయితే ఆత్మ ఫలమేమనగా ప్రేమ, సంతోషము సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము సాత్వికము, ఆశానిగ్రహము" (గలతీ 5:22-23). పౌలు కొలస్సయులకు ఇట్లు వ్రాసాడు. "వేమును మీ నిమిత్తము ప్రార్థన చేయుట మానక....మీరు ప్రతి సత్కార్యములో సఫలులగుచు, దేవుని విషయమైన జ్ఞానము నందు అభివృద్ధి పొందుచు అన్ని విషయములలోను ప్రభువును సంతోషపెట్టునట్లు ఆయనకు తగినట్లుగా నడుచుకొనవలెనని... దేవుని బతిమాలు చున్నాము" (కొలస్స 1: 9-10)

సువార్త ప్రకటన ద్వారా ఆత్మలను సంపాదించుట చాలా ప్రాముఖ్యమైన ఫలమై యున్నది. రోమాలోని క్రైస్తవులకు పౌలు ఇట్లు వ్రాసాడు: "సహోదరులారా, నేను ఇతరులైన అన్యజనులలో ఫలము పొందినట్లు మీలో కూడా ఫలమేదైనను పొందవలెనని అనేక పర్యాయములు మీ యొద్దకు రానుద్దేశించితిని" (రోమా 1:13). పౌలు మంచి ఫలములు ఫలించిన ద్రాక్షతీగె. అతడు సువార్త ప్రకటించుచు మంచి ఫలములు సాధించెను. అట్లే ప్రతి క్రైస్తవుడు దేవుని వాక్య జ్ఞానము నందు వృద్ధి పొందుచు యితరులను క్రీస్తు కొరకు సంపాదిస్తూ ఫలించవలెను.

-ఒ.పి. బైర్డ్



# ఆరాధనను గూర్చి మరికొన్ని తలంపులు
## (Further Thoughts On Worship)



యేసు తన శరీర రక్తములను గూర్చి ఇట్లు చెప్పారు: " యేసు ఒక రొట్టె పట్టుకొని దాని నాశీర్వదించి, విరిచి తన శిష్యుల కిచ్చి మీరు తీసికొని తినుడి; ఇది నా శరీరమని చెప్పెను. మరియు ఆయన గిన్నె పట్టుకొని కృతజ్ఞతాస్తుతులు చెల్లించి వారికిచ్చి-దీనిలోనిది మీరందరు త్రాగుడి. ఇది నా రక్తము. అనగా పాపక్షమాపణ నిమిత్తము అనేకుల కొరకు చిందింపబడుచున్న నిబంధన రక్తము. నా తండ్రి రాజ్యములో మీతో కూడా నేను ఈ ద్రాక్షారసము క్రొత్తదిగా త్రాగు దినము వరకు ఇకను దాని త్రాగనని మీతో చెప్పుచున్నాననెను" (మత్తయి 26:26-29).

క్రొత్త నిబంధన ఇట్లు చెప్పుచున్నది: " ఆదివారమున మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు పౌలు మరునాడు వెళ్ళనై యుండి వారితో ప్రసంగించుచు అర్ధరాత్రి వరకు విస్తరించి మాటలాడు చుండెను" (అపో.కా. 20:7).

ప్రభురాత్రి భోజనమును గూర్చి పౌలు కొరింథీయులకు ఇట్లు వ్రాసాడు: "మీరు ఈ రొట్టెను తిని యీ పాత్రలోనిది త్రాగునప్పుడల్లా ప్రభువు వచ్చువరకు ఆయన మరణమును ప్రచురించుదురు" ( I కొరింథీ 11:26).

పరిశుద్ధాత్మ ద్వారా ఎఫెసులోని సంఘమునకు పౌలు ఇట్లు చెప్పాడు: "ఒకని నొకడు కీర్తనలతోను సంగీతములతోను ఆత్మ సంబంధమైన పాటలతోను హెచ్చరించుచు మీ హృదయములలో ప్రభువును గూర్చి పాడుచు కీర్తించుడి" (ఎఫెసీ 5:19).

" కాబట్టి మీరీలాగున ప్రార్థన చేయుడి" యని యేసు చెప్పెను (మత్తయి 6:9). ఆదిమ సంఘము "అపొస్తలుల బోధయందును, సహవాసమందును, రొట్టె విరుచుట యందును ప్రార్థన చేయుటయందును ఎడతెగక యుండిరి" (అపొ.కా. 2:42).


పరిశుద్ధాత్మావేశము వలన కొలస్సయ లోని క్రీస్తు సంఘమునకు పౌలు ఇట్లు వ్రాసాడు: " ఈ పత్రిక మీరు చదివించు కొనిన తరువాత లవొదికయ వారి సంఘము లోను చదివించుడి; లవొది కయకు వ్రాసి పంపిన పత్రికను మీరును చదివించుకొనుడి" (కొలస్స 4:16).

కొరింథులోని క్రీస్తు సంఘముకు ఇట్లు చెప్పబడినది. "నేను వచ్చినప్పుడు చందా పోగుచేయకుండ ప్రతి ఆది వారమున మీలో ప్రతి వాడును తాను వర్ధిల్లిన కొలది తన యొద్ద కొంత సొమ్ము నిలువ చేయవలెను" (I కొరింథీ 16:2).

"కొందరు మానుకొనుచున్నట్లుగా సమాజముగా కూడుట మానక ఒకని నొకడు హెచ్చరించుచు ఆ దినము సమీపించుట మీరు చూచిన కొలది మరి యెక్కువగా ఆలాగు చేయుచు, ప్రేమ చూపుటకును సత్కార్యములు చేయుటకును ఒకనికొకడు పురికొల్ప వలెనని" క్రైస్తవులు హెచ్చరింపబడిరి (హెబ్రీ 10:25)


"ప్రభువు దినమందు నేను ఆత్మ వశుడనై యుంటిని" యని యోహాను వ్రాసెను (ప్రకటన 1:10).

ఈ రీతిగ క్రొత్త నిబంధన బోధించు ప్రకారము దేవుని ప్రభువు దినము నందు మనము ఆరాధింప బద్ధులమై యున్నాము.



# ప్రతి ఆదివారమున నీవు ప్రభురాత్రి భోజనము నాచరింతువా?
# (Do you observe the Lord's Supper every Sunday?)


*- Jane McHorter*



ప్రతి ఆదివారం ప్రభురాత్రి భోజనము నాచరించుటను గూర్చి కొందరు గజిబిజి అవుతారు. అది సామాన్యమైపోదా? క్రీస్తు గురువారం రాత్రి దాని నాచరించారు కదా? యని మరికొందరు అడుగుదురు.

నిజమే యేసు ప్రభువు మరణించక ముందు గురువారం రాత్రి ఆ విందును స్థాపించారు (మత్తయి 26:17-29; మార్కు 14:12-25; లూకా 22:7-20). లూకా వ్రాసిన దానిని బట్టియు పౌలు I కొరింథీ 11: 23-25లో చెప్పిన దానిని బట్టియు అది ఒక జ్ఞాపకార్థ చిహ్నమై యున్నది. "నన్ను జ్ఞాపకము చేసికొనుటకై" దీనిని చేయుడని ప్రభువు చెప్పారు. అందున్న రొట్టె నలుగ గొట్ట బడిన క్రీస్తు శరీరమునకు గురుతు గాను, ద్రాక్షా రసము ఆయన చిందించిన రక్తమునకు గురుతుగాను ఇయ్యబడినవి.

దీనిని నాచరించుటకు క్రొత్త నిబంధన క్రైస్తవులు ఏరోజున కూడుకున్నారో గమనించుము. అది క్రీస్తు యొక్క మరణ, సమాధి, పునరుత్థాన




ములను జ్ఞప్తికి తెచ్చునది గనుక క్రీస్తు సమాధిని జయించి తిరిగిలేచిన దినమున ఆదిమ శిష్యులు దాని నాచరించుటకు కూడుకునే వారు. త్రోయలో యున్న క్రీస్తు సంఘము వార ములో మొదటి దినమున (ఆదివారమున) రొట్టె విరుచుటకు కూడు కొనిరి. " ఆదివార మున మేము రొట్టె విరుచుటకు కూడి యుండగా...." (అపో.కా. 20:7).

వారములో మొదటి దినము యేది? వారములో ఎన్ని దినములున్నవి? మీరు కాలమును ఎట్లు లెక్కపెట్టినా, వారములో మొదటిదినము ఎప్పుడువస్తే అప్పుడే ప్రభురాత్రి భోజనము నాచరించాలి. కొరింథులోని క్రీస్తు సంఘమువారు కూడుకొనినప్పుడు ప్రభురాత్రి భోజనము నాచరించిరి ( I కొరింథీ 11:20-29). వారు ఆదివారమున కూడుకునే అలవాటు కలిగినవారు (Iకొరింథీ 16:12).

రొట్టె విరుచుట తరుచు జరుగుచున్న పని (అపో.కా. 2:42). " వారు అపొస్తలుల బోధయందును, సహవాసమందును, రొట్టె విరుచుట యందును ఎడతెగక యుండిరి"

మన ఆరాధనలో లేఖనముల అధికారము, ఆదిమ క్రైస్తవుల ఉదాహరణ యొక్క భావము యేమీ లేకపోతే, వారములో ఏరోజైనా మొదటి రోజుతో సమానమే. క్రొత్త నిబంధన క్రైస్తవ్యమును అనుసరించుటకు ప్రయత్న ము చేయు వారికి ప్రభురాత్రి భోజనము నాచరించుటకు దైవానుమతి బడసిన సమయం ఒకే ఒక్కటి యున్నది. అది ఆదివారముననే!

–జేన్ మెక్‌హోర్టర్

# ప్రార్థన
## (Prayer)

*- B.S.A. Suvartha*



**1. ప్రార్థన చేయుట అనగా నేమి?**

ప్రార్థన చేయుట అనగా మన అవసర తలను దేవుని అడుగుట. మన విన్నపములను దేవునికి విన్నవించు కొనుట. విజ్ఞాపన చేయుట దేవునితో మాట్లాడుట, దేవుని వేడుకొనుట.

**2. ప్రార్థనచేయుట ఎప్పుడు ప్రారంభ మయినది?**

ఆది 4:26 "ఆదాము కుమారుడైన షేతునకు కుమారుడు పుట్టెను. అతనికి ఏనోషు అని పేరు పెట్టెను. అప్పుడు యెహోవా నామమున ప్రార్థన చేయుట ఆరంభమయ్యెను".

**3. ప్రార్థన ఎందుకు చేయాలి?**

(a) దేవుడు ఆజ్ఞాపించారు గనుక ప్రార్థనలు చేయాలి:-

యిర్మియా 33:3 "నాకు మొఱ్ఱ పెట్టుము నీకు ఉత్తరమిచ్చెదను, నీవు గ్రహింపలేని నిగూఢమైన సంగతులను తెలియజెప్పెదను". మత్తయి 7:7 "అడుగుడి మీకియ్యబడును. వెదకుడి మీకు దొరకును తట్టుడి మీకు తీయబడును."

యోహాను 17:7 నా యందు మీరు ను మీ యందు నా మాటలును నిలచి యుండిన ఎడల మీకేది ఇష్టమో అడుగుడి అది మీకు అనుగ్రహింప బడును".

(b) నెమ్మదిగాను సుఖముగాను

బ్రతుకవలెనంటే ప్రార్థన చేయాలి:-

I తిమోతి 2:1-3. మనము సంపూర్ణ భక్తియు మాన్యత కల్గి నెమ్మది గాను సుఖముగాను బ్రతుకునిమిత్తము అన్నిటి కంటే ముఖ్యముగా మనుష్యు లందరి కొరకును రాజుల కొరకును అధికారులందరి కొరకును విజ్ఞాపన ములను ప్రార్థనలును యాచనలును, కృతజ్ఞతాస్తుతులును చేయవలెనని హెచ్చరించుచున్నాను. ఇది మంచిదియు దేవుని దృష్టికి అనుకూలమునై యున్నది."

(c) శోధనలో ప్రవేశించకుండునట్లు ప్రార్థన చేయాలి.

మత్తయి 26:41, మార్కు 14:38 "మీరు శోధనలో ప్రవేశించకుండునట్లు మెలకువగా యుండి ప్రార్థన చేయుడి" అని యేసు ప్రభువు పేతురు యోహాను లతో చెప్పెను.

(d) వాక్యమును ధైర్యముగా ప్రక టించుట కొరకు ప్రార్థించాలి.

అపొ.కా 4:30, 31 "నీ దాసులు బహుధైర్యముగా నీ వాక్యమును బోధించు నట్లు అనుగ్రహించుము. వారు ప్రార్థన చేయగానే వారు కూడియున్న చోటు కంపించెను. అప్పుడు వారందరు పరిశుద్ధాత్మతో నిండినవారై బహు ధైర్యముగా బోధించిరి".

మత్తయి 9:38 కోతకు పనివారిని పంపుమని కోత యజమానుని వేడు కొనుడని యేసు శిష్యులతో చెప్పెను."

4. ప్రార్థన ఏలాగు చెయ్యాలి?

(i) ఒంటరిగా ఏకాంతముగా ప్రార్థన చేయాలి.

మత్తయి 6:5-7 "నీవు ప్రార్థన చేయునప్పుడు నీ గదిలోనికి వెళ్ళి తలుపు వేసికొని రహస్యమందున్న నీ తండ్రికి ప్రార్థన చేయుము. అప్పుడు రహస్యమందు చూచు నీ తండ్రి నీకు ప్రతిఫలమిచ్చును.

మత్తయి 14:23. "ఆయన జనసమూహమును పంపివేసి ప్రార్థన చేయుటకు ఏకాంతముగా కొండ ఎక్కి పోయి సాయంకాలమైనప్పుడు ఒంటరిగా ఉండెను". లూకా 6:12" ఆ దినముల యందు ఆయన ప్రార్థన చేయుటకు కొండకు వెళ్ళి దేవుని ప్రార్థించుట యందు రాత్రి గడిపెను."

(ii) కుటుంబముగా ప్రార్థన చేయాలి:-

యోబు 1:5 వారివారి విందు దినములు పూర్తికాగాయోబు తన కుమారులు పాపముచేసి తను హృదయ ములలో దేవుని దూషించి రేమోయని వారిని పిలువనంపించి వారిని పవిత్ర పరచి అరుణోదయమున లేచి వారిలో ఒక్కొక్కరి నిమిత్తమై దహన బలి అర్పించు చూ వచ్చెను. యోబు నిత్యము అలాగు చేయుచుండెను". యెహోషువా 24:15

" నేనును నా ఇంటివారును యెహోవాను సేవించెదము". అపో 10:2. "కొర్నేలి తన ఇంటి వారందరితో కూడా ప్రార్ధన చేయువాడు."

(iii) సంఘముగా ప్రార్ధన చేయాలి:

అపో 2:42 "వీరు (సంఘము) అపొస్తులుల బోధయందును సహవాస మందును రొట్టె విరుచుట యందును ప్రార్ధన చేయుట యందును ఎడతెగక యుండిరి. అపో. 12:5 "పేతురు చెరసాలతో ఉంచబడెను సంఘమైతే అతని కొరకు ప్రార్ధన చేయుచుండెను."

(iv) ఆసక్తితో అనగా పట్టుదలతో ప్రార్ధన చేయాలి:-

యాకోబు 5:17" ఏలియా వర్షింప కుండునట్లు ఆసక్తితో ప్రార్ధన చేయగా 3 1/2 సం॥లు భూమిమీద వర్షింపలేదు.

I రాజు 18:37 ఏలియా ఆసక్తితో ప్రార్థించగా పై నుండి అగ్నివచ్చి బలి పీఠముపైనున్న దహన బలిని దహించెను. అపో 12:5 "సంఘము అత్యాసక్తితో ప్రార్ధన చేయగా పేతురు చెరసాల నుండి విడిపించబడ్డాడు.

(v) విసుగక ప్రార్ధన చేయాలి:-

లూకా 18:1 "వారు విసుగక ప్రార్ధన చేయుచుండవలె ననుటకు ఆయన వారితో ఈ ఉపమానము చెప్పెను"

లూకా 18:7 దేవుడు తాను ఏర్పరచు కొనినవారు దివారాత్రులు తన్నుగూర్చి మొఱ్ఱ పెట్టుకొను చుండగా వారికి న్యాయము తీర్చడా?"

(vi) ఎడతెగక ప్రార్ధన చేయాలి:-

I థెస్స 5:15,16 ఎడతెగక ప్రార్ధన చేయుడి. ప్రతి విషయములోను కృతజ్ఞతా స్తుతులు చెల్లించుడి. ఈలాగు చేయుట క్రీస్తునందు మీ విషయములో దేవుని చిత్తము"

అపో. 2:42 ఆదిమ సంఘము ప్రార్ధన చేయుటయందు ఎడతెగక యుండిరి.

(vii) విజ్ఞాపన ప్రార్ధన చేయాలి:-

ఎఫెసీ 6:18 ఆత్మవలన ప్రతి సమయమందును ప్రతి విధమైన ప్రార్ధన విజ్ఞాపనము చేయుచు ఆవిషయమై సమస్త పరిశుద్ధుల నిమిత్తమును పూర్ణమైన పట్టుదలతో విజ్ఞాపనము చేయుచు మెలకువగా ఉండుడి". పిలిప్పీ. 4:6,7 " దేనిని గూర్చియు చింతపడకుడి గాని ప్రతి విషయములోను ప్రార్ధన విజ్ఞాపనముల చేత కృతజ్ఞతా పూర్వక ముగా దేవునికి తెలియజేయుడి."

(viii) సందేహించకుండా విశ్వా సముతో ప్రార్ధన చేయాలి:-

యాకోబు 1:6 " అయితే అతడే మాత్రమును సందేహింపక విశ్వాసముతో అడుగవలెను. సందేహించువాడు గాలిచేత రేపబడి ఎగిరరిపడు సముద్ర తరంగమును పోలియుండును."

(ix) ఆయన చిత్తానుసారముగా అడగాలి:-

I యోహాను 5:14 ఆయన చిత్తానుసారముగా మనమేది అడిగినను ఆయన మన మనవిని ఆలకించును.

కొలస్సీ 4:12 " ప్రతి విషయము లోను దేవుని చిత్తమును గూర్చి సంపూర్ణ జ్ఞానము గలవారునై నిలకడగా యుండవలెనని అతడెల్లప్పుడును (ఎఫ్రా) మీ కొరకు తన ప్రార్థనలో పోరాడుచున్నాడు"

(x) వినయముగా ప్రార్థించాలి తగ్గింపు కలిగి ప్రార్థించాలి:-

లూకా 18:10-14 సుంకరి రొమ్ము కొట్టుకొనుచు దేవాపాపినైన నన్ను కరుణించుము అని ప్రార్థించాడు.

దానియేలు 9:20 "దానియేలు నా పాపమును నా జనము యొక్క పాపమును ఒప్పుకొని ప్రార్థించు చుంటిని"

**5. ఎన్ని సార్లు ఎప్పుడు ప్రార్థన చేయాలి?**

(a) దానియేలు 6:10 దానియేలు రోజుకు ముమ్మారు ప్రార్థన చేసెను.

(b) దావీదు ప్రార్థన

కీర్తన 119:164" దినమునకు ఏడుమార్లు నేను నిన్ను స్తుతించుచున్నాను (అనగా ప్రతి 3 గం॥ల వ్యవధిలో).

కీర్తన 119:147 "తెల్లవారక మునుపే మొరపెట్టితిని"

కీర్తన 5:3 "ఉదయమున నా ప్రార్థన సిద్ధము చేసి కాచియుందును"

కీర్తన 55:17 "సాయంకాలమున, ఉదయమున మధ్యాహ్నమున నేను ధ్యానించుచు మొఱ్ఱపెట్టుదును".

కీర్తన 119:62 "న్యాయమైన నీ విధులను బట్టి నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుటకు అర్ధరాత్రివేళ నేను మేల్కొను వాడను".

కీర్తన 86:3 ప్రభువా దినమెల్లా నీకు మొఱ్ఱపెట్టుచున్నాను నన్ను కరుణించు ము. కీర్తన 18:6 నాశ్రమలలో యెహోవాకు మొరపెట్టితిని. నా దేవునికి ప్రార్థన చేసితిని. ఆయన తన ఆలయము లో ఆలకించి నా ప్రార్థన నంగీకరించెను."

**6. ఎవరి కొరకు ప్రార్థనచేయాలి:-**

(1) వ్యక్తిగత ఆత్మీయ ఎదుగుదల

II కొరింథీ 4:16 "బాహ్య పురుషుడు కృషించుచున్నను అంతరంగ పురుషుడు నూతన పరచబడునులాగున".

(2) కుటుంబము కొరకు, పిల్లల కొరకు, భార్యభర్తల కొరకు, తల్లిదండ్రుల కొరకు, హన్నా సమూయేలును దేవుని భయక్తులలో పెంచింది. యోకెబెదు -మోషేను దైవభక్తిలో పెంచినది.

(3) రాజుల కొరకు అధికారుల

కొరకు, ప్రభుత్వము కొరకు దేశము కొరకు.

(4) సంఘాభివృద్ధి కొరకు, దేవుని సేవకుల కొరకు

(5) మత్తయి 5:44 'మీ శత్రువులను ప్రేమించుడి. మిమ్మును హింసించు వారి కొరకు ప్రార్థనచేయుడి".

(6) అనారోగ్యముగా యున్న వారి కొరకు (యాకోబు 5:14)

(7) మార్కు 11:25 "విరోధమేమైన ఉన్నప్పుడు ప్రార్థన చేయునపుడెల్ల క్షమించుడి"

7. దేవుడు ఎవరి ప్రార్థన వింటాడు:

(1) నీతిమంతుల ప్రార్థన : I పేతురు 3:12 ప్రభువు కన్నులు నీతిమంతుల మీదను ఆయన చెవులు వారి ప్రార్థనల వైపున ఉన్నవి".

(2) ఆయన చిత్తానుసారముగా చేయు ప్రార్థన :- I యోహాను 5:14 ఆయనను బట్టి మనకు కలుగు ధైర్యమేదనగా ఆయన చిత్తానుసారముగా మనమేది అడిగినను ఆయన మనవి ఆలకించుననునదియే".

(3) I యోహాను 3:22 మన మాయను ఆజ్ఞలను గైకొనుచు ఆయన దృష్టికి ఇష్టమైనవి చేయుచున్నాము గనుక మనమేది అడిగినను ఆయన వలన మనకు దొరుకును.

(4) కీర్తన 145:18 "తనకు మొఱ్ఱపెట్టువారందరికి తనకు నిజముగా మొఱ్ఱపెట్టువారందరికి యెహోవా సమీపము గా నున్నాడు."

8. ప్రార్థన చేయకపోతే నష్టమేమిటి?

(b) I సమూ 12:22, 23 "ప్రార్థన చేయుట మానుటవలన యెహోవాకు విరోధముగా పాపము చేసిన వాడ నగుదును."

9. సంఘము చేయవలసిన ప్రార్థన : ప్రభువు రాకడకొరకై సిద్ధపడిన సంఘము చివరిగా చేయు ప్రార్థన ఏమనగా (ప్రకటన 22:20) "ప్రభువైన యేసూ రమ్ము"


ప్రతీదినము, ప్రతీ సమయమందును దేవునికి ప్రార్థన చేయుటయందు ఎదుగుదము.

– బి.ఎస్.ఎ. సువార్త



# దేవుడతని మొత్తెను
## (God Struck Him)

*- Loy Mitchell*



“ వారు నాకోను కళ్లము దగ్గరకు వచ్చినప్పుడు ఎడ్లకు కాలు జారినందున ఉజ్జా చేయిచాపి దేవుని మందసమును పట్టుకొనగా యెహోవా కోపము ఉజ్జా మీద రగులుకొనెను. అతడు చేసిన తప్పును బట్టి దేవుడు ఆక్షణమందే అతని మొత్తగా అతడు అక్కడనే దేవుని మందసము నొద్దపడి చనిపోయెను” (2 సమూయేలు 6:6-7)

దేవుని మందసమును ఫిలిష్తీయులు పట్టుకొని యుండిరి. మందసమును ఆ దేశములో వారు ఎక్కడికి కొని పోయినను, అక్కడ వారికి శ్రమ సంభవించెను. చివరిగా ఆ మందసమును ఒక క్రొత్త బండి మీద ఎక్కించి దాని స్థానమునకు తిరిగి పంపించుటకు ఫిలిష్తీయులు నిశ్చయించుకొనిరి. బెత్షెమేషు వారు యెహోవా మందసమును తెరచి చూచినందున దేవుడు వారిని హతము చేసెను (I సమూ 6:19). దేవుడు తన పరిశుద్ధ పరికరములను గూర్చి ఖండితముగా హెచ్చరికలనిచ్చెను. అట్టి వాటిని చూచుటకుగాని, ముట్టుకొనుట గాని లేవీయులు సయితము చేయకూడదు (సంఖ్యా 4:15,20).

అబీనాదాబు యింటిలో యున్న దేవుని మందసమును ఇప్పుడు దావీదు యెరూషలేముకు రప్పించాలను కొన్నాడు. అందు వలన వారు నిబంధన మందసమును ఒక క్రొత్త బండిమీద ఎక్కించగా అబీనాదాబు యొక్క కుమారు లగు ఉజ్జాయును అహ్యోయును ఆ క్రొత్త బండిని తోలిరి. వారు నాకోను కళ్లము దగ్గరకు వచ్చినప్పుడు ఎడ్లకాలు జారినందున

ఉజ్జాచేయిచాపి దేవుని మందసమును ముట్టు కొనెను. అతని ఆలోచన మంచిదేనా? తప్పకుండా మంచిదే! గాని పరిశుద్ధమైన దానిని అతడు ముట్టు కొన్నాడు. దేవునికి అవిధేయత చూపాడు. మరణము చేత అతడు శిక్షింపబడ్డాడు.

దేవుని మందసము ఒక చోట నుండి ఇంకొక చోటకు ఎట్లుమార్చాలో ఇశ్రాయే లీయులు దేవుని హెచ్చరికలను మరిచారు. దానిని వారు మోత కర్రల మీత మోయువలెను (నిర్గమ 25:12-15; 37;1-5). ఫిలిష్తీయులు మందసమును క్రొత్త బండిమీద ఎక్కించి పంపించినట్లు బహుశ వారును తలంచి యుండ వచ్చును. లేదా ఈ విషయములో దేవుని హెచ్చరికలు అంత ప్రాముఖ్యము కాదే మోనని తలంచి యుండవచ్చును. తత్ఫలి తముగా మరణము సంభవించినది. అవును, ఉజ్జా తప్పు చేశాడు, అలాగే ఇశ్రాయేలీ యులును తప్పు చేసారు. యెహోవా ఉజ్జాకు ప్రాణోప ద్రవము కలుగజేయగా దావీదు వ్యాకుల పడెను (8వ).

అప్పుడు మందసము ఓబెదెదోము యింట ఉంచబడెను. యెహోవా ఓబెదె దోమును అతని యింటివారిని ఆశీర్వదిం చుచున్నాడని దావీదు వినెను. గనుక ఈసారి దేవుడు చెప్పినట్లే లేవీయులచేత మోయించుకొని అది తీసికొనిపోబడెను (I దినవృ 15:13-16). దేవుని మంద సము సంతోషముతో యెరూషలేముకు కొని తేబడెను. దావీదును, జనులును దేవునికి స్తుతి చెల్లించుచు ఆయన యందు ఆనందించిరి.

దీనిలో మనం నేర్చుకొనదగు పాఠములున్నాయా?

1. దేవుని హెచ్చరికలను నిర్లక్ష్యము చేస్తే మరణము సంభవిస్తాది.

2. మానవులు పాపము చేస్తే దేవుడు శిక్షిస్తారు.

3. దేవుడు చెప్పింది, చేసేది మనకు ఇష్టం లేకపోయినను దేవుడే ఎల్లవేళలా రైటు.


4. దేవుని ప్రజలు దేవుని షరతులను నిర్లక్ష్యము చేసినను, మారుమనస్సు పొంది ఆయన చెప్పినట్లు చేస్తే సంతోషము కలుగును.

అదే రీతిగా మన ఆరాధన విషయంలో దేవుని హెచ్చరికలను బట్టి నడుచుకొందము. ఆయన చెప్పిన రీతిగా ఆరాధించక పోతే దేవునికి మనం అవఘనత కలుగ జేయుదుము. మానవు ని మార్గము దేవునిని ఎప్పుడూ సంతోష పెట్టదు. మనం ఆయనచే సృజింపబడిన వారము గనుక ఆయన చెప్పినట్లే ఆయనను మనం సేవించాలి. అట్లు చేయకపోతే నాశనము, మరణము సంభవించును.

– లోయ్ మిట్చల్

# మర్త్యమైనది అమర్త్యతను ధరించుకొనును
## (The Mortal will put on Immortality)

*- James W.Farris*




ఈ జీవితానంతరము మన ఆత్మ రెండు నిత్య స్థావరములలో ఏదో ఒక దానిలో యుండునని బైబిలు బోధించు చున్నది. "పునరుత్థానమును జీవమును నేనే, నాయందు విశ్వాస ముంచువాడు చనిపోయినను మరల బ్రదుకును" అని యేసు ప్రభువు చెప్పారు (యోహాను 11:25). "మృతుల పునరుత్థానము లేనియెడల క్రీస్తు కూడ లేపబడి యుండ లేదు... క్రీస్తు లేపబడని యెడల మీ విశ్వాసము వ్యర్థమే, మీరింకను మీ పాపములలోనే యున్నారు" అని పౌలు చెప్పాడు (I కొరింథీ 15: 13-18). గాని క్రీస్తు మృతుల లోనుండి లేపబడెనని మనమెరుగుదుము. అందువలన అమర త్వమును గూర్చిన నిరీక్షణ కలిగి యున్నాము. "క్షయమైన ఈ శరీరరము అక్షయతను ధరించుకొన వలసియున్నది. ఈ క్షయమైనది అక్షయతను ధరించు కొనినప్పుడు ఈ మర్త్యమైనది అమర్త్యతను ధరించు కొనినప్పుడు విజయమందు మరణము మ్రింగి వేయబడెను అను వాక్యము నెరవేరును." (I కొరింథీ 15:53-54). అమరత్వము లేక అమర్త్యతను గూర్చిన మన నిరీక్షణ మృతులలో నుండి లేచిన యేసు యొక్క పునరుత్థానముపై ఆధారపడి యున్నది. ఆయన మరల తిరిగి వచ్చునను వాగ్దానముపై ఆధారపడియున్నది.

తాత్కాలికమైన ఈ భౌతిక జీవితము తరువాత కూడా జీవించాలనే కోరిక

ప్రజలు కలిగియున్నారు. ప్లేటో అను వేదాంతవేత్త మానవుని నాశనము గావింపబడని, అమరత్వము గల ఆత్మను గూర్చి వ్రాసాడు. మరియు దానిలోయున్న దైవిక మూలాంకమును గూర్చి వ్రాసాడు. ప్రజలందరు నిత్యము కొనసాగింపబడు వ్యక్తిత్వము గలవారని తామస్ వారెన్ గారు వ్రాసారు. అయితే మనలను మార్చగల వ్యక్తి ఒకే ఒక్కరున్నారు. ఆయన పునరుత్థానము ద్వారా మనలను అమరత్వము లోనికి మార్చగలవాడు ఒకే ఒక్కడు....ఆయనే దేవుని కుమారుడైన యేసుక్రీస్తు! క్రైస్తవునికి నిత్య జీవిత నిరీక్షణ యున్నది. అవిశ్వాసికైతే మత్తయి 25:46లో వర్ణించబడిన నిత్య నాశన మున్నది.


పాపము వలన మనము నిత్యత్వము నుండి బహుస్వల్పముగా వేరు చేయబడి యున్నాము. మన జీవము అంతలో కనబడి అంతలో మాయమైపోవు ఆవిరివంటిది. "మీ జీవమేపాటిది? మీరు కొంతసేపు కనబడి అంతలో మాయమై పోవు ఆవిరి వంటి వారే" యని యాకోబు చెప్పుచున్నాడు. (యాకోబు 4:14). దేవుని బిడ్డలవలె అనుదినము ఆయన సేవలో ఉత్సాహముతో పాల్గొందుము. ఈ జీవానంతరము దేవుని బిడ్డయైన వాడు సమాధిలో నెమ్మదిగా ఉంచబడగా, ప్రభువు వచ్చినప్పుడు క్రీస్తు నందు మృతులైన వారు మొదట లేతురు (I థెస్స 4:16). గనుక ఆ దినమందు దేవుని ప్రజలు నిత్యత్వము లోనికి సంతోషముతో ప్రవేశింతురు. అందు వలన మర్త్యమైన ఈ శరీరము అమర్త్యతను ధరించు కొనులాగున మనందరము జీవింప బద్ధులమై యున్నాము. "ఓ మరణమా నీ ముల్లెక్కడ? ఓ మరణమా నీ విజయ మెక్కడ?".

-జేమ్స్ ఫారిస్



# పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము
## (Baptism for the Remission of Sins)

*- J.C. Choate*



బహుశా .అన్ని కాలములలోనూ, అన్నిటికన్నా ఎక్కువ భిన్నాభిప్రాయము లున్న విషయము బాప్తిస్మము కావచ్చును. అవును, ఇది బైబిలుకు సంబంధించిన ఒక విషయము. ఇది సువార్త ఆజ్ఞ. ఇది మిగతా ఆజ్ఞల కన్నా ఎక్కువ ముఖ్య మైనది కాదు గాని వాటివలెనే ఇది అత్యవసరమైనది. ఏ యొక్క ఆజ్ఞ రక్షణ కలుగుజేయదు గాని ఈ యాజ్ఞలన్నిటికి విధేయుడగుట వలన ఒకడు వెదకు రక్షణ దొరకును.

### అర్థము

ఈ పాఠములో బాప్తిస్మమును గూర్చి వీలైనంతమట్టుకు నేర్చుకొందాము. మొదట దీని అర్థముతో ప్రారంభింతము ఇది చాలా తేలికైనది. బాప్తిస్మము అను పదము బాప్టిజో (Baptizo) అను గ్రీకు పదము నుండి వచ్చినది. దీనికి మునుగుట, ముంచబడుట, నీటి మట్టము క్రిందికి దిగునట్లు కప్పబడుట, నీటిలో పాతిపెట్ట బడుటయని అర్థ మిచ్చును. లేఖనములు కూడా దీనిని

బలపర్చుచున్నవి, "క్రీస్తు యేసు లోనికి బాప్తిస్మము పొందిన మన మందరము ఆయన మరణము లోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా? కాబట్టి తండ్రి మహిమవలన క్రీస్తు మృతులలో నుండి యేలాగు లేపబడెనో, అలాగే మనమును నూతన జీవము పొందిన వారమై నడుచుకొనునట్లు, మనము బాప్తిస్మము వలన మరణములో పాలుపొందుటకై ఆయనతో కూడ పాతి పెట్టబడితిమి" (రోమా 6:3,4). "మీరు బాప్తిస్మము నందు ఆయనతో కూడ పాతిపెట్టబడిన వారై ఆయనను మృతులలో నుండి లేపిన దేవుని ప్రభావ మందు విశ్వసించుట ద్వారా ఆయనతో కూడా లేచితిరి" (కొలస్స 2:12). కనుక చిలకరింపు, కుమ్మరింపుల సంగతి ఏమి? అవి మానవ కృత్యములుగా పరిగణించ వలెను. అవి ముంచడము అనే అభ్యాసమును మాన్పివేయుటకు ప్రవేశ పెట్టబడెను. దేవుని మాటను లక్ష్యపెట్టు వారు దీనికెన్నడు అంగీకరించరు. తరువాత మనము బైబిలులోని వేర్వేరు బాప్తిస్మములను గూర్చి చదువుదుము. కాని పౌలు ఎఫెసీ 4:5 లో ఒకే బాప్తిస్మము కలదని వ్రాసెను. దేనికి మనము బద్ధులమై యుండవలెను? అ.కా. 8:26-39లో చూచిన ఫిలిప్పు, నపుంసకుని యుద్ధంతము చదువుదుము. క్రీస్తును గూర్చి, ఆయన చిత్తమును గూర్చి ఫిలిప్పు బోధించినపుడు , నపుంసకుడు బాప్తిస్మమును పొందగోరెను. లేఖనములలో ఇట్లు వ్రాయబడెను. "వారు త్రోవలో వెళ్లుచుండగా నీళ్ళున్న యొక చోటికి వచ్చినప్పుడు నపుంసకుడు- ఇదిగో నీళ్ళు: నాకు బాప్తిస్మమిచ్చుటకు ఆటంకమేమని అడిగి రథము నిలుపుమని ఆజ్ఞాపించెను. ఫిలిప్పు నపుంసకుడు ఇద్దరును నీళ్ళలోనికి దిగిరి. అంతట ఫిలిప్పు అతనికి బాప్తిస్మమిచ్చెను. వారు నీళ్ళలో నుండి వెడలి వచ్చినప్పుడు ప్రభువు ఆత్మ ఫిలిప్పును కొనిపోయెను, నపుంసకుడు సంతోషించుచు తన త్రోవను వెళ్ళెను; అతడు ఫిలిప్పును మరి యెన్నడుసు చూడలేదు" (అ.కా. 8: 26-౩౯). ఇప్పుడు కొన్ని సంగతులను తిలకించుదుము.

1. ప్రభువును అంగీకరించుటలోని పర్యవసానముగా బాప్తిస్మము వచ్చెను.

2. ఇది పాతిపెట్టబడుట, నీటిలో పాతిపెట్టబడుట.

3. కావున ఈ విషయములో ఎట్టి అనుమానములకును తావులేదు. లేఖనములో వారిరువురును, మరి విపులముగా ఫిలిప్పును, నపుంసకుడును, నీళ్ళలోనికి దిగిరి అని వ్రాయబడెను. మరి నిశ్చయముగా నుండుటకుగాను, బాప్తిస్మమిచ్చిన తరువాత వారిరువురును నీళ్ళలో నుండి వెడలి వచ్చిరి అని వ్రాయబడెను. ఎవరు ఈ విషయములో వాదించగలరు? ప్రభువు వాక్యమును

ఉన్నది ఉన్నట్లుగా అంగీకరించు వారెవరును ఈ విషయమై వాదించరు.

యోహాను 3:3-5లో లేఖనము లిట్లున్నవి, "అందుకు యేసు అతనితో- ఒకడు క్రొత్తగా జన్మించితేనేగాని అతడు దేవుని రాజ్యమును చూడలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను. అందుకు నీకొదేము-ముసలివాడైన మనుష్యు డేలాగు జన్మింపగలడు? రెండవ మారు తల్లి గర్భమందు ప్రవేశించి జన్మింపగలడా అని ఆయనను అడుగగా యేసు ఇట్లనెను-ఒకడు నీటి మూలము గాను, ఆత్మమూలముగాను జన్మించితేనే గాని దేవుని రాజ్యములో ప్రవేశింపలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను". ఇప్పుడు ఒక మనుష్యుని రక్షణలో నీరు ఎట్టి పాత్రను ధరించుచున్నది? చాలా సూక్ష్మమైనది. ఇది బాప్తిస్మమునకు సంబంధించినది; దీనినే వాక్యము ద్వారా పరిశుద్ధాత్మ నడిపింపుచేత ఒకడు బాప్తిస్మము పొందుట వలన తిరిగి జన్మించుచున్నాడు (I పేతురు 1:23). ఇది I కొరింథీ 12:13; రోమా 6:3,4 మున్నగు లేఖనములతో ఏకీభవించుచు ఈ కార్యము ఒకనిని ప్రభువుయొక్క రాజ్యము లేక సంఘము లేక క్రీస్తులోనికి ప్రవేశ పెట్టుచున్నట్లు చెప్పుచున్నదని మనకు తెలియును.

పౌలు తీతుకు ఇట్లు వ్రాయు చున్నాడు: " మనము నీతిని అనుసరించి చేసిన క్రియలమూలముగా కాక, తన కనికరము చొప్పుననే పునర్జన్మ సంబంధ మైన స్నానము ద్వారాను, పరిశుద్ధాత్మ మనకు నూతన స్వభావము కలుగజేయుట ద్వారాను మనలను రక్షించెను" (తీతు 3:5). ఇచట పునర్జన్మ సంబంధమైన స్నానము బాప్తిస్మమును సూచించుచున్నది. దీనిని గూర్చియే అతడు చెప్పుచున్నాడు. కావున బాప్తిస్మము అనగా పాతిపెట్టుట; అది నీటిలో పాతిపెట్టుట; ఇదియే లేఖనములలో చెప్పబడిన ఒకే బాప్తిస్మ ము; ఈ దినము కూడా అమలులో నున్నది అదే.

## ప్రాముఖ్యత

అది యేమిచేయునో సూచించు వాక్యములను మనము చదివిన బాప్తిస్మము యొక్క ప్రాముఖ్యతను చూడగలము. అది రక్షించును: "దానికి సాదృశ్యమైన బాప్తిస్మము ఇప్పుడు మిమ్మును రక్షించుచున్నది; అదేదనగా శరీర మాలిన్యము తీసివేయుట కాదుగాని యేసు క్రీస్తు పునరుత్థాన మూలముగా దేవుని విషయము నిర్మలమైన మనస్సాక్షి నిచ్చు ప్రత్యుత్తరమే" ( 1 పేతురు 3:21). బాప్తిస్మము ఒక్కటే రక్షించునని అపొస్తలుడు చెప్పుటలేదు కాని ప్రభువు బోధించిన వాక్యానుసారముగా చేసిన యెడల అది రక్షించును. క్రీస్తు ఇట్లు చెప్పెను, " నమ్మి బాప్తిస్మము పొందిన వాడు రక్షింపబడును; నమ్మని వానికి శిక్ష విధింపబడును" (మార్కు 16:16).

బాప్తిస్మము ఎప్పుడు రక్షించును? ఒకడు నమ్మి బాప్తిస్మము పొందినపుడు, దీనిని నిరాకరించుట క్రీస్తును త్రోసిపుచ్చుటయే.

బాప్తిస్మము పాపక్షమాపణ నిమిత్తమై యున్నది: " పేతురు–మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసు క్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురు" (అ.కా. 2:38). తన పాపములు కడిగివేయబడు నిమిత్తము బాప్తిస్మము పొందుమని సౌలుకు చెప్పబడెను: "గనుక నీవు తడవు చేయుట ఎందుకు? లేచి ఆయన నామమును బట్టి ప్రార్థనచేసి బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగి వేసుకొనుమని చెప్పెను" (అ.కా. 22:16). ఇది ప్రభువు అజ్ఞ కూడా అయియున్నది: "యేసుక్రీస్తు నామమందు బాప్తిస్మము పొందవలెనని అజ్ఞాపించెను" (అ.కా. 10:48).

రక్షణ, పాపక్షమాపణ మున్నగునవి ఈ విధేయత ద్వారా ఒకడు క్రీస్తు రక్తముతో పొందు కలిగి, తద్వారా అతని పాపములు క్షమింపబడుటకు వీలు కలుగుచేయును. మత్తయి 26:28లో మన పాపక్షమాపణ నిమిత్తము యేసుక్రీస్తు రక్తము చిందించెను అని వ్రాయబడెను. కాని పెంతెకోస్తు దినమున పేతురు జనులతో మీరు పాపక్షమాపణ పొంద గోరిన యెడల, మారుమనస్సు పొంది బాప్తిస్మము పొందవలెనని చెప్పినప్పుడు , ఈ సూక్ష్మమైన అజ్ఞలను పాటించి నప్పుడు ఒకడు క్రీస్తురక్తముతో పొందు కలిగి అతడు పాపక్షమాపణ పొందును అని యర్థము. ఎఫెసి 1:7. కొలస్స 1:4లో క్రీస్తు రక్తము ద్వారా ఒకడు పాపక్షమాపణ పొందును అని వ్రాయబడెను; కాని తన పాపములు కడిగి వేయబడు నిమిత్తము బాప్తిస్మము పొందుమని పౌలుకు చెప్పబడెను. అనగా, బాప్తిస్మమను కార్యము ద్వారా ఒకడు తన పాపములను కడిగివేయు క్రీస్తు రక్తముతో పొందు కలుగును అని తేటతెల్లమగుచున్నది. రోమా 6లో మనము క్రీస్తు మరణము లోనికి బాప్తిస్మము పొందితిమని చెప్పబడెను. అనగా ప్రభువు యొక్క అజ్ఞను పాటించుట ద్వారా పాపక్షమాపణ యను ప్రభువు మరణము వలన కలిగిన లాభమును పొందితిమి యని అర్థము.


ఇంకను ముందుకు చూచినయెడల బాప్తిస్మము ద్వారా క్రీస్తులోనికి ప్రవేశించితిమని చెప్పబడెను. పౌలు గలతీ సహోదరులకు ఇట్లు వ్రాసెను, " యేసు క్రీస్తునందు మీరందరు విశ్వాసమువలన దేవుని కుమారులైయున్నారు. క్రీస్తులోకానికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొని యున్నారు." (గలతీ 3:26, 27).

బాప్తిస్మము ఒక్కటే రక్షణ కలుగజే

యదు కాని ఒకని రక్షణ బాప్తిస్మ ము లేకుండా కలుగదు అని నొక్కి చెప్పబడు చున్నది. లేఖనములలో ఎచ్చటను ఒకడు రక్షణ పొందిన తరువాత బాప్తిస్మము పొందెనని వ్రాయబడలేదు. ఒకడు బాప్తిస్మము అనగా ఏమిటో మాత్రమే గాక దాని ఉద్దేశమునుకూడా అర్థము చేసుకొన వలెను. ఒకడు ఒక దజను సార్లు ముంచబడి, ఏ యొక్క పర్యాయము సరియైన ఉద్దేశ ప్రకారము ముంచబడని యెడల అతడు లేఖనముల ప్రకారం బాప్తిస్మము పొందనేలేదు. బాప్తిస్మ మొక్కటేయనిన అది బైబిలులో చూపిన క్రమ పద్ధతిని పొందు బాప్తిస్మము. అప్పుడు మనము బైబిలులో చదివి నట్లుగా అది నీటిలో పాతిపెట్టబడుట, పాపక్షమాపణ నిమిత్తము, ఒకనిని సంఘములో ప్రవేశ పెట్టునదియై యుండును. లేనియెడల వెక్కిరింపుయే.


అయితే బాప్తిస్మము ఎప్పుడు ఒకనిని రక్షించును? ఒకడు స్వచ్ఛమైన క్రీస్తు సువార్తను విని, దానిని నమ్మి, నిజముగా తన పాపముల నిమిత్తము మారు మనస్సు పొంది, క్రీస్తు దేవుని కుమారుడని ఒప్పుకొని, లేఖనముల ప్రకారము బాప్తిస్మము పొందినపుడే రక్షించబడును. అప్పుడు మాత్రమే బాప్తిస్మము రక్షించగలదు. మరియొక విధముగా చెప్పవలెననిన, ఒకనిని క్రీస్తును వెలుపల నుండి క్రీస్తు లోనికి మార్చగల విధేయత యొక్క ఆఖరి కార్యము. ఇది ఒకని క్రమముగా క్రీస్తు లోనికి, ఆయన సంఘములోనికి నడిపించు ఆఖరిమెట్టు.

– జె.సి. ఛోట్



# పది ఆజ్ఞలను గూర్చిన కొన్ని అపోహలు
## (Some Misconceptions about Ten Commandments)

*- Joshua Gootam*




బైబిలు లోని పాత నిబంధనలో కనబడే పది యాజ్ఞలను దేవుడే మొదట నోటితో చెప్పి తరువాత రాతి పలకల మీద వ్రాసి యిచ్చారు. అయితే పది యాజ్ఞలను గూర్చిన అపోహాలు అనేకములున్నాయి. అందువలన అనేక అసత్య సిద్ధాంతాలు ఉద్భవించాయి. పది యాజ్ఞలకు మన జీవితంలో కలిగిన ప్రాముఖ్యతను అర్థం చేసుకోవాలంటే వాటిని గూర్చి వివరంగా మనము తెలిసికొని యుండాలి.

మొదటిగా, సబ్బాతు దినమును పరిశుద్ధముగా ఆచరించవలెననే యాజ్ఞ తప్ప మిగిలిన తొమ్మిది యాజ్ఞలలోని సూత్రాలు నిజానికి క్రొత్తవేమి కాదు. పది ఆజ్ఞలు ఇయ్యబడక ముందునుండే, నిజానికి మానవుడు సృష్టింపబడిన నాటి నుండే నరహత్య చేయుట పాపము. కయీను, హేబెలుల కథ దీనికి తార్కాణము ( ఆది 4:2-5). అలాగే వ్యభిచరించుట కూడ ఆది నుండి పాపమే. యోసేపు పోతీఫరు భార్యతో వ్యభిచరించుట పాపమని యెరిగియే ఆమె నుండి పారిపోయాడు. ఇది పది

యాజ్ఞలు ఇయ్యబడక ముందు జరిగిన సంఘటనే. అట్లే అదికాండము 20వ ఆధ్యాయములో అబ్రహాము తన భార్యయైన శారాను గూర్చి అబీమెలెకు దగ్గర అబద్ధమాడిన సంఘటనలో అబద్ధమాడుట ఆది నుండి పాపమేయని మనము గ్రహించుకోగలము.

### అందరికీ కాదు

తరువాత ఈ పది యాజ్ఞలు గల ధర్మశాస్త్రము అన్ని జనాంగముల వారికి ఇయ్యబడినదని, అది అందరికి వర్తిస్తాదని చాలామంది తలుస్తారు, గాని అది అట్లు కాదు. ఈ సందర్భంగా ద్వితీ 5:2, 3 వచనముల నొకసారి చదువుదాం. మోషే ఇశ్రాయేలీయుల నందరినీ పిలిపించి ఇట్లనెను: "మన దేవుడైన యెహోవా హోరేబులో మనతో నిబంధన చేసెను. యెహోవా, మన పితరులతో కాదు, నేడు ఇక్కడ సజీవులమై యున్న మనతోనే యీ నిబంధన చేసెను." గనుక పాత నిబంధన దేవునికి యూదులకును మధ్య జరిగిన ఒప్పందమని మనము గ్రహించాలి. ఇశ్రాయేలీయులు కాని వారందరు ఈ నిబంధన నుండి వేరుచేయబడ్డారు. అయితే యూదులు కాని అన్యులు తమ మనస్సాక్షిని బట్టి జీవించులాగున దేవుడు వారికి కలుగజేసాడు. రోమా 2:14, 15లో అపొ.పౌలు ఇట్లనుచున్నాడు: "ధర్మ శాస్త్రములేని అన్యజనులు స్వాభావికముగా ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలను చేసిన యెడల వారు ధర్మశాస్త్రము లేనివారైనను తమకు తామే ధర్మశాస్త్రమైనట్టున్నారు. అట్టివారి మనస్సాక్షి కూడా సాక్ష్యమిచ్చు చుండగను వారి తలంపులు ఒకదాని మీద ఒకటి తప్పు మోపుచు లేక తప్పులేదని చెప్పుచుండగను, ధర్మశాస్త్ర సారము తమ హృదయములయందు వ్రాయబడినట్లు చూపుచున్నారు."

తరువాత, మోషే ధర్మశాస్త్రము నైతిక చట్టము, సంస్కార చట్టములని (Moral Law & Ceremonial Law) రెండు భాగాలుగా చేయబడలేదని మనము గ్రహించాలి. పది యాజ్ఞలకును మోషే ధర్మశాస్త్రములో మిగిలిన ఆజ్ఞలకును ఏదైనా భేదమున్నట్లు మనకేవిధంగాను కన్పడదు, పది యాజ్ఞలు నిబంధన వాక్యములని నిర్గమ 34:28లో చెప్పబడినది; మిగతా ఆజ్ఞలన్నియు నిబంధన గ్రంథమని నిర్గమ 24:7లో చెప్పబడినది. పది యాజ్ఞలు నిబంధన మందసములో ఉంచబడగా మిగిలిన ధర్మశాస్త్ర గ్రంథమంతయు నిబంధన మందసము ప్రక్కన ఉంచబడేది (ద్వితీ 31:26). దేవుడు కొట్టివేసాడు గాని పది యాజ్ఞలు గల నైతిక చట్టాన్ని కాదని కొందరు చెబుతుంటారు. అయితే కొలస్స 2:14లో అపొ.పౌలు, "దేవుడు వ్రాతరూపకమైన ఆజ్ఞల వలన మనమీద ఋణముగాను, మనకు విరోధముగాను ఉండిన పత్రమును మేకులతో సిలువకు కొట్టి,

దాని మీద చేవ్రాతను తుడిచివేసి మనకు అడ్డము లేకుండా దానిని ఎత్తివేసెనని" చెప్పుచున్నాడు. "కాబట్టి అన్న పానముల విషయములో నైనను పండుగ అమావాస్య విశ్రాంతి దినము అను వాటి విషయములలో నైనను మీకు తీర్పు తీర్చ నెవనికిని అవకాశ మియ్యకుడి. ఇవి రాబోవు వాటి ఛాయయే గాని నిజ స్వరూపము క్రీస్తులో ఉన్నది" అని అతడు 17వ వచనములో చెప్పాడు. ఈ వచనములు మోషే ధర్మశాస్త్ర మంతయు క్రీస్తులో కొట్టి వేయబడెనని బోధించు చున్నవి. 2 కొరింథీ 3:14 ఇట్లు చెప్పుచున్నది: "మరియు వారి మనస్సులు కఠినము లాయెను గనుక నేటి వరకును పాత నిబంధన చదువబడునప్పుడు అది క్రీస్తు నందు కొట్టివేయబడెనని వారికి తేట పరచబడక ఆ ముసుకే నిలచి యున్నది". వాక్యము ఇంతకంటే యేమి విపులముగా యుండగలదు? ధర్మశాస్త్ర మంతయు క్రీస్తునందు కొట్టివేయ బడినది.

### పలు నైతిక సూత్రాలు

పది ఆజ్ఞలలో లేని నైతిక సూత్రము లు చాలా ఉన్నాయని మనం గమనించాలి. ఉదాహరణకు, "దుష్కార్య ము చేయుటకై సమూహమును వెంబడించ వద్దు. న్యాయమును త్రిప్పి వేయుటకు సమూహముతో చేరి వ్యాజ్యె ములో సాక్ష్యము పలుకకూడదు. వాజ్యె మాడు వాడు బీద వాడైనను వానియెడల పక్షపాతముగా నుండ కూడదని" నిర్గమ 23:2లో వ్రాయబడి యున్నది. యిది పది ఆజ్ఞలలో ఒకటి కాకపోయినా, దానిలో యున్న నైతిక సూత్రము వాటియంత బలము గలదే. నిజానికి 10 ఆజ్ఞలలో సబ్బాతును గూర్చిన ఆజ్ఞ చాలామట్టుకు సంస్కార సంబంధమైనదే.

### రక్షణ క్రీస్తులో

పాత నిబంధన ననుసరిస్తూ పది ఆజ్ఞలను పాటిస్తూ యుంటే మనము రక్షింపబడుదుమని కొందరు తలుస్తారు. గాని అట్లు కాదు! బైబిలు ఇట్లు చెప్పుచున్నది: "నీతి ధర్మశాస్త్రము వలన నైతే ఆ పక్షమందు క్రీస్తు చనిపోయినది నిష్ప్రయోజనమే'' (గలతీ 2:21). మానవులను రక్షించు నిమిత్తము పాత నిబంధన ఏర్పాటు చేయబడలేదు గాని, " మనము విశ్వాసమూలమున నీతి మంతులమని తీర్చబడునట్లు క్రీస్తు నొద్దకు మనలను నడిపించుటకు ధర్మ శాస్త్రము మనకు బాల శిక్షకుడాయెను" (గలతీ 3:24). మనము ధర్మశాస్త్రము వలన గాక విశ్వాసము వలన నీతిమంతు లముగా తీర్చ బడుదుము. యూదుల అతిక్రమము వలన వారికి ధర్మశాస్త్ర మీయబడెను. పాపము యొక్క ఘోర దుష్టత్వాన్ని వారు తెలుసు కొనునట్లును, వారి పాపమును అరి కట్టుటకును ధర్మ శాస్త్రము ఈయబడెను.

పది యాజ్ఞలు పాటించుట ద్వారా మానవుడు నైతికంగా సద్వర్తనుడవు తాడుగాని, పాపము నుండి రక్షించ బడాలంటే పది ఆజ్ఞల కన్నా ఎక్కువ మానవునికి అవసరం. క్రైస్తవులందరు నైతికంగా మంచివారే, గాని నైతికంగా ఈ లోకంలో యున్న మంచివారందరూ క్రైస్తవులు కారు. ఒకడు పది యాజ్ఞలు పాటిస్తూ క్రైస్తవుడు కాకపోవచ్చును. నైతికంగా సద్వర్తనులైన అనేకులను యితర మతాలలో మనము చూస్తున్నాము గదా. అయితే క్రీస్తు సువార్తను నమ్మి దానికి లోబడినవాడే క్రైస్తవుడు. క్రీస్తునందు విశ్వాసముంచి పాపముల విషయమై మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందినవాడు క్రైస్తవుడు. అతడు క్రీస్తుతో ఆయన సంఘములో చేర్చబడినవాడు. ఆయనను ఆత్మతోను సత్యముతోను ఆరాధిస్తూ క్రీస్తు నియమ ములను పాటించువాడు క్రైస్తవుడు.

యేసుక్రీస్తు ధర్మశాస్త్రాన్ని కొట్టి వేయుటకు వచ్చారనుకొనడం మరొక పొరబాటు. ఆయన దాన్ని నాశనం చేయ డానికి గాక నెరవేర్చుటకు వచ్చారు. ధర్మ శాస్త్రములోను ప్రవక్తగల గ్రంథముల లోను ఏదైతే చెప్పబడిందో దానియంతటి నెరవేర్పు యేసు క్రీస్తు (మత్త 5:17). వాటిని నెరవేర్చుట ద్వారా ఆయన పాత ధర్మశాస్త్రము యొక్క ఏలుబడిని అంత మొందించారు. దాని స్థానములో దానికంటె శ్రేష్ఠమైనదాన్ని ఆయన ప్రవేశపెట్టారు. "ధర్మశాస్త్రము మోషే ద్వారా అనుగ్రహింపబడెను; కృపయు సత్యమును యేసుక్రీస్తు ద్వారా కలిగెను" (యోహాను 1:17).

• పాత నిబంధన యొక్క ఏలుబడి మనపై యేమీ లేకపోయినను దానిని మనం చదవాలి. అది దేవుని వాక్యము. దానిలోని సంగతులు "దృష్టాంతములుగా వారికి సంభవించి యుగాంతమందున్న మనకు బుద్ధి కలుగుటకై వ్రాయబడ్డాయి" (I కొరింథీ 10:11). పాత నిబంధన చదువుట ద్వారా క్రొత్త నిబంధనలో బయల్పరచబడిన క్రీస్తు నొద్దకు మీరు చేరుదురనియే నా నిరీక్షణ.

**–జాషువా గూటం.**



# లేఖనముల సాక్ష్యము నమ్మాలి
(యోహా 5:39)

**- Paul Gootam**



క్రీస్తు బోధ పరిశుద్ధాత్మ ద్వారా పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడెను. (యూదా 3). అపొస్తలుల బోధయందు మనము నిలకడగా ఉండవలెను (మత్త 28:30, అ.కా. 2:42). పరిశుద్ధాత్మ క్రీస్తు బోధలను అపొస్తలులకు జ్ఞాపకము చేయుచూ సమస్తమును బోధించెను. పరిశుద్ధాత్మ అపొస్తలులను సర్వసత్యము లోనికి నడిపించెను. అపొస్తలులు ఆత్మ నేర్పిన మాటలను బోధించిరి. యోహా 14:26, 16:12–15, 1 కొరి 2:13.

అపొస్తలులు పరిశుద్ధాత్మ వరములను పొందినవారై అనేక అద్భుతములు సూచక క్రియలు మహాత్కార్యములు చేసిరి. (2 కొరిం 12:12, అ.కా. 2:43, 5:12, రోమా 15:18, 19).

అపొస్తలులు ఇతరులపై తమ చేతులుంచి ఆత్మ వరములను ఇచ్చేవారు. అంతట వారు కూడా అద్భుతములు మహాత్యార్యములు చేయుచు, క్రొత్త భాషలతో దేవుని గొప్ప కార్యములు వివరిస్తూ ప్రవచనములు చెప్పేవారు (అ.కా. 6:8, 8:5–7, 19:6, రోమా 1:12, 1 తిమో 4:14, 2 తిమో 1:6).

అయితే అపొస్తలులు చేతులుంచగా వరములు పొందినవారు మరలా వేరొకరి పై చేతులుంచి ఆత్మ వరములు ఇచ్చే అధికారము వారికి లేకుండెను. గనుకనే ఫిలిప్పు సమరయలో అనేక సూచక క్రియలు చేసి వారికి బాప్తిస్మ మిచ్చినను వారిపై చేతులుంచి పరిశుద్ధాత్మ వరము ఇవ్వలేక పోయెను. అందువలన యెరూషలేము నుండి అపొస్తలులు వచ్చి చేతులుంచి వరములిచ్చిరి (అ.కా. 8: 17-18).

మరియు తిమోతి వరములు పొందిన వాడే అయినను త్వరపడి ఎవని మీద నైననూ చేతులుంచు నేమోయని ఆత్మ వలన హెచ్చరింప బడెను (1 తిమో 5:22). గమనిక : ఇతరులపై చేతులుంచి ఆత్మవరములిచ్చే అధికారము అపొస్తలులు మాత్రమే కలిగి యుండిరి (అ.కా. 8:19-24).

అపొస్తలులు తమకు వారసులుగా మరిక కొందరు అపొస్తలులను నియ మించలేదు. అందువలననే దొంగ అపొస్త లులను గూర్చి సంఘములను హెచ్చ రించెను (అ.కా. 20:28-30, 2 కొరిం 11:13, ప్రక 2:2)

అపొస్తలులు చనిపోయిన తరువాత సంఘమునకు అవసరమై యున్న సర్వ సత్యము, సంపూర్ణనియమము, సంఘము నిత్యము జ్ఞాపకము చేసుకొని సంపూర్ణముగా సిద్ధపడి క్రీస్తును చేరునట్లు అపొస్తలులు వ్రాసి భద్రము చేసిరి. అదియే క్రొత్త నిబంధన గ్రంథము (2 పేతురు 1:12-21, 3:2, యూదా 17-18; 1 కొరిం 11:2, 2 థెస్స 2:15, 3:4, 6; I థెస్స 4:1, 2; ఎఫె 3:3 II తిమో 3:14-17).

గనుకనే దేవుని చిత్తమును తెలుసు కొనుటకు చదువుట యందు జాగ్రత్త కలిగి యుండవలెనని తిమోతి హెచ్చరిం పబడెను. (I తిమో 4:18) వాక్యమును విభజించి సరిగా బోధింపవలెనని కూడా హెచ్చరింపబడెను (2 తిమో 2:15). మరొకమాట అపొస్తలులు వ్రాసిన సర్వ సత్యము బహు తేటగా మనము చదువు కొని గ్రహించ గలుగునట్లే వ్రాసిరి గాని గూఢార్ధముగా వ్రాయలేదు. (II కొరిం 1:13). విశేషమేమనగా విద్యా విహీను లును అస్థిరులైన వారును చదివిన వాటిని గ్రహించలేక అపార్థము చేసుకొని స్వకీయ నాశనము తెచ్చు కొందురు (II పేతు 3:17-18). అపొస్తలుడుగా ఉండుటకు పిలువబడిన వారిలో అపొస్తలుడైన పౌలు కడపటి వాడు (I కొరి 9:1, 15:8, 9; II కొరి 12:11-12). అందువలన పౌలు అపొస్తలు ని తరువాత ఎవరైనను "అపొస్తలుడు" అను బిరుదును కలిగి మన మధ్యకు వచ్చిన లేక ఎక్కడ ఉన్ననూ వారు దొంగ అపొస్తలులును మోస గాండ్రయిన పనివారునై యున్నారు. అంతేకాదు, వాని అనుచరులు కూడా మోసగాండ్రైయు న్నారు (2 కొరి 11:13, ప్రక 2:2).

నేను ప్రభువును దర్శనములో చూచాను, ఆయన స్వరమును విన్నాను అని చెప్పేవారు కూడా అబద్ధికులే. ఏలయనగా మనము లేఖనమును నమ్ముచున్నాము. క్రీస్తు పునరుత్థానుడైన తరువాత అనేకులకు ఆయా సందర్భములలో అగుపడుచూ దర్శన మిచ్చుచూ, స్వరము ఇచ్చి మాట్లాడుచూ వచ్చెను. అట్లు జరుగుతూ ఉండగా చివరగా, కడపట కాలమందు పుట్టిన పౌలుకు కనబడి మాటలాడెను.

అపొ.పౌలు తాను క్రీస్తును చూచిన స్థానములో అతడు కడపటి వాడని ఎట్లు తెలుసుకొనెను? పరిశుద్ధాత్ముడే ఆ విషయమును బయలు పరచెను. గనుక అపొ.పౌలు అందరికి కడపట నాకునూ కనబడెనని చెప్పగలిగెను ( I కొరి 15:4-8).

కొందరు పరిశుద్ధాత్మను పొంది నాము, భాషలు మాట్లాడు చున్నామంటూ వస్తున్నారు: ఇతరులను భ్రమ పెట్టు చున్నారు. అట్టివారు భ్రమ చెంది తమకు తాము మోసపోవుచు ఇతరులను మోస గించుచున్నారు.

అపొస్తలులు క్రొత్త నిబంధన గ్రంధము వ్రాసి పూర్తిజేసే వరకు క్రీస్తు బోధ, సర్వసత్యము సువార్త ప్రకటన ఆత్మ వరముల ద్వారానే జరుగుచుండేది. అపుడు పరభాషీయులకు క్రీస్తు వాక్యము చెప్పాలి గనుక ఆత్మ దైవజనునిలో వుండి పరభాషలో పరునికి దేవుని గొప్ప కార్యాలు వివరించి చెప్పుట జరిగేది. అట్లుగాక అర్ధరహితంగా ఏవో శబ్దాలు చేస్తూ పరిశుద్ధాత్మ భాషలు అని చెప్పుట వంచనయే గాని నిజము కాదు (అ.కా. 2:5-13). కొందరు ప్రవచన వరము పొందితిమని అని చెప్పుకొనుచూ సోది చెప్పెదరు. దేవుని చిత్తము, క్రీస్తు బోధ ప్రవచన వరము ద్వారాగాక లేఖనము క్రొత్త నిబంధన నుండి చదువుట ద్వారా జరుగవలెను.

క్రీస్తు వాక్యము సంపూర్ణముగా గ్రంధముగా క్రొత్త నిబంధగా తయారు చేయబడిన తరువాత ఆత్మవరములు తొమ్మిది సంఘములో ఆగిపోయెను (I కొరి 13:8-13).

స్వస్థత వరము పొందితిమి అనేవారు కూడా అబద్ధికులే. రోగియైనవాడు లేక రోగము గలవాని కొరకు స్వస్థత నిమిత్తము క్రీస్తును ఆశ్రయించుట క్రీస్తు నామములో ప్రార్థించుట అవసరమే. అందరూ అనగా క్రీస్తును నమ్మి బాప్తిస్మము పొంది రక్షింపబడిన వారంతా చేయవచ్చు గాని ఫలానా వారికి వరమున్నదని స్వస్థతా వరమంటూ ఒకరికి అంట గట్టి అందరూ అక్కడకు పరుగిడుట మోసము.

పూర్ణమైన క్రొ॥ని॥ గ్రంధము సిద్ధపడకముందు (రాకముందు) స్వస్థత లు అద్భుతములు చేయువారి ప్రత్యక్ష క్రియలు ఎంట్లుండేవో గమనించుడి-

1) వరము పొందినవారి దగ్గరకు వచ్చిన వారంతా బాగుపడిరి. అ.కా.

5:16, 28:8,9.

2) వెంటనే బాగుపడిరి అ.కా. 3:27, 9:35, 4:10.

3) పూర్తిగా బాగుపడిరి. అ.కా. 3:16 14:10.

ఇది స్వస్థతా వరము యొక్క నిజమైన స్వభావము. అవును పరిశుద్ధాత్మని యొక్క వరములు దర్శనములు నిజముగా నిరూపింపబడి వాక్యము స్థిరపరచబడెను. (మార్కు 16:20. హెబ్రీ2: 2-4). ఏలయనగా "శ్రేష్ఠమైన ప్రతి యీవియూ సంపూర్ణమైనదై జ్యోతిర్మ యుడగు తండ్రి యొద్దనుండి వచ్చును. ఆయనయందు ఏ చంచలత్వ మైననూ గమనా గమనము వలన కలుగు ఏ ఛాయంయైననను లేదు'' (యాకో 1:16-17; 2 కొరి 1:18-20).

ఈ దినములలో ఎక్కువగా పెంతెకొస్తు సంఘములు లేక పెంతెకొస్తు అను నామము గల సంఘములు అంటూ చెప్పుకొనే ఆయా శాఖల వారంతా ఆత్మ పొందాము, ఆత్మ బయలుపర్చెను, ఆత్మ నడిపించెను, దర్శనము కలిగెను స్వరము వినబడెను, ప్రభువు చూపించెను, ప్రభువు చిత్తము అంటూ బోధిస్తారు, వ్రాస్తారు, సాక్ష్యాలు చెబుతారు కాని ఆ సంస్థ పేరులో గాని బోధలోగాని సిద్ధాంతములో గాని ఏకత్వము అగుపడదు. ఇట్టి విచ్ఛిన్న బోధలతో పొత్తు కుదరని సిద్ధాంతాలతో ఇన్ని భిన్నమైన సంస్థలను గ్రూపులను సహవాసమును పరి శుద్ధాత్మడే నడిపించుచున్నాడా?

అందరూ ఆత్మ నడిపింపు అంటారు, మాదే నిజమంటారు మమ్మును ప్రభువు నడిపించుచున్నాడంటారు. ఇట్టివారి బోధలు ఒకరితో ఒకరికి పొసగకపోవు టయే గాక క్రొత్త నిబంధన వాక్యమునకు కూడా సంబంధముండదు.

పేతురు యోహానుల బోధల వలన కాక వారి వలెనె వారికి వేరుగా ఉండి క్రీస్తు దగ్గర నేర్చుకొనిన (గల 1:11-12) పౌలు ఆత్మవలన నడిపింపబడుచు బహు దూరములో పదునాలుగు సంవత్సర ములు మిగిలిన అపొస్తలులకు వేరుగా సువార్త ప్రకటించుచు సంఘములు కట్టుచున్ననూ వీరంతా ఒక ఆత్మవలన నడి పించ బడుచున్నందున ఒక సిద్ధాంత మునే బోధించిరి, ఒక్క సిద్ధాంతము ఒకే సత్యము వ్రాయగలిగిరి.

అవును పౌలు, పేతురుల మధ్య ఏ భిన్నత్వము లేదు (ఎఫెసీ 4:11, 12 గల 2:1-10; 2 కొరిం 12:18). వారు వేరు వేరుగా క్రీస్తును వెంబడించిన వారే. ఈ దినాలలో ఒకే గ్రామములో ఒకే వీధిలో పొత్తులేని సిద్ధాంతాలతో ఆత్మ నడిపిం పంటూ వెలసిన సంఘాల సంగతి ఏమి? వీరు ఒక్క ఆత్మవలన నడిపింపబడుచున్న వారేనా?

క్రీస్తు వారము అంటు ఎన్ని విధము లగు బోధకులుందురో గమనించండి. మత్త 7:15-20, 23:24, 24:24; అ.కా. 20:29-30; రోమా

16:17-18; 2 కొరిం 11:3-4, 13-14; గల 1:6-9, ఫిలి 3:2, 3 కొల 2:4, 8; థెస్స 2:9-12; I తిమో 1:6-7, 4:1-3; 2 తిమో 4:3-4, తీతు 1:10-14; హెబ్రీ 13:9; 2 పేతు 2:1-3; 1 యోహా 2:13, 4:1, 6;2 యోహా 9:11.

పై వచనములను మనము జాగ్రత్తగా చదివి గ్రహించినచో క్రీస్తు సంఘములను క్రీస్తు భోధయందు క్రీస్తు మార్గములో క్రీస్తు సత్యమును అనుసరించి జీవించ కుండా సాతాను ఎంతటి మోసకరమైన బోధలను వంచనలను సంకల్పించి యున్నాడో తేట బడుచున్నది.

మనము సాతాను తంత్రములను ఎరుగని వారముకాము. II కొరి 2:11. సాతానుని ఎదిరించి వేషధారుల మోసములను ఖండించుదము (యాకో 4:7).

మోసపోకండి పరిశుద్ధాత్మ క్రియలు అనగా ఇవికావు- శరీరమును కుదుపుట, క్రిందపడి దొర్లుట, అరుపులు గోల చేయుట, ఏడ్పులు బొబ్బలు నత్తిమాటలు శబ్దములు చేయుట, నాట్యము చేయుచూ గంతులు వేయుట, డ్రమ్ము వాయించే కొలది ఉప్పొంగి పోవుట మొ॥వి పరిశుద్ధాత్మ క్రియలు కావు. మరలా చెప్పుదును. కాదు, అయితే ఆత్మఫలము ఏమనగా-ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచి తనము, విశ్వాసము, సాత్వికము. ఆశానిగ్రహము ఇట్టి వాటికి విరోధమైన నియమమేమియులేదు (గల 5:22,23).

పరిశుద్ధాత్మ పేరుతో ప్రజలను భ్రమపెట్టి మోసము చేయుచున్నారని కనిపెట్టి లేఖనములు ఇచ్చే సాక్ష్యముతో వారిని ఎదిరించుట మన కర్తవ్యము. తీతు 1:10-11, 2:15.

లేఖనములను దేవుని శక్తిని యెరుగక యూదులు' పొరబడినట్లు (మార్కు 12:24) నేటి ఈ మతశాఖల వారు కూడా లేఖనములను నమ్మక పొరబడుచున్నారు.

వారు నిద్రలోను చీకటిలోను గాలి లోను ఆకాశములోను దైవ దర్శనము, దేవుని స్వరము వినగోరి భిన్నమైన శాఖలను పొసగని సిద్ధాంతములను నెల కొల్పుచున్నారు (I కొరి 4:6). క్రీస్తు బోధయందు నిలిచి యుండుటకు గాను లేఖనములను అనుసరించుదము. మన కు జీవమైయున్న క్రీస్తులో కదలక యుందము.

ప్రభువు త్వరగా వచ్చుచున్నాడు

( II యోహా 9-10; II తిమో 3:14-17; ప్రక 22:20).

దర్శనము కాదు లేఖనములను వెదకి దేవుని చిత్తమును కనుగొందము.

**-పాల్‌గూటం, గొల్లవిల్లి**

## "మీరు చేయు దీని భావమేమిటి?"
## ("What mean ye by this Service?)
నిర్గమ 12:26

*- Leroy Brownlow*



ఇశ్రాయేలీయులు ఐగుప్తు బాని సత్వము నుండి విడుదల పొందుటకు గాను వారు పస్కా పశువును వధించి దాని రక్తమును తమ యిండ్ల ద్వార బంధపుపై కమ్మికిని రెండు నిలువు కమ్ములకును తాకింప వలెనని దేవుడు వారికి తెలియజేసెను. "యెహోవా ఐగుప్తీయులను హతము చేయుటకు దేశసంచారము చేయుచు ద్వార బంధపు పై కమ్మిమీదను రెండు నిలువు కమ్ముల మీదను ఉన్న రక్తమును చూచి యెహోవా ఆ తలుపును దాటి పోవును; మిమ్మును హతము చేయుటకు మీ యిండ్లలోనికి సంహారకుని చొర నియ్యడు. కాబట్టి మీరు నిరంతరము మీకును, మీ కుమారులకును దీనిని కట్టడగా ఆచరింపవలెను... మరియు మీ కుమారులు మీరు ఆచరించు ఈ ఆచార మేమిటని మిమ్మును అడుగునప్పుడు యిది యెహోవాకు పస్కాబలి; ఆయన ఐగుప్తీయులను హతము చేయుచు మన యిండ్లను కాచినప్పుడు ఆయన ఐగుప్తులో నున్న యిండ్లను విడిచి పెట్టెను అని అనవలెనని చెప్పెను" (నిర్గమ 12:21-28)

**1.** పస్కాపండుగ: కొన్ని తరములు గడుచుసరికి ఈ ప్రశ్న ఉద్భవించునని దేవుడు ముందేఎరుగును. దేవుడు ఐగుప్తీయులను హతము చేసినప్పుడు ఆయన ఇశ్రాయేలీయుల యిండ్లను దాటిపోయెనను దానికి జ్ఞాపకార్థముగా

పస్కా పండుగ యున్నది. (నిర్గమ 12:12-14;27-30). ఆ గొప్ప సంఘటన యొక్క జ్ఞాపకము చిరస్థాయి గా, యుండునట్లు ఇశ్రాయేలీయులు ఏటేటా పస్కా ఆచరించుచుండిరి. ఇశ్రాయేలీయులు లకు దేవుడు చేసిన గొప్ప విమోచనకు సాక్షిగా పస్కా ఉండెను. దేవుని యొక్క మహోచితమైన కృపకు నిరంతర జ్ఞాపక చిహ్నముగా పస్కా ఉండి యుండెను. వారు పస్కా ఆచరించు నంత కాలము ఇశ్రాయే లీయుల సంతతి తమ పూర్వీకులను దేవుడెట్లు విమోచించెనో వారు జ్ఞాపక ముంచుకొనుటకు వీలు పడెను. ఆ జ్ఞాపకార్థ చిహ్నము వలన వారు దానిని మరచిపోలేరు.

**2.** ఇంద్రధనస్సు: నేటి పిల్లలు ఆకాశములో ఇంద్ర ధనస్సును చూచి దీని భావమేమిటి? యని అడుగుదురు. దేవుడు నోవహునాటి పాప ప్రపంచము ను జల ప్రళయము రప్పించి నాశనము చేసెను. అయితే దేవుడు "సమస్త శరీరులు ప్రవాహ జలముల వలన ఇకను లయ పరచబడరు. భూమిని నాశనము చేయుటకు ఇకను జల ప్రవాహము కలుగదనెను. "దీనికి గురుతుగా ఆయన మేఘములో ధనస్సు నుంచెను" (ఆదికా 9:8-17). దేవుని యొక్క గొప్ప వాగ్దానమునకు ఆ ధనస్సు ఒక అందమైన చిహ్నము.

ఈ లోకము మరొకమారు నాశనము గావించబడును. అది వాస్తవము. నీటి వలన గాక అగ్నివలన అది నాశనము గావించబడును. ఈభూమి యు దానిమీద నున్న కృత్యము లన్నియు లయమై పోవును. క్రీస్తుయొక్క రెండవరాకడలో, ఈ యుగాంతమందు అది సంభవించును (2 పేతురు 3:10-12). "అయితే ఆదినమును గూర్చియు ఆగడియను గూర్చియు తండ్రి మాత్రమే యెరుగును గాని, యే మనుష్యుడైనను పరలోకమందలి దూతలైనను కుమారుడై నను ఎరుగరు. నోవహు దినములు ఏలాగుండెనో మనుష్య కుమారుని రాకయును ఆలాగే ఉండును." (మత్తయి 24:36,37)

**3. ఓమెరు మన్నా పాత్ర:** ఓమెరు మన్నా పాత్ర భావమేమిటి? ఇశ్రాయే లీయులు అరణ్యముగుండా 40 సంవత్స రములు ప్రయాణము చేసినప్పుడు దేవుడు వారికి మన్నానిచ్చి పోషించెను. దీనికి జ్ఞాపకార్థముగా ఒక ఓమెరుపట్టు పాత్రను దానితో నింపుడని దేవుడు వారికి సెలవిచ్చెను. "యెహోవా ఆజ్ఞాపించిన దేమనగా-నేను ఐగుప్తు దేశమునుండి మిమ్మును బయటకి రప్పించినప్పుడు అరణ్యములో తినుటను నేను మీకిచ్చిన ఆహారమును మీ వంశస్థులు చూచునట్లు, వారు తమ యొద్ద ఉంచుకొనుటకు దానితో ఒక ఓమెరు పట్టుపాత్రను నింపుడనెను. కాబట్టి మోషే అహరోనుతో

నీవు ఒక గిన్నెను తీసికొని దానిలో ఒక ఓమెరు మన్నాను పోసి మీ వంశస్థులు తమయొద్ద ఉంచుకొనుటకు యెహోవా సన్నిధిలో దాని ఉంచుమనెను. యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్లు ఉంచబడుటకు సాక్ష్యపు మందసము ఎదుట అహరోను దానిని పెట్టెను. ఇశ్రాయేలీయులు నివసింప వలసిన దేశమునకు తాము వచ్చు నలుబది యేండ్లు మన్నానే తినుచుండిరి; వారు కనాను దేశపు పొలిమేరలు చేరువరకు మన్నాను తినిరి. ఓమెరు అనగా ఏపాలో దశమభాగము" (నిర్గమ 16:32-36).

అంత గొప్ప జనసమూహము ప్రయాణము చేయుచు తమ్మును తాము పోషించుకొనలేరు. భూఫలముల వలన అన్ని లక్షలాది మంది సంచరించుచు, ఆహారమును సమకూర్చుకొనలేరు. దేవుడే ఆశ్చర్య రీతిగా వారిని పోషించెను.

ఆ దేవుడే మనలను పోషించునని వాగ్దానము చేసారు. పిచ్చుకలను సయితము పోషించు దేవుడు మనకు వస్త్రములను ఆహారమును దయచేతునని వాగ్దానము చేసారు (మత్తయి 6:25-30,33). దేవుని కృపా బాహుళ్యమును మనం ఎల్లవేళలా జ్ఞాపకముంచుకోవాలి. దేవుడు ఆకాశమందున్నాడు. లోక మంతయు సక్రమముగానే యుండును.

**4. ప్రభురాత్రి భోజనము:** ప్రతి ఆదివారము రొట్టె ద్రాక్షారసములో పాలు పొందుటలో యున్న భావమేమిటి? యని మీ పిల్లలడుగవచ్చును. అది ప్రభురాత్రి భోజనము.

1. అది క్రీస్తుయొక్క మధుర జ్ఞాపకార్థ చిహ్నము. "నన్ను జ్ఞాపక ముంచు కొనుటకై దీనిని చేయుడని" మన ప్రభువు చెప్పెను (1కొరింథీ 11:24,25). మనం ఆయనను మరచిపోకూడదని ఆయన యొక్క ఉద్దేశ్యము. అయితే ఆయన జ్ఞాపకార్థముగా ప్రభువు దినమున చేయుమని ఆయన చెప్పినను అనేకులు దానిని మరచిపోయారు. ఆయన కోరిన రీతిగా అనేక గుంపులవారు నేడు ప్రభువు బల్లను ఏర్పాటు చేయకపోయినా అనేకులు ఆనాడు హాజరవ్వరు. వారు కూడ ప్రభువును మరతురు. ఈ లోకంలో అనేక జ్ఞాపక చిహ్నములున్నా ప్రభు రాత్రి భోజనము వాటన్నిటికంటె శక్తి వంత మైనది. గతించుపోవుచున్న కాలము ఈ జ్ఞాపక చిహ్నమును మరుగుజేయజాలదు. అపనమ్మక క్రైస్తవుల అశ్రద్ధవలన మాత్రమే అట్లు జరుగును.

2. అది ప్రభువు మరణమును ప్రచురించును. "మీరు ఈ రొట్టెను తిని, యీ పాత్రలోనిది త్రాగునప్పుడెల్లా ప్రభువు వచ్చువరకు ఆయన మరణము ను ప్రచురించుదురు" (1 కొరింథీ 11:26). సర్వ యుగాలన్నిటి లోను అది గొప్ప బలియై యున్నది. ప్రభురాత్రి భోజనము మానవుని కొరకు ప్రభువు యొక్క బలి యాగమును గూర్చి

సాక్షమిచ్చుచు యుండును.

3. కొత్త నిబంధనను ప్రచురించు గొప్ప జ్ఞాపకార్ధ చిహ్నము అది, "యీ పాత్ర నారక్తము వలననైన క్రొత్త నిబంధన" యని ప్రభువు చెప్పారు. (1 కొరింథీ 11:25). క్రీస్తు రక్తమునకు సాదృశ్యమైన ద్రాక్షారసము, దేవునికి మానవునికి మధ్యజరిగిన క్రొత్త నిబంధనకు గురుతు.

4. త్రోయలో యున్న సంఘము దీనిని ఆదివారమున ఆచరించిరి. (అ.పొ.కా. 20:7). ఏ ఆదివారమని కొందరు అడుగుదురు. ఇక్కడొక సమానాంతరమున్నది. "విశ్రాంతి దినమును పరిశుద్ధముగా ఆచరించుటకు జ్ఞాపకముంచుకొనుము" (నిర్గమ 20:8). ఏ విశ్రాంతి దినము? అని మనం అడుగనక్కరలేదు. ఏలయనగా ప్రతి వారములోను ఒకే ఒక్క విశ్రాంతి దినముండెను. అదే రీతిగా ప్రతివారములోను ఒకే ఒక్క ఆదివారమున్నది. ఆ దినమందు ఆదిమ శిష్యులు ప్రభురాత్రి భోజనము నాచరించుట కొరకు కూడుకొనిరి. మనం వారి మాదిరి ననుసరిస్తే ఆదివారముననే రొట్టె పంచుదుము.

5. యెరూషలేములో యున్న క్రీస్తు సంఘము దీనినాచరించుటలో ఎగతెగక యుండిరి (అపొ.కా. 2:42), వారు ఎడతెగక యుండిరనుటలో దానినాచరించుటలో అశ్రద్ధయేమీ చూపలేదని అర్ధము. వారు ప్రతి ఆదివారమున ప్రభురాత్రి భోజనము నాచరించుటకు శ్రద్ధ కలిగియుండిరి.


6. ప్రభువును మరచిపోవుట సులభమే. "కన్యక తన ఆభరణములను మరచునా? పెండ్లి కుమారి తన ఒడ్డాణమును మరచునా? నా ప్రజలు లెక్కలేనన్ని దినములు నన్నుమరచియున్నారు" (యిర్మియా 2:32). ప్రభురాత్రి భోజనము నేర్పాటు చేయుటలో దేవుని జ్ఞానమును మనం చూడగలము. ఈ జ్ఞాపకార్ధమును ఆచరించుటలో అనేక మేలులు కలుగును. మన మనస్సులో ప్రభువు నిమిత్తమైన ప్రేమ ప్రజ్వరిల్లుచు యుండును. ప్రతి వారము జ్ఞాపకముంచుకుంటే వారం అంతా అభివృద్ధి జెందుదుము. అది మనకవుసరము. అందుకే దానిని తప్పక ఆచరిస్తాము.

-లీరోయ్‌బ్రేన్లో



# బాప్తిస్మమే ఎందుకు?
## (Why Baptism?)

*- Bobby Wheat*




బాప్తిస్మమును గూర్చిన చర్చించబడే దానికన్నా మరియే అంశమును గూర్చి ప్రజలు ఎక్కువ చర్చించరు. కొందరు బాప్తిస్మము అవసరం లేదంటారు. మరి కొందరు నీ యిష్టా యిష్టాలకు వదిలేస్తారు. మరికొందరు బాప్తిస్మము చాల ప్రాముఖ్య మైన బైబిలు అంశము అను కొంటారు.

**ఆ పదము యొక్క అర్థము**

బాప్తిస్మమును గూర్చి క్రొత్త నిబంధన చెప్పుదానిని మనం అర్థం చేసికోవాలంటే, ఆ పదము యొక్క భావాన్ని మనం సంపూర్తిగ గ్రహించాలి. 'బాప్తిస్మము' అనునది ఒక తెలుగు పదము గాని ఆంగ్లపదము గానికాదు, గ్రీకుమాట అనువదించకుండగానే అట్లు చెప్పబడుట జరిగింది.

గనుక గ్రీకులో 'బాప్టిజో' అను పదము యొక్క అర్థం యేమిటో మనం తెలిసికోవాలి. దానియొక్క అర్థము ముంచుట, సంపూర్తిగ ముంచుట, సాధారణంగా బట్టలకు రంగు వేసేటప్పుడు వాటిని ఆ రంగులో సంపూర్తిగ ఎట్లు ముంచుదురో అట్లు ముంచుట యని అర్థము.

అపొ.కా. 8వ అధ్యాయములో ఫిలిప్పు అను సువార్తకుడు ఇతియొపీయ నపుంసకునికి సువార్త బోధించగా అతడు

మార్పుజెందుటను మనం చూడగలము. ఆ సందర్భముగా వారు "త్రోవలో వెళ్లు చుండా నీళ్లున్న యొక చోటికి వచ్చిన పుడు నపుంసకుడు–ఇదిగో నీళ్లు, నాకు బాప్తిస్మమిచ్చుటకు ఆటంకమేమని అడిగి రథమునిలువుమని ఆజ్ఞాపించెను. ఫిలిప్పు నపుంసకుడు ఇద్దరు నీళ్లలోనికి దిగిరి. అంతట ఫిలిప్పు అతనికి బాప్తిస్మ మిచ్చె ను. వారు నీళ్ళలోనుండి వెడలి వచ్చి నప్పుడు ప్రభువు ఆత్మ ఫిలిప్పును కొని పోయెను" అని అపొ.కా. 8:36-38లో వ్రాయబడి యుండుట చూడ గలము. ఈ నపుంసకుడు నీళ్లలోనికి దిగిన తరువాత ఫిలిప్పు ఆ నీళ్లలో అతని సంపూర్తిగ ముంచి బాప్తిస్మ మిచ్చెను.

బాప్తిస్మమిచ్చు యోహాను, "సలీము దగ్గర ఐనోనను స్థలమున నీళ్లు విస్తార ముగ ఉండెను గనుక" అతడక్కడ బాప్తిస్మమిచ్చు చుండెనని వ్రాయబడి యున్నది. (యోహాను 3:23). విస్తార మైన నీళ్లున్న చోట యోహాను బాప్తిస్మ మిచ్చుటను గమనించుము. ఒకడు నీటిలో ముంచబడు నంత విస్తార మైన నీళ్లున్న చోట బాప్తిస్మ మియ్య వలెను.

### బాప్తిస్మము యొక్క ప్రాముఖ్యత

బాప్తిస్మములో యేసు క్రీస్తుయొక్క మరణము, సమాధి, పునరుత్థానములు చిత్రీకరించబడుచున్నవి గనుక అది చాల ప్రాముఖ్యము. అపొ.పౌలు దానిని ఇట్లు వర్ణించుచున్నాడు. "అలాగైన ఏమందుము? కృప విస్తరించవలెనని పాపమందు నిలిచి యుందుమా? అట్లనరాదు. పాపము విషయమై చనిపోయిన మనము ఇక మీదట ఏలాగు దానిలో జీవించుదుము? క్రీస్తు యేసు లోనికి బాప్తిస్మము పొందిన మన మందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా? కాబట్టి తండ్రి మహిమవలన క్రీస్తు మృతులలోనుండి యేలాగు లేపబడెనో ఆలాగే మనమును నూతన జీవము పొందినవారమై నడచు కొనునట్లు, మనము బాప్తిస్మము వలన మరణములో పాలు పొందుటకై ఆయనతో కూడ పాతిపెట్టబడితిమి. మరియు ఆయన మరణము యొక్క సాదృశ్య మందు ఐక్యముగల వారమై యున్న యెడల ఆయన పునరుత్థానము యొక్క సాదృశ్య మందును ఆయనతో ఐక్యము గలవారమై యుందుము" (రోమా 6:15).

ఒకని మృత దేహాన్ని మనం భూమిలో సంపూర్తిగ కప్పి పెట్టుదుము. యేసు యొక్క మృత దేహము ఒక సమాధిలో యుంచబడి, పెద్దరాయి దానిమీదకు పొర్లింపబడెను. ఈ రెండు సందర్భముల లోను మృతదేహము సంపూర్తిగ పాతి పెట్టబడెను.

క్రీస్తుయొక్క సమాధిని తిరిగి చిత్రీక రించుటకు బాప్తిస్మము ఉద్దేశించబడెను. క్రీస్తు యొక్క మరణ, సమాధి పునరుత్థానములు బాప్తిస్మములో విపులీక రించబడినవి.

బాప్తిస్మమెందుకు

అపో. కార్యముల గ్రంధమును వ్రాయుచు బాప్తిస్మమును గూర్చి పౌలు ఎన్నిసార్లు చెప్పెనో గమనించుట మంచిది. అపో.కా. 2లో పేతురు యెరూషలేములో గుమిగూడిన జన సమూహమునకు యేసు పునరుత్థానుడైన తరువాత మొదటి పెంతెకోస్తు దినమున సువార్త బోధించెను. వారు నిజముగా దేవుని కుమారుని సిలువ వేసితిమని గ్రహించి సహోదరులారా, మేమేమి చేతుము? అని ప్రశ్నించగా, పేతురు “మీరు మారుమనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసు క్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి, అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురు” అని చెప్పెను (అపో.కా. 2:36–38).

మారు మనస్సు, బాప్తిస్మములు రెండు సంగతులు విశ్వాసికి సాధ్య పరచును. మొదటిది పాపముల క్షమాపణ, రెండవది పరిశుద్ధాత్మ అనువరము. పాపక్షమాపణ అనగా రక్షణ కలుగును. రెండవది ఒకడు రక్షింపబడగా దేవుని ప్రత్యక్షత పరిశుద్ధాత్మ అనువరములో యున్నది.

ఇంకొక సందర్భములో లూకా పౌలు క్రైస్తవునిగా మారిన సందర్భమును రికార్డు చేసాడు. అననీయ సౌలు అనబడే పౌలు నొద్దకు వచ్చి, “గనుక నీవు తడవు చేయుట ఎందుకు? లేచి ఆయన నామమును బట్టి ప్రార్ధన చేసి బాప్తిస్మమును పొంది నీ పాపములను కడిగి వేసికొనుమని చెప్పెను” (అపో.కా. 22:16). పౌలు ఎందుకు బాప్తిస్మము పొందెను? తన పాపములు కడిగివేసికొనుటకు, అనగా రక్షణ పొందుటకు.

బాప్తిస్మము ఎందుకు? గలతీ 3:26–27ను గమనించుము” యేసు క్రీస్తునందు మీరందరు విశ్వాసము వలన దేవుని కుమారులై యున్నారు. క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొని యున్నారు.” మారుమనస్సు పొందిన విశ్వాసి బాప్తిస్మము పొందినప్పుడు క్రీస్తులో అనగా రక్షణలో ప్రవేశిస్తాడు. క్రైస్తవుడవుతాడు. దేవుని బిడ్డ అవుతాడు.


యేసుక్రీస్తు యొక్క మరణ సమాధి పునరుత్థానములలో సారూప్యముగా పాలివాడగునట్లు బాప్తిస్మము సాధ్య పరచునని యిదివరకే గమనించాము. యేసుక్రీస్తు నిజముగా దేవుని కుమారుడనే విశ్వాసము వలన ఒకని జీవితం మార్చబడును. బాప్తిస్మమునకు అంగీకరించి, బైబిలు చెప్పురీతిగా ఒకడు సంపూర్తిగా నీటిలో ముంచడము పొందితే, అతడు నూతన జీవిగా ఆనీటి సమాధినుండి పైకి వస్తాడు. అతడు క్రీస్తు రక్తము వలన క్రీస్తు ద్వారా రక్షింపబడి క్రీస్తు సంఘ సభ్యుడవుతాడు!

–బాబీ వీట్

# పాపముకు విరుగుడు-యేసు క్రీస్తు

## (Answer to Sin, Jesus Christ)

*- Loy Mitchell*



**పరిచయము:**

-అందరును పాపము చేశారు

-దేవుని ఆజ్ఞను అతిక్రమించడం పాపం లేదా మేలైనది చేయనెరిగియు ఆలాగు చేయక పోవడం పాపము.

-పాపము వినాశకరమైనది. అది మానవుని దేవుని నుండి వేరుచేయును. అపవాదికి, మరణమునకు దాసత్వము చేయుటకు మనలను నడిపించును.

-పాపములోబడి మరణించువారు, నిత్యనరకములో నశింతురు

(యోహాను 8:24; మత్తయి 25:41)

**దిగువ లేఖనములను పఠించి జవాబీయుము:**

1. హెబ్రీ 10: 1-4

మోషే ధర్మశాస్త్ర ప్రకారము అర్పింపబడే బలులు పాపములను తీసివేయలేకపోయెను. వారిని పరిపూర్ణులుగా చేయలేకపోయెను.

ఎడ్ల యొక్కయు మేకల యొక్కయు రక్తము పాపములను తీసివేయుట అసాధ్యము.

2. కొలస్స 1:19-20

తండ్రియైన దేవునితో యేసుక్రీస్తులో మాత్రమే సమాధానపడగలము.

అది యోహాను ద్వారాగాని, ఏదో ఒక మానవుని ద్వారాగాని సాధ్యమా?

3. హెబ్రీ 2:17

నమ్మకము గల ప్రధాన యాజకు డెవరు? యేసుక్రీస్తా? లేక పోపా? యేసు క్రీస్తు ప్రజల పాపములకు పరిహారము కలుగుజేయును. అవునా? కాదా?

4. ఎఫెసీ 1:3-7

సమస్తాత్మీయాశీర్వాదములు క్రీస్తు నందున్నవి. అవునా? క్రీస్తు నందున్న ఆత్మీయాశీర్వాదములలో మూడింటిని పేర్కొనుము.

5. 2 కొరింథీ 5:21

ఏ పాపము ఎరుగని వాడెవరు?- దావీదు? పోపు? క్రీస్తు ? మన నిమిత్తము పాపమయిన వారెవరు? క్రీసు? మోషే

6. హెబ్రీ 5:8-9

తాను పొందిన శ్రమలద్వారా ఎవరు విధేయత నేర్చుకొన్నారు? యేసుక్రీస్తు ఎవరికి నిత్యరక్షణకు కారకుడు!

7. యోహాను 8:32-34

మానవుని స్వతంత్రునిచేయునదేమి?

సత్యమనగా నేమి? యోహాను

8. రోమా 6: 16-18

రోమాలోని క్రైస్తవులు ఎవరికి/దేనికి దాసులు?

వారు దేనికి లోబడుటద్వారా స్వతంత్రులయ్యారు?

9. 1కొరింథి 15:1-4

కొరింథీయులకు ఎవరు సువార్త చెప్పారు?

సువార్తలో యున్న వాస్తవములు ఏమి?

10. రోమా 6:3-7

ఒకడు క్రీస్తులో ఎట్లు ప్రవేశించును?

యేసుక్రీస్తు ఎన్నో దినమున తిరిగి లేచెను?

11. రోమా 6:23

పాపము వలన వచ్చు జీతము....

దేవుని కృపావరమేమిటి?

12. 2 తిమోతి 1:10

మరణమును నిరర్థకము చేసి జీవమును అక్షయతను వెలుగులోనికి తెచ్చిన దెవరు?

యేసుకే విధేయులైన వారికి యేమి వాగ్దానము చేయబడెను?

13. మత్తయి 7:21-23

పరలోక రాజ్యములో ఎవరు ప్రవేశింతురు?

అబద్ధ బోధకులకు ఆనాడు ప్రభువు యేమి చెప్పును?

నీవు యేసుక్రీస్తులో నీ పాపములు కడుగు కొంటివా?

-లోయ్ మిచ్చెల్